27-6Pg1fB.qxd:27-6Pg1fB.qxd 01/01/01 7:55 AM Page 1

మాజిక్
గత సారంతోట్లపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 148 పేజీలు: 12 వెల: 6.50

ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల 2లో

కేజ్రీవాల్‌కు మూడు రోజుల సిబిఐ కస్టడీ 9లో



బుధవారం స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాను అభినందిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాహుల్, కిరణ్ రిజుజు ఉన్నారు.

## స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

### మూజువాణి ఓటుతో బిర్లా ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రోటెం స్పీకర్

### ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్ సహా అందరి అభినందనలు అందుకున్న ఓంబిర్లా

**న్యూఢిల్లీ,జూన్ 26:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా బిజెపి ఎంపి ఓం బిర్లా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి అప్రతిహతంగా ఎన్నికవుతూ వస్తున్న ఓంబిర్లా రెండోసారి స్పీకర్‌పదవిని చేపట్టారు. బుధవారంజరిగిన ఎన్నికలప్రకియలో ఇండియా కూటమి అభ్యర్థిపై ఆయన ఘన విజయం సాధించారు. >>2

ఎమర్జెన్సీపై రగడ
లోక్‌సభ నేటికి వాయిదా 2లో

## పేదరిక నిర్మూలన కుప్పం నుంచే శ్రీకారం

### సాధారణ ప్రభుత్వం, సమర్థవంతమైన పాలనే నా విధానం

### అధికారులు భౌతిక, వాస్తవ పని విధానాలకు సిద్ధపడాలి

### చిత్తూరు జిల్లా ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుడుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం నియోజకవర్గ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని గ్రామం, పేదరికం లేని మండలం పేదరికం లేని నియోజకవర్గంగా కుప్పాన్ని ముందుగా తయారు చేస్తామన్నారు. ఇందుకు ఓ ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సాధారణ ప్రభుత్వం, సమర్థవంతమైన పాలనే తన విధానమని స్పష్టం చేశారు.

గత పాలనకు ఇప్పటి పాలనకు చాలా వ్యత్యాసం ఉండబోతుందన్నారు. అధికారులు కూడా భౌతిక, వాస్తవ పనివిధానాలకు సిద్ధపడాలని సూచించారు. బలవంతపు జనసమీకరణతో పెద్దపెద్ద మీటింగ్‌లు.. భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో తమ ప్రభుత్వంలో హంగామాలు ఉండవని పేర్కొన్నారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు సైతం ఇదివరకే తాను సూచించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అధికారులు కూడా సమస్యలపై వేగంగా స్పందించి సమర్థవంతంగా కార్యక్రమాలు ఉండేలా చూడాలన్నారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు సిద్ధం చేసి పనులు పనులు ప్రారంభించాలని దేశించారు.

**ప్రభుత్వ వ్యవస్థలు నాశనంపై చాలా బాధపడ్డా :** 2019వరకు నాపై ఒక్కకేసుకూడా లేదు.. కానీ గత ఐదేళ్లలో అక్రమ కేసులు అనేకం >>2



బుధవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?

### దారి మళ్లించిన గత ప్రభుత్వం

### నిధులపై అధికారులను వివరణ కోరిన డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర నిధులను సైతం గత ప్రభుత్వం వదిలి పెట్టలేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు.కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎక్కడాలని అధికారులనుఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరం కేవలం అయిదునెలల జీతాలచెల్లింపుంనకు రూ.7.04 కోట్లు మిగలడమేమిటని ఆశ్చర్యంవ్యక్తం చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య >>2

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు



**నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త :** మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి ఆయనపై కేసులు నమోద య్యాయి. ముఖ్యంగా పోలింగ్ రోజున ఇవిఎంల ధ్వంసం కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు. గత నెల 13వతేదీ నుండి ఆయన కోర్టు ఇచ్చిన బెయిల్‌తో బయట ఉన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజూ ఎస్పీ కార్యాలయంలో ఆయన సంతకం చేసి వస్తున్నారు. బుధవారం హైకోర్టు ఆయనను కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌లను డిస్ మిస్‌చేసింది. ముందస్తు బెయిల్‌కు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన అరెస్ట్ అనివార్యంగా మారింది. హైకోర్టు తీర్పుతో పల్నాడు జిల్లా పోలీసులు ఆయన ఉంటున్న నివాసం వద్దకువెళ్లి వారు అదుపులోకి తీసుకునేందుకు బలగాలను మోహరించారు. కోర్టు తీర్పును ఆయనకు వివ రించి విచారణకు సహకరించాలని పోలీసులు కోరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులతో పాటు ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ సమాచారంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైకోర్టులో పిన్నెల్లికి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఆయనను విచారణ అనంతరం కోర్టులోహాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.



బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించిన హోంమంత్రి అనిత

## డ్రగ్స్ రహిత సిటీగా విశాఖి 2లో




E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9676667885. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444. (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9121179380. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333. (JAGGIAHPET) CALL: 9885260333. (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063. (TENALI) CALL: 9100790152. (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339. (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455. (TANUKU) CALL: 9553514455. **VISHNU CARS :** (TADA) CALL: 9121295081.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants and selected states. *Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice.* All offers are applicable till 30th June 2024 or till stocks last. Creative visualization. *"The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ""The gearbox image shown is from the Swift ZXI + AGS varient . Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.*



బుధవారం కుప్పం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

>> స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారికావడం విశేషం. సభాపతి పదవిపై అధికార విపక్షాలమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక అనివార్యమయింది. బుధవారం లోక్‌సభప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్రమోడీ తీర్మానంప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్‌తోపలువురు ఎన్డీయే ఎంపిలు బలపరిచారు. అటు ఇండియా కూటమి తరపున కె.సురేష్‌పేరును శివసేన ఉద్ధవ్‌థాకరే ఎంపి అరవింద్ సావంత్ తీర్మానం ప్రతిపాదించారు. దీన్ని పలువురు విపక్ష ఎంపిలు బలపరిచారు. మూజువాణీ విధానంలో జరిగిన ఓటింగ్‌లో ఓంబిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌ప్రకటించారు. అనంతరం ప్రధానిమోడీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్‌రిజిజు ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వెంటరాగా ఓం బిర్లా సభాపతి పీఠంపై ఆసీనులయ్యారు. ఆయనకు మోడీ రాహుల్ సహా లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలిపారు. స్పీకర్ పదవిని వరుసగా రెండుసార్లు చేపట్టిన ఐదో వ్యక్తిఓం బిర్లా. ఆయనకంటే ముందు ఎంఎ అయ్యంగార్; జిఎస్‌ధిల్లాన్, బలరాం జాఖడ్, జిఎంసి బాలయోగి వరుసగా రెండు విడతలు ఈపదవికి ఎన్నికయ్యారు.

వీరిలో బలరాం జాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీకాలం పూర్తిచేసారు. 61 ఏళ్ల ఓంబిర్లా రాజస్థాన్‌లోని కోటా నియోజకవర్గం నుంచి మూడుసార్లుఎంపిగా గెలిచారు. 20ఏ14లో ఎన్నికైన ఆయన లోక్ సభలో 86శాతం హాజరు నమోదుచేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు.

## ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

### ఫలితాలను ఆన్‌లైన్‌లో విడుదల చేసిన విద్యామంత్రి లోకేష్

### జనరల్ కేటగిరిలో 80శాతం,ఒకేషనల్‌లో 78శాతం ఉత్తీర్ణత

**విజయవాడ.జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ ఫస్టియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరి పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి,విద్యామంత్రి నారాలోకేష్ వీటిని ఆన్‌లైన్‌లో విడుదల చేసారు. నిర్దేశిత అధికారిక వెబ్‌సైట్ ఫలితాలను చూసుకోవచ్చునని ఇంటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు.ఈ పరీక్షలో కొందరు కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయి పరీక్షలు రాసారని,మరి కొందరు ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసారని తెలిపారు.మొత్తం మొదటి సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంట్‌కు 3.40లక్షల మంది హాజరయ్యారు,వారిల 80శాతం ఉత్తీర్ణత సాధించారు.78శాతంవ వోకేషనల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారరు.ఉత్తీర్ణులైన అభ్యర్థుల మార్కుల మెమోలన జూలై 1వ తేదీ నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

# కుప్పం నుంచే శ్రీకారం

>>పెట్టారు.. చివరకు తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని, ప్రభుత్వ వ్యవస్థలు వైఎస్సార్సీ పాలనలో నాశనం అవ్వడంపై తాను చాలా బాధపడినట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గత ఐదేళ్ల అధికారులు మనసు చంపుకుని పనిచేశారని, వైఎస్సార్సీ నేతల పైశాచికత్వానికి, ఆనందానికి కొంతమంది అధికారులు సహకరించారని పేర్కొన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పంకు రాలేనివిధంగా తాను మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాజకీయ ప్రోదల్బంతో పెట్టిన తప్పుడు రౌడీషీట్లు ఎత్తివేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశించారు. కుప్పంలో రౌడీయిజ ం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా కన్పించరాదని స్పష్టంగా పేర్కొన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సిఎం చంద్రబాబు అన్నారు.

**నెలల్లోనే మార్పు కన్పించాలి.. ప్రణాళికలు సిద్ధం చేయాలి :** కుప్పం నియోజకవర్గంలో నెలల వ్యవధిలోనే మార్పు కన్పించాలని అందుకు అధికారులు తగు పక్కా ప్రణాళికలను అధికార యంత్రాంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రైతులకు రాయితీలు ఇవ్వడంపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయన్నారు.హం ద్రీ-నీవా కాలువల పని పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ సుజల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలనా న్నరు. వ్యవసాయ రంగంలో మెరుగైన విధానాలు తేవాల్సి న అవసరం ఉందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. డెయిరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తెస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చుతామన్నారు.

యువతలో నైపుణ్యాలు లెక్కించేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు, నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. అంతకుముందు కుప్పం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సిఎం చంద్రబాబునాయుడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలనుంచి నేరుగా తానే వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ గాంధీ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, అనంతపురం డిఐజి డా॥షిమోషి, జిల్లా ఎస్పీ మణికంఠ చ ందోలు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ రగడ

**న్యూఢిల్లీ,జూన్ 26:** అత్యవసరపరిస్థితిపై లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా తీర్మానం ప్రవేశపెట్టి ఆనాటి అమరులకోసం రెండునిమిషాలు మౌనం పాటిద్దామని ప్రకటించడంతోనే విపక్షాలు, అధికారపక్షం మధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసింది. ఇండియా కూటమి ఎంపిలందరూ ఒక్కసారిగా లేచి నిరసన నినాదాలుచేసారు. దీనితోసభను మరుసటిరోజుకు స్పీకర్ వాయిదా వేసి తొలిరోజు కార్యక్రమాలను ముగించారు. అయితే ఎన్డీయపక్షం కూడా పార్లమెంటు బయట ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసనప్రదర్శన చేసింది.

ఎన్డీయేనేతలు పార్లమెంటు మెట్లు ఎక్కి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. పార్టీ జాతీయ ప్రతినిధి సంబిట్ పాత్రా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిసానతమని చెపుతున్న వారికి ఒకసారి అద్దం తిప్పి చూపించాలని, వారి చేతుల్లో రాజ్యాంగ ప్రతులను పట్టుకుని మరీ నిరసన చేస్తున్నారని, అయితే ఎమెర్జెన్సీ గురించి నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. వారే రాజ్యాంగాన్ని చెరిపేసేందుకు ప్రయత్నించారని, అందువల్లనే ఇపుడు మేం నినాదాలుచేస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ వెంటనే దేశానికి క్షమాపణలు చెప్పాలని పాత్రా అన్నారు. జెడియు ఎంపి కేంద్రమంత్రి లలన్ సింగ్‌కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. రాజ్యాం గాన్ని విస్మరించి ఎమర్జెన్సీని ప్రకటిం చారని చెప్పారు.

ప్రస్తుతనేత బామ్మగారయిన ఇందిరా నాడు ఎమర్జెన్సీ ప్రకటించారని ఇపుడు వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు ఎక్కడుందని మండిపడ్డారు. మాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ ఎమర్జెన్సీపై స్పీకర్ తీర్మానం తీసుకురావడాన్ని ప్రశంసించారు. అలాగే సభలో ఎమర్జెన్సీ ప్రస్తా వన తీసుకురావడంపై హోం మంత్రి అమిత్‌షా సంతోషం వ్యక్తంచేసారు. బిర్లాను అభినందిం చారు. సభలో తీర్మానం చేయడంద్వారా ఓం బిర్లా కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా గళం విప్పిన సత్యాగ్రహుల పోరాటాన్ని గౌరవించారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు.





బుధవారం విశాఖలో జరిగిన అవేర్నెస్ మార్చ్‌లో పాల్గొన్న హోంమంత్రి అనిత

# డ్రగ్స్ రహిత సిటీగా విశాఖ

## 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విశాఖ క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నియంత్రించడానికి అడుగువేస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఆర్‌కె.బీచ్ వద్ద నిర్వహించిన అవేర్నెస్ మార్చ్‌కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ విశాఖను అద్భుత నగరంగా అభివర్ధిస్తారని, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేద్దామన్నారు. దానికి పోలీసులతో పాటుగా ప్రతి ఒక్కరిగా సహకరించాలన్నారు.

పోలీసులకు టోల్ ఫ్రీ నెం.14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థి దశనుంచి యువతకు డ్రగ్స్ దుష్పరిణా మాలు పట్ల పూర్తి అవగాహన చేయాలన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు100 రోజుల సత్వర ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ మాట్లాడుతూ హోం మంత్రి ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమూలంగా అరికట్టి చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో వరుసగా ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, పల్లా శ్రీనివాస రావు తమ సందేశాలను అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ (ఇన్‌చార్జి) మయూర్ అశోక్, తమ సందేశం తెలిపారు.

అనంతరం అవేర్నెస్ మార్చ్ చేయబోవు సుమారు 1000 మందితో హోం మంత్రి అనిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవేర్నెస్ మార్చ్‌ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జాయింట్ సీపీ ఈ కె.ఫకీరప్ప, డి.సిపి (క్రైమ్స్) పి.వెంకటరత్నం, డా.ఎస్.విజయ కుమారి, ఎడి(డ్రగ్స్), నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు, హోంగార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాంగ్రెస్‌పార్టీ భవనాల కూల్చివేతపై హైకోర్టు స్టేటస్‌కో

### విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతపై గురువారం లోపల సమగ్ర సమాచారం ఇవ్వాలని, అప్పటి వరకు ఈ భవనాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ఎపి హైకోర్టు ఆదేశించింది. స్టేటస్‌కో విధించింది.రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం దీనిపై ప్రభుత్వన్యాయవాదిని ప్రశ్నించగా ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తరువాత సమగ్ర సమాచారం ఇస్తానని తెలిపారు.అయితే ఈ అంశంపై రేపటికల్లా సమాచారం అందివ్వాలని న్యాయస్థానం కోరింది.ప్రభుత్వం ఈ భవనాలకు సంబంధించి నోటీసులు మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వన్యాయవాది తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుందని వైకాంగ్రెస్ పార్టీ నేతల తరుపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.ఈ నేపథ్యంలో హైకోర్టు విచారణకు రేపటికి వాయిదా వేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 977983
2nd Prize Rs.7000/- 00102
3rd Prize Rs.3500/-
18808 23639 35606 43784 67034
67209 68178 71303 85909 86829
4th Prize Rs.200/-
1299 1881 2300 6552 6733 8059 8102
9110 9458 9975
5th Prize Rs.100/-
0673 1230 2097 2499 2754 3628 6070
6610 7654 7840
6th Prize Rs.50/-
0106 1109 2221 3838 5622 6810 9376
0123 1159 2443 3922 5633 6812 9407
0127 1162 2510 3925 5634 6900 9417
0160 1236 2618 4056 5699 7133 9575
0404 1341 2625 4206 5818 7173 9633
0470 1447 2654 4374 5839 7337 9720
0487 1576 2863 4597 5906 7381 9742
0520 1589 2932 4947 6091 7462 9761
0546 1625 3116 4974 6358 7683 9826
0595 1669 3341 5214 6417 7791 9967
0648 1792 3358 5236 6557 7886
0665 1994 3478 5459 6662 8117
0676 2021 3724 5494 6663 8375
0826 2109 3756 5548 6748 8560
1075 2158 3798 5604 6778 8702

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 627150
2nd Prize Rs.7000/- 16514
3rd Prize Rs.3500/-
06907 23582 30712 30841 37794
42231 49834 56068 59197 77917
4th Prize Rs.200/-
0262 3795 4731 5844 6634 7979 8070
8235 8287 8923
5th Prize Rs.100/-
0413 0659 3935 6173 6306 7275 8061
9717 9754 9933
6th Prize Rs.50/-
0012 1346 3318 4505 6295 7698 9322
0018 1476 3326 4612 6356 7722 9348
0104 1556 3341 4774 6584 7848 9352
0141 1659 3413 4875 6695 8182 9465
0316 1706 3522 4938 6766 8367 9470
0384 1712 3550 5066 6813 8485 9772
0395 1732 3633 5228 6986 8542 9792
0428 2098 3651 5346 6994 8553 9802
0536 2111 3737 5364 7100 8680 9845
0681 2120 4047 5377 7197 8685 9932
0693 2201 4111 5634 7210 8911
0875 2217 4324 5741 7248 8978
1075 2370 4371 5924 7364 9077
1077 2570 4390 5962 7435 9207
1295 2986 4451 6027 7625 9313

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 292847
2nd Prize Rs.7000/- 46582
3rd Prize Rs.3500/-
11538 29380 49701 54949 59845
66762 68441 81709 86034 87366
4th Prize Rs.200/-
1058 3437 3467 4327 4730 5988 7489
7962 8292 8702
5th Prize Rs.100/-
4224 4443 5531 6251 6608 7089 7388
7974 9240 9485
6th Prize Rs.50/-
0053 2186 3269 4451 6029 6986 8910
0072 2238 3300 4623 6103 7040 9014
0085 2265 3366 4656 6149 7104 9025
0204 2465 3447 5139 6156 7171 9037
0341 2562 3502 5222 6318 7192 9049
0517 2618 3507 5247 6396 7433 9495
0616 2645 3687 5400 6423 7882 9554
0680 2655 3730 5443 6496 8031 9600
0700 2662 3781 5584 6538 8035 9640
0765 2848 3915 5649 6564 8274 9968
0919 2969 4098 5654 6625 8288
1285 3006 4206 5699 6697 8532
1498 3021 4228 5765 6723 8546
1988 3103 4274 5776 6840 8710
2015 3184 4323 5991 6845 8733

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 166492
2nd Prize Rs.7000/- 28339
3rd Prize Rs.3500/-
05283 20079 20969 42952 51394
63169 73259 76814 93635 99321
4th Prize Rs.200/-
0671 1180 1814 3175 4044 4537 4840
5200 6001 8869
5th Prize Rs.100/-
0021 0164 1232 1569 1782 2766 3466
4369 5264 8836
6th Prize Rs.50/-
0068 1914 3451 4995 6207 7209 8917
0167 1984 3582 5141 6303 7343 8966
0241 2116 3601 5154 6454 7383 9011
0443 2172 3645 5225 6486 7556 9158
0517 2213 3908 5300 6550 7599 9307
0569 2219 3919 5386 6679 7641 9381
0613 2497 3966 5443 6782 7729 9404
0676 2608 4086 5614 6791 7835 9574
0694 2690 4148 5770 6867 8069 9628
1278 2787 4234 5818 6876 8466 9983
1357 2937 4457 5935 6883 8620
1492 2961 4518 5987 6894 8645
1537 3197 4546 6078 6942 8735
1609 3209 4754 6137 7065 8761
1893 3404 4756 6165 7089 8901

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 254271
2nd Prize Rs.7000/- 48444
3rd Prize Rs.3500/-
01414 07614 15989 18557 35224
39094 59674 68912 79155 90714
4th Prize Rs.200/-
0587 3954 4231 4476 6144 6432 7689
8383 8482 9631
5th Prize Rs.100/-
0148 3138 3495 3901 4826 5318 8008
8542 8905 9526
6th Prize Rs.50/-
0132 1314 2703 4624 6303 8097 9134
0172 1482 2793 4663 6509 8102 9187
0178 1565 3124 5188 6516 8108 9223
0595 1646 3451 5324 6713 8132 9241
0700 1684 3634 5372 6817 8471 9556
0752 1685 3692 5471 6908 8529 9829
0769 1694 3862 5476 7071 8555 9851
0832 1784 3897 5536 7163 8701 9862
0845 1872 3909 5624 7328 8712 9879
0936 1902 4009 5752 7357 8734 9929
0937 1981 4260 5796 7386 8754
0996 2168 4303 5884 7656 8964
1042 2445 4312 5939 7674 9040
1058 2514 4411 5986 7687 9068
1300 2680 4619 6196 7818 9132

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574353
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
19145 31924 33962 38427 41910
58884 64184 69021 92028 92335
4th Prize Rs.200/-
0710 3013 3710 4420 5109 5462 6704
7817 8312 8797
5th Prize Rs.100/-
1201 2269 3213 3518 5239 6148 6165
7642 8140 8870
6th Prize Rs.50/-
0009 1835 3052 4975 6436 7741 9136
0291 1884 3121 5043 6814 7917 9163
0351 1909 3129 5191 7039 7953 9168
0407 2058 3246 5223 7060 7970 9284
0427 2104 3395 5284 7098 8155 9415
0512 2169 3396 5315 7226 8184 9613
0981 2172 3458 5332 7230 8201 9619
1272 2362 3548 5440 7377 8443 9844
1279 2577 3562 5517 7395 8561 9917
1506 2611 4058 5555 7401 8622 9930
1544 2652 4316 5598 7463 8766
1602 2748 4494 5709 7509 8880
1696 2812 4742 5762 7578 8894
1714 2939 4856 6106 7587 8950
1791 3009 4932 6316 7736 8976

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 749924
2nd Prize Rs.7000/- 20419
3rd Prize Rs.3500/-
25517 27548 30820 51414 57182
57506 85775 98809 98820 99700
4th Prize Rs.200/-
2596 3614 4263 4276 6824 7086 7521
7749 8062 9399
5th Prize Rs.100/-
0080 0154 0328 0886 1840 3892 5472
6084 6398 9617
6th Prize Rs.50/-
0046 1555 3100 4420 5783 6951 8936
0102 1581 3111 4445 5784 7047 9022
0363 1672 3330 4558 5809 7112 9149
0445 1690 3357 4662 5871 7320 9341
0516 1795 3501 4778 5886 7413 9516
0590 2071 3576 4910 5951 7545 9747
0697 2094 3693 4975 5986 7623 9771
0804 2131 3805 5048 6080 7774 9787
0938 2178 3837 5317 6269 7811 9844
0978 2217 3868 5379 6342 8003 9873
1301 2464 3898 5400 6440 8060
1317 2553 3911 5423 6521 8106
1430 2685 4177 5581 6730 8681
1506 2760 4256 5691 6744 8804
1520 2836 4301 5762 6947 8875

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 417288
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
09418 20892 21694 29671 77085
77163 77664 83250 95432 97089
4th Prize Rs.200/-
0614 1167 1479 5700 6418 7977 8606
8621 8723 9305
5th Prize Rs.100/-
0217 2836 3369 3853 3862 4341 5116
5211 7472 8483
6th Prize Rs.50/-
0157 1595 2431 4784 6517 8016 9590
0230 1624 2578 4905 6561 8066 9614
0323 1639 2680 4948 6588 8241 9688
0633 1685 2878 4950 6603 8252 9710
0646 1757 2939 5206 6703 8425 9799
0666 1810 3213 5462 6768 8428 9809
0701 1867 3361 5473 6784 8475 9881
0949 1868 3365 5737 7037 8666 9899
1058 1927 3535 5749 7057 8680 9912
1141 2041 3684 5904 7314 8688 9993
1173 2043 3731 5972 7717 8690
1278 2083 3892 6213 7719 8812
1381 2112 3943 6380 7817 8937
1567 2280 4126 6386 7865 8961
1593 2347 4592 6493 7901 9396

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 823685
2nd Prize Rs.7000/- 83771
3rd Prize Rs.3500/-
12836 24987 27657 30607 32790
32899 45308 74962 85790 98519
4th Prize Rs.200/-
0495 0991 3536 4109 6346 6370 6980
8134 9002 9975
5th Prize Rs.100/-
1922 3912 4051 4650 5772 6683 7818
8300 8528 9537
6th Prize Rs.50/-
0024 2174 3562 4524 6196 7877 9198
0196 2179 3565 4663 6321 7881 9204
0252 2297 3568 4868 6501 7890 9306
0275 2338 3841 4975 6605 8007 9451
0347 2363 3981 5125 6644 8033 9489
0819 2490 4080 5254 6748 8055 9607
0867 2508 4097 5458 6997 8164 9642
0916 2767 4101 5561 7070 8680 9818
1455 2842 4232 5562 7078 8760 9963
1523 2855 4246 5577 7225 8764 9968
1612 2878 4262 5702 7241 8818
1852 3035 4339 5706 7314 8856
1983 3457 4341 5741 7660 8869
1994 3492 4349 5861 7715 9024
2144 3533 4457 6039 7738 9080

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 942428
2nd Prize Rs.7000/- 46979
3rd Prize Rs.3500/-
00384 03674 03691 08055 16099
17012 34802 63427 74684 95192
4th Prize Rs.200/-
3383 4874 5750 6206 6564 6570 6823
7511 7528 9228
5th Prize Rs.100/-
1424 2647 3173 3915 4955 5709 8160
8166 8831 9160
6th Prize Rs.50/-
0021 1479 2744 4963 6747 7884 9362
0353 1483 2755 5000 6754 7962 9396
0383 1635 2862 5156 6837 8089 9490
0439 1727 2938 5189 6839 8197 9500
0449 1923 3015 5267 6912 8251 9510
0626 1974 3077 5678 6970 8280 9523
0904 2211 3414 5720 6976 8406 9560
1049 2215 3752 5729 7091 8812 9564
1095 2249 4090 5775 7097 8920 9631
1100 2379 4200 5827 7248 8960 9802
1292 2391 4244 6001 7306 9010
1348 2424 4275 6121 7325 9118
1363 2457 4292 6278 7402 9195
1393 2633 4809 6355 7459 9256
1441 2708 4816 6426 7764 9309

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 697204
2nd Prize Rs.7000/- 86442
3rd Prize Rs.3500/-
18238 18594 29600 29969 31611
42387 42873 53373 53720 75232
4th Prize Rs.200/-
1264 1319 3355 5008 5644 7447 7797
7937 8770 8948
5th Prize Rs.100/-
3266 3365 4444 5395 6494 7151 7523
8273 8702 9159
6th Prize Rs.50/-
0220 1665 3191 4663 6077 7897 9275
0289 1923 3260 4776 6164 8027 9433
0480 1939 3512 4829 6206 8044 9437
0487 2075 3671 4918 6458 8061 9578
0566 2185 3945 4961 6469 8177 9640
0577 2199 4010 5058 6563 8261 9720
0882 2418 4032 5083 7027 8356 9721
1011 2461 4037 5225 7113 8463 9829
1081 2666 4086 5241 7481 8550 9868
1163 2695 4125 5315 7499 8558 9877
1256 2718 4126 5385 7595 8761
1361 2876 4335 5502 7691 8812
1528 2879 4363 5575 7707 8931
1529 2918 4523 5836 7810 9113
1620 3051 4615 5943 7864 9183

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574732
2nd Prize Rs.7000/- 17329
3rd Prize Rs.3500/-
17729 28520 39639 41361 52702
63416 74481 74866 85249 96113
4th Prize Rs.200/-
1546 1863 2822 3968 4207 4596 6188
7320 8051 9429
5th Prize Rs.100/-
1964 2163 2666 6908 7203 7711 7998
8674 8865 9299
6th Prize Rs.50/-
0007 1609 2921 4312 5595 7581 8917
0163 1676 2926 4317 5629 7661 8961
0186 1762 2927 4320 5928 7667 9002
0249 1801 2999 4332 6061 7806 9042
0272 1859 3020 4464 6127 7828 9191
0843 1946 3066 4542 6285 7892 9252
1072 1965 3091 4624 6403 8224 9359
1107 2164 3140 4686 6529 8241 9381
1216 2177 3163 4871 6668 8419 9397
1362 2292 3256 4991 6680 8423 9572
1402 2387 3472 5113 6747 8565
1446 2459 3670 5480 6814 8642
1528 2464 3746 5509 7029 8743
1530 2604 3747 5532 7376 8850
1539 2657 3767 5543 7419 8878

# స్వచ్ఛాంధ్ర నిధులు ఏమయ్యాయి?



>> పరిస్థితుల్లో అనుహ్యమైన మార్పులు చోటు చేసుకోవాల్సి న అవసరం ఉందని స్పష్టం చేసారు.పారిశుద్ధ్యపరిస్థితుల్లో మెరుగుదల, మంచి నీటిసరఫరా అనే కీలకంశాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.కేంద్రం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నప్పుడు సంబంధిత పనులు ఎందుకు సరిగ్గా జరగలేదనే విషయంలోను ఆలోచన, పరిస్థితులను చక్కదిద్దడం మంచిదన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ,సాంకేతిక విద్య తదితర శాఖలను నిర్వహిస్తున్న పవన్ కల్యాణ్ ఆయా శాఖలపై దాదాపు ప్రతి రోజు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సమీక్షలకు హాజరయ్యే ముందు ఆయా శాఖల నిర్వహణ,నిధులు,ఇతర పరిస్థితుల గురించి ముందస్తు సమాచారాన్ని సేకరించుకుంటున్నారు. అందులో భాగంగానే బుధవారం ఆయన తన కీలక శాఖల పరిధిలోని స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్‌కు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఎక్కడెక్కడ ఏ కార్యక్రమం చేపట్టామో,కార్పోరేషన్ పరిధిలో ప్రజారోగ్యం లక్ష్యంగా చేపట్టిన పనులను వివరించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కార్పోరేషన్‌కు 2092.65 కోట్లు నిధులు ఉంటే ఇప్పుడు కేవలం రూ.7కోట్లు ఉండటమేమిటన్నారు.ఇవి కేవలం అయిదునెల జీతాలకు మాత్రమే ఈనిధులు సరిపోతాయన్నారు. 2020-21లో రూ.728కోట్లు మాత్రమే వినియో గించింది. 2021-22లో రూ.508కోట్లు ఖర్చు చేసారు.అయితే 2022-23 నాటికి రూ.3కోట్లు మాత్రమే ఉన్నాయి. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రూ.70కోట్లు నిధులు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్లు అందించింది. రూ.46కోట్లు ఖర్చుచేసింది. 2023- 24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన రూ.239కోట్లు సమకూరాయి. ఖర్చు రూ.209కోట్లు చేసారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి మిగిలినవి రూ.7.04 కోట్లు జీతాలకు మిగిలాయి,గత అయి దేళ్ల ఈ కార్యక్రమానికి కేంద్రం రూ.1,066కోట్లు విడుదల చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక్కడా పరిస్థితి లేదేమిటని పవన్ అధికారులను ఆరా తీసారు.

**29వ తేదీన కొండగట్టుకు పవన్ కల్యాణ్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామి వారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు. కొండగట్టు అంజనేయ స్వామిపై పవన్ కల్యాణ్ పూర్తి విశ్వాసంతో ఉంటారు.ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఇక్కడ నుంచే ప్రారంభించేందుకు ప్రారంభిస్తారు. ఎన్నికల సందర్భంలోనే ఆయన కొండగట్టు స్వామికి మొక్కుఉన్నారు.వారాహి దీక్షలోనే ఆయన స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఇక ఆయన జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలో

# నడిపేందుకు కృషిచేయాలి

### సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి: ఎంపి పురందేశ్వరి

**విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త:** వైజాగ్ స్టీల్‌పా ్లంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేసారు.

ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమారస్వామితో ఆమె సమావేశమై వినతిపత్రం సమరి ్పంచారు.గతంలో ఇచ్చిన వినతుల ఆధారంగా కుమారస్వామి అధి కార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమారస్వామి ఎంపి పురందేశ్వరి, ప్రతినిధి బృందానికి వివరించారు. ఎంపి పురందేశ్వరి జరిపిన చర్చలతో కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుశంగా చర్చలు జరిపిన తర్వాత ఇదే విషయంపై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపి పురందేశ్వరికి హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.6.40,
శతభిష ఉ.11.36,
వర్జ్యం సా.5.37-7.07,
దు.ఉ.10.05-10.59, 2) మ.3.22-4.15
శుభసమయం : ఉ.7.26-8.15,
2) సా.4.30-5.15
రాహుకాలం : మ.1.30-3.00

## వారాఫలం

**మేషం :** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృషభం:** చేపట్టిన పనులు స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల, సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**సింహం:** ఋణాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** బంధువుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సంతానం నుండి శుభవార్తలు

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల ప్రోత్సాహంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందర పాటు వద్దు.

**కుంభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఎదురైనా ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందును. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-6Pg3exHMNWJQEB.qxd:27-6Pg3exHMNWJQEB.qxd 01/01/01 7:51 AM Page 1



## వీఆర్ఎస్ తీసుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస రాజు వీఆర్ఎస్ తీసుకున్నారు కొద్దిరోజుల క్రితం వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు శ్రీనివాస రాజు..అయితే, శ్రీనివాస్ రాజు దరఖాస్తుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ ఆమోదం తెలిపారు. కాగా, టీడీపీ ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావును నియమించింది. దీంతో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లుగా తెసుస్తోంది. కొద్ది రోజుల క్రితమే తెలంగాణ నుంచి రిలీవై ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన శ్రీనివాసరాజు..నాలుగేళ్ల పాటు తెలంగాణలో విధులు నిర్వహించారు. తెలంగాణలో రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఇక, డిప్యూటేషన్ ముగియడంతో తిరి ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేశారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవోగా శ్రీనివాసరాజు సుదీర్ఘకాం పనిచేశారు. వరుసగా తొమ్మిదేళ్ల పాటు టీడీపీ జేఈవోగా వ్యవహరించారు.



బుధవారం తన నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

**-'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా**
**- సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులుతీరిన ప్రజానీకం**



అమరావతి, జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి: కష్టాల్లో ఉన్న వారికి అండగా నేనున్నాంటూ సమస్యల పరిష్కారం కోసం 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా నిచ్చారు. బుధవారం ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వచ్చిన ప్రజలకు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని అనానరు.

ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబందిత శాఖలకు పంపాలని సిబ్బందిని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం:** మధాహ్నాభోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నమధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీన్ని రూ.5వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వటం లేదని , అందుకయ్యే గ్యాస్‌కూడా తమ జీతం డబ్బుల నుంచి ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందటం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వంలో తమ సమస్యలు వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిషానకరం అవుతాయని భావించి ప్రజాదర్బార్‌కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీనిచ్చారు.

**దివ్యాంగులకు పెన్షన్ అందించండి:** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగఆఇంచే తాను అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర పిసిబి చైర్మన్ పదవికి సమీర్‌శర్మ రాజీనామా

విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ పీసీబీ చైర్మన్ పదవికి సమీర్ శర్మ రాజీనామా చేసారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సమీర్‌శర్మ రిటైర్ కావడంతో ప్రభుత్వం ఆయనను తిరిగి సర్వీసుల్లోకి తీసుకుంది.ఏపీ పీసీబీ చైర్మన్‌గా నియమించింది. అయితే ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రిటైర్ అయి ఉద్యోగాల్లో కొనసాగుతున్న ఐఏఎస్‌లను ఈ రోజులోగా రాజీనామా చేయాలని ఆదేశించింది. దాంతో సమీర్‌శర్మ తన పదవికి రాజీనామా చేసి,బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు అప్పగించారు. మరొకరు నియమితులయ్యే వరకు పీసీబీ బాధ్యతలను నీరబ్‌కుమార్ చూస్తారు.

## ఎన్నికల నిధుల దుర్వినియోగం! పిసిసి చీఫ్ షర్మిలపై తీవ్ర ఆరోపణలు చేసిన సుంకర పద్మశ్రీ

విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ కాంగ్రెస్ వర్గాలో వివాదం ముదురుతుంది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ,రాకేష్‌రెడ్డిలు తీవ్ర ఆరోపణలు చేసారు. ఏపీ ఎన్నికల సమయంలో అధిష్టానం నుంచి వచ్చిన నిధుల్లో షర్మిలా,.ఏపీ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ అవినీతికి పాల్పడ్డారంటూ వారు అభియోగించారు.ఇదే అంశంపై విజయవాడ పీసీసీ కార్యాలయం వద్ద కొందరు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఆందోళన చేసారు,



సుంకర పద్మశ్రీ ఈ అంశంపై ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసారు.ఆమె మీడియాలోను ఈ ఇద్దరి నేతలపై తీవ్ర ఆరోపణలు చేసారు.ఈ నేపథ్యంలో ఏపీసీసీ క్రమశిక్షణ కమిటీ వారం రోజులుగా వారి ఆరోపణలపైన వివరణ ఇవ్వాలంటూ పద్మశ్రీ,రాకేష్‌రెడ్డి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులకు సమాధానంగా పద్మశ్రీ. రాకేష్ రెడ్డి ఓ లేఖను పంపించారరు. పీసీసీ అధ్యక్షురాలు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు ఈనెల20న ప్రకటించారన్నారు.

## వ్యవసాయ పరికరాల మంజూరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి: వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు.వ్యవసాయరంగంలో తీసుకుని వచ్చే ప్రతి మార్పు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వ్యవసాయ కమిషనరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, సహకారశాఖ అధికారులతో ఆయన పలు అంశాలపై సమీక్షను నిర్వహించారు.గత ప్రభుత్వం రైతు సంక్షేమం పేరిట వారికి తీరని ద్రోహం చేసిందన్నారు.ఆ ప్రభుత్వ హయాంలో రైతు సంఘాల పేరుతో వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. వాటిపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్లలో రైతులకు వ్యక్తిగతంగా ఒక్క యంత్ర పరికరం కూడా అందించలేదని విమర్శించారు. రంగుల పేరుతో వృథా ఖర్చులు చేయవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎరువులు తీసుకునే రైతులు ముందుగా డబ్బు చెల్లించాల్సిన పనిలేదని పేర్కొన్నారు. ఉద్యాన రైతులకు రాయితీ మొత్తాన్ని సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కె.అచ్చెన్నాయుడు అధి కారుల్ని ఆదేశించారు. గత అయిదేళ్లలో రాయితీలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొ న్నారు. మత్స్య విశ్వవిద్యా లయంలో ఫిషర్‌మెన్ కోటా కింద మత్స్యకారుల పిల్లలకు ప్రాధాన్య మివ్వాలని... అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడలోని పశుసంవర్థకశాఖ డైరెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం ఆయన అధికారులతో సమావేశం అయ్యారు. ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచడంతోపాటు అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మత్స్యకారులకు రాయితీపై కోల్డ్‌స్టోరేజి యూనిట్లు, బోట్లు, ఇతర పరికరాలు అందించాలని, ప్రధాని మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని వందశాతం వినియోగించుకోవాలని చెప్పారు.

## పోలవరం నిర్వాసితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారు?

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, కేంద్ర జలశక్తి వనరుల ప్రధాన కార్యదర్శులకు జాతీయ ఎస్టీ కమిషన్‌నోటీసులు**

విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి: పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వ ఎంత వరకు తగిన చర్యలు తీసుకుంది.వారికి పునరావాసం కల్పించారా? కల్పిస్తే ఎంత వరకు అని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు,కేంద్ర జల్‌శక్తి కార్యదర్శికి జాతీయ ఎస్టీ కమీషన్ నోటీసులు జారీ చేసింది.ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంతవరకు ఎంత మేరకు పునరావాసం కల్పించారా?అనే అంశంపైన,ఈ విషయంలో పురోగతిపైన నోటీసు అందుకున్న 15 రోజుల్లోగా స్వయంగా తమ వద్దకు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఈ ప్రాజెక్టు నిర్వాసితులకకు పరిహారం చెల్లించడం లేదు,వారికి పునరావాసం కల్పించడం లేదంటూ విశాఖ పట్టణానికి చెందిన న్యాయవాది రమేష్ చంద్రవర్మ ఎస్టీ కమీషన్ ఫిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన జాతీయ ఎస్టీ కమీషన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసు ఇచ్చింది.పోలవరం ప్రాజెక్టు పరిధిలో గత అయిదేళ్ళ నిర్వాసితులకు పునారావాసం కల్పించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుందంటూ పలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.ఇప్పటికి రాష్ట్రంలో 10 ఏళ్ళకాలంలో నిర్వాసితుల విషయంలో తగిన నిధుల కేటాయింపును చేయలేదనే విమర్శలున్నాయి.ఈ అంశంపై కొందరు జాతీయ మానవహక్కుల సంఘాన్ని గతంలో ఆశ్రయించారు. ఆ సంఘం కుడా గత ప్రభుత్వ హయంలో పోలవరం నిర్వాసితుల అంశం పరిష్కారంపై నోటీసులు జారీ చేసింది.తాజా జాతీయ ఎస్టీ కమీషన్ 15 రోజుల కాల వ్యవధిలో పోలవరం నిర్వాశితులకు ఎంత మేరకు పునరావాసం కల్పించారనే అంశంపై సంజాయిషీ కోరుతూ కేంద్రజల్‌శక్తి కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేసింది.

## రాష్ట్రంలోని 543గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎంలను నియమిస్తాం: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**- ఫిర్యాదుల స్వీకరణకు డబ్బాల ఏర్పాటు - బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరిస్తాం**



విజయవాడ. జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి: రాష్ట్రంలోని 543 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించనున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు మేలు చేకూర్చే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం లో అమలైన విధంగానే దీన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు వైటీసీ కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని నిర్ణయించామన్నారు. గిరిజన సంక్షేమశాఖపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాటాడారు.. గిరిశిఖర గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఫీడర్ అంబులెన్స్‌లను తీసుకొస్తాం' అని మంత్రి తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఫిర్యాదుల స్వీకరణ, డబ్బాలు ఏర్పాటు చేస్తాం. ఆహార నాణ్యనత, వసతుల కొరత, భద్రత ఇతర ఏ ఇబ్బందులున్నా విద్యార్థులు ఫిర్యాదులు రాసి అందులో వేయవచ్చు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై విచారణ చేయిస్తాం. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ వాహనాలు సమయానికి రావడం లేదని తెలిసింది. రేషన్ దుకాణాల ద్వారా సరకులు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.


## సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి బాధ్యతల స్వీకారం



సచివాలయం,జూన్ 26,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం,అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.రాష్ట్ర సచివాలయం 3వ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘీక సంక్షేమ,వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ,గ్రామ సచివాలయ,వాలంటీర్ల శాఖ మంత్రిగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల్లో 2024-25విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సిఈసి (80సీట్స్) తోపాటు ఎంపిసి 40సీట్స్,బైపీసీ 40సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ,పైలట్ ప్రాజెక్టు క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయబడిన కూరగాయలు,పండ్లు,గ్రుడ్లు మొదలగు సామాగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్ట్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ,అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాల్లో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు.ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘీక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుందని ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని మంత్రి అన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవెన్యూ సేవలు

**రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**



విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అంద జేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధి కారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు నేర్పుతో ప్రజలకు సేవ చేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబంధించి ప్రజలు ఎక్కువగా సమస్యలను ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటువంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## సమష్టిగా భక్తులకు సంతృప్తికర సేవలందిద్దాం

**- టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా శ్యామలరావు బాధ్యతలు**



తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి: ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో వివిధ రకాలుగా పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టిగా భక్తులకు మెరుగైన సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు కోరారు. ఇందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, చిన్నపాటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సూచించారు. టిటిడి ఇఒగా జె.శ్యామలరావు 16వతేదీ ఆదివారం తిరుమలలో స్వామి సన్నిధిలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టిన ఈయన పదిరోజులపాటు తిరుమలలోనే ఉండి భక్తులకు దర్శనం,వసతి, లడూ ప్రసాదాలు, ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, రద్దీ పెరిగినపుడు వెలుపల క్యూలైన్ల క్రమబద్దీకరణ ,ఆలయంలో స్వామివారికి సేవలు నిర్వహణ, కైంకర్యాలు వాటిపై పూర్తిస్థాయిలో పట్టుసాధించారు. సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందించినపుడే వారు గోవిందుని దర్శనం చేసుకుని సంతోషంగా తిరుగు ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తిని ఉద్యోగులకు కలిగించారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకుని టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా ఆయన తన విధులను నిర్వహించారు.

ఇక్కడ అది. కారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి వారినుండి అభినందనలు అందు కున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి తనవంతుగా పూర్తిస్థాయి సహాయసహకారాలు అందిస్తానని, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి,సంస్థకు మరింత మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావును టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రామచంద్రయాదవ్, గోల్కొండ వెంకటేష్, వంకీపురం పవన్, హేమలత, డిప్యూటీ ఇఒలు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలతిరుపతిదేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లలో నిత్యాన్నదానం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. బుధవారం తమిళనాడు చెన్నైకు చెందిన ఇన్నోకైజ్ ఇండియా లిమిటెడ్ సంస్థ బాలకృష్ణసుకుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం ఉదయం అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ ఎం.రాజేంద్రకుమార్‌కు మునివెంకటేశ్వర్లు అందజేశారు. భక్తులకు నిరంతరాయంగా లేదు అని తెలియకుండా



అన్నప్రసాదాలు వడ్డిస్తుండటం దాతలు నుండి విరాళాలకు ప్రోత్సాహంగా మారింది.

## రూ.కోటి విరాళమిస్తే ఉదయాస్తమానసేవ దర్శనం

తిరుమల, జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోనేగాక విదేశాల్లోఉన్న భక్తులు ఎవరైనా ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానానికి కోటిరూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడుకొండలస్వామిచెంత తనివితీరా ఆర్జిత సేవలు వీక్షించే భాగ్యంకలుగుతుంది. ఈ భారీ నిధులతో దక్షిణభారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలనిర్మాణం జరుగుతోంది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవా కార్యక్రమాల్లో వైద్య,విద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో 2021 అక్టోబర్‌లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతిలో ప్రారంభించారు. లక్షలాదిరూపాయలు ఖర్చుతో కూడుకున్న చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. ఇప్పటివరకు 200పైగా గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా చేశారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ వైద్యాలయంగా తీర్చిదిద్దేందుకు టిటిడి దాతల సహకారం కోరింది. తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా తీర్చిదిద్దేందుకు కోటి రూపాయలు, విరాళాలిచ్చిన దాతలకు అపూర్వఅవకాశం కల్పిస్తోంది. టిటిడిలో సేవా టిక్కెట్లుగా తాత్కాలికంగా నిలుపుదలచేసిన ఉదయాస్తమానసేవ టిక్కెట్లను దాతలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. టిటిడి వద్ద నిల్వ ఉదయాస్తమాన సేవ టిక్కెట్లును పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలకు కోటిరూపాయలు, ఆపైగా విరాళాలిచ్చిన దాతలకు కేటాయిస్తున్నారు.

ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమ తించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను సేవలన్నిటీకీ అనుమతిస్తారు. ఏడుకొండల స్వామికి ఆగమోక్తంగా ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతో బాటు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు. దాతలు ఆన్‌లైన్‌లో టిటిడి వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## వెంకన్న దర్శనాలకు పెరుగుతున్న డిమాండ్

**- ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదలైన గంటలోపే బుకింగ్**



తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి: అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ని మరింత దగ్గరగా తనివితీరా వీక్షించేందుకు వీలుగా అందుబాటులో ఉంచుతున్న ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సామాన్య భక్తుల నుండి భలే ఆదరణ లభిస్తోంది. శ్రీవారి దర్శనాలకు సంబంధించి 90రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో ప్రతినెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు విడుదలచేసే అన్ని రకాల దర్శనాలను భక్తులు బుక్ చేసు కునేందుకు వేచిచూడటం, గంటల సమయం లోనే ఈ టిక్కెట్లన్నీ బుక్‌అయిపోవడం జరుగు తోంది. తాజాగా రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానమ్ విడుదల చేసిన అన్ని రకాల దర్శనాల ఆన్‌లైన్ టిక్కెట్లలో పలు ఆర్జితసేవల టిక్కెట్లను 25నిమిషాల వ్యవధిలోనే భక్తులు బుక్‌చేసు కోవడం జరిగింది. ఆర్జితసేవల్లో వేకువజామున గోవిందునికి జరిగే సుప్రభాత సేవ, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, డోలోత్సవం, వసంతోత్స వం, సహస్రదీపాలం కార సేవలు ఉన్నాయి. ఇవిగాక వారపు సేవలు అష్ట దళ పాదపద్మా రాథన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవలు ఉంటాయి. ఈ సేవల టిక్కెట్లన్నీ సెప్టెంబర్‌నెల కోటా బుక్ అయ్యాయి. అలాగే వేకువజామున అంగప్ర దక్షణ టోకెన్లు శుక్రవారం మినహాయించి మిగి లిన అన్నిరోజుల్లోనూ 2.30గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక దర్శనాల టోకెన్లును రోజుకు వెయ్యి లెక్కన 10 నిమిషాల్లోనే బుక్‌చేసుకున్నారు. ప్రతిరోజూ 300 రపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి రోజుకు 25వేల టిక్కెట్లు 2గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. దీన్నిబట్టి భక్తులు స్వామివారి దర్శ నాలకు ఏ మేరకు ఆసక్తిచూపు తున్నారనేది తెలుస్తుంది. టిటిడి కూడా ఎప్పటికప్పుడు భక్తు లకు సంతృప్తికర, సులభ దర్శనం చేయిం చేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతిరోజూ తిరు మలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుం టున్న భక్తులు 90వేలమంది వరకు ఉండటం విశేషం.

వార్త

పనిని మరిచిపోవడం నేరం, సోమరిగా ఉండటం మరింత నేరం, పనిని విస్మరించి కుంటిసాకులు చెప్పడం మహానేరం.

-దిజ్రేలి

# నేతల ఫీట్లు పేదల పాట్లు

అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టిసారించలేకపోతున్నారు. ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచిస్తుంటే, వేసిన భారాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్షనేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యను పరిష్కరించడానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పని చేయలేకపోతున్నారు. ఇటీవలకాలంలో రేట్లు పెంచే కార్యక్రమం ఉధృతమైందని చెప్పొచ్చు. అంటే గత ప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదనికాదు. అప్పుడు కూడా ఉంది. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధరలు పెంచినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఇది అన్యాయం, అక్రమం అని నిలదీసి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టింది. పరిస్థితుల దృష్ట్యా పెంచక తప్పలేదని అప్పట్లో కాంగ్రెస్ పెద్దలు సెలవిచ్చారు. ఇప్పుడు అదే రివర్స్ జరుగుతోంది. ఇతర సమస్యలు ఎలా ఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ చేయడం లేదు. అదేమంటే సంస్కరణలు అంటారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటారు. ఏవేవో కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది కోట్ల ప్రజాధనంతో ఊదరగొడుతున్నారు. కానీ అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్ననేతలు కూడా నిర్మాణాత్మకంగా ఒక నిర్దిష్ట కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రజా సమస్యలు అంతగా చోటు చేసుకోవడంలేదు. గత ఐదేళ్లలో తెలుగురాష్ట్రాల్లో జరిగిన సమావేశాల్లో కూడా ప్రజా సమస్యలపై చర్చ జరిగింది నామమాత్రమేనని చెప్పొచ్చు. ఒకరిపైనొకరు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు, అరుపులు కేకలతోనే కాలం గడిపారు కానీ ప్రజాసమస్యలపై సమగ్ర చర్చ పరిష్కారంవైపు అడుగులు వేసే చర్యలు లేవనే చెప్పొచ్చు. ధరల విషయం అసలు ప్రస్తావనకే రాలేదు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకుచింత లేకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇదీ అది అనికాదు. అన్నిరకాల నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఒకపక్క గ్యాస్‌ను నిరుపేదలకు కూడా అందించాలని సబ్సిడీతో ఇస్తూనే మరోకపక్క మధ్యతరగతి వారికి కూడా అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర రూ.56 ఉంటే 1986 నాటికి ఆరేళ్లలో కేవలం ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఆతర్వాత పెంపునకు అదుపులేకుండాపోయింది. ప్రస్తుతం రూ.855కు చేరింది. అంతకు ముందు రూ.1155వరకు పెరిగినా ఎన్నికలదృష్ట్యా తగ్గించారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో మళ్లీపెంచే అవకాశాలు ఉన్నట్లు చెప్తున్నారు. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లో చేరుకుంటుందో అందరికి తెలిసిందే. కిరోసిన్ 1991సంవత్సరంలో లీటరు మూడు రూపాయలుంటే ఆతర్వాత అంచెలంచెలుగాపెరిగి నల్లబజారులో రూ.20కుపైగా అమ్ముకుంటున్నారు. రాను రాను కట్టెలు దొరకడం కష్టతరమైపోయింది. మరోవంక కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో గృహిణులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మనుషుల అలవాట్లు కూడా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా ఉండగలుగుతారేమో కానీ టీ,కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు. పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పుదినుసులు కిలో రెండువందలకుపైగా చేరుకున్నాయి. ఇక బియ్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. వాస్తవంగా గత నాలుగైదు సంవత్సరాలుగా తెలంగాణలోనూ, అటుఆంధ్రప్రదేశ్‌లోనూ వరి ధాన్యం దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. నిల్వ చేసుకోవడానికి గోదాములు కూడా సరిపడని పరస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి సమయంలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి గతంలో ఎన్నడూలేని విధంగా కిలో అరవై, డెబ్బైరూపాయలకు చేరుకున్నది. ఇలా అదీఇది అని తేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గతనెలలో ఉన్న ధర ఇప్పుడు ఉండడం లేదు. ఇప్పుడు ఉన్న ధర వచ్చే నెలలో ఉండదు. ఇలా ధరలన్నీ ఇష్టానుసారంగా ఒక వ్యూహం ప్రకారం పెంచుతూనే ఉన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు గత నెలరోజులుగా కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఇక కూరగాయల ధరల పరిస్థితి విచిత్రంగా తయారైంది. చిల్లరసామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులేకుండా మండిపోతున్నాయి. టమాటో ధరలు మొన్నటివరకు కిలో ఇరవై రూపాయలు ఉంటే ఇప్పుడు అది వందరూపాయలకు చేరింది. మొత్తంమీద పరిస్థితి ఎలా ఉందంటే సంచి నిండా డబ్బులు తీసుకువెళ్తే జేబు నిండా అయిన సరుకులు వస్తాయో రావో అన్నట్లుగా ఉంది. ఏదిఏమైనా పెరిగిన, పెరుగుతున్న ఈ ధరలు అన్ని వర్గాలను అతలాకుతలం చేస్తున్నాయి. పాలకులు ఈ సమస్యపై దృష్టి సారించి అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

సంకల్ప బలం ఉన్నవారు అన్నింటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు.



సోక్రటీస్

సత్యం తెలియాలంటే హేతువు ఎంత ముఖ్యమో విశ్వాసం కూడా అంతే ముఖ్యం.



వివేకానంద

## ప్రజావాక్కు



### సంక్షేమం,అభివృద్ధిపై దృష్టిపెట్టండి

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించినిర్ణయాలు తీసుకున్నారు. కూటమికి పట్టంకట్టారు. కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడు ఇక ప్రజాసంక్షేమంపై రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలి. నాయకులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలి. ప్రజలకు కావలసినవి ముఖ్యంగా ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు ముందుగా పరిస్థితులను అవగాహన చేసుకొని ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు నడుంకట్టాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజలు మౌలిక సౌకర్యాలు గురించి అడుగుతూనే ఉన్నారు. నిరుద్యోగ సమస్యతోపాటు ప్రధానమైన ప్రజావసరాలపై దృష్టి కేంద్రీకరించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### కల్తీ మద్యంపై విచారణ జరిపించాలి

తమ ప్రభుత్వహయాంలో నాసిరకంమద్యం సరఫరా చేయడంవలనే ఓటమి పాలయ్యామని వైకాపా నాయకులు ఇప్పుడువాపోతున్నారు. ఎన్నికైన నాటినుండి మొన్నటి ఎన్నికల వరకు రేపనేది లేదన్నట్లు అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డారు. అందులో ఈనాసిరకం మద్యం ఒకటి. నిజానికి సరఫరా అయింది నూటికి నూరుపాళ్లు నాసిరకమే. 2019లో అధికారంలోకి వచ్చినవెంటనే అంచెలంచెలుగా మద్య నిషేధం అమలు చేస్తామని నమ్మబలికి, మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టి, పాలకులు తమ బినామీ డిస్టలరీస్ ద్వారా పూర్తిగా నాసిరకం బ్రాండ్లు తీసుకువచ్చి అమ్మకాలు సాగించారు. అప్పటికే పేరొందిన బ్రాండ్లను స్వలాభపేక్షతో పలు నిబంధనలు విధించి నిలిపివేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

### స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శపాఠశాలలు సిబ్బంది సమస్యలఅంశాన్ని కూడా చేర్చిసమస్యలకు పరిష్కారం చూపిస్తారని రెగ్యులర్ టీచర్స్ కోరుతున్నారు. సర్వీసు నిబంధనలు లేవనే కారణంతో కారుణ్య నియామకాల విధానం ఆగిపోయింది. జిల్లా యూనిట్‌తో పరిష్కారం దొరుకుతుందని అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### విద్యారంగంపై ప్రభావం

వద్దన్నా కాలచక్రంతిరుగుతుంటుంది. ఈభ్రమణంలో పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. బళ్లు ఓడలు, ఓడలు బళ్లుగా మారిపోతుంటాయి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే. కానీప్రధానంగా విద్యారంగంమీద ప్రభావితం కావడం వలనభవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు ఆయా యూనివర్సిటీలలో చదివిన విద్యార్థులు ఒక నాయకుని పేరుమీద ఉన్నప్పుడుజాయినై, మరోనాయకుని పేరుతోఉన్నప్పుడు విద్యాసంవత్సరం ముగియడం వలన ఆ పేరు మీదుగా సర్టిఫికేట్ వస్తుంది. ఇప్పుడు ఆ విద్యార్థిని ఏ యూనివర్సిటీలో చదివావని అడిగితే రాజకీయ మార్పువలన ఏ యూనివర్సిటీ పేరు చెప్పాలో తెలియక తెల్లముఖం వేయాల్సి వస్తుంది.

-డా. దన్నాన అప్పలనాయుడు, చౌపురుపల్లి

### ప్రజావాణిలో ప్రజల ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం రోజున ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలో ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. దీనివల్ల వినతులను సమర్పించడానికి ఒకరోజు సమయం సరిపోవడంలేదు. అన్ని గ్రామాల్లోని ప్రజలందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటి పరిష్కారం కోసం అధికారులు కొన్ని చోట్ల తహసీల్దార్ ఆఫీసుల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో త్వరగా అమలు చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామజిల్లా

### సోలార్ ప్లాంట్లను నెలకొల్పాలి

ఇండియా ప్రపంచ వేదికల మీద ఇంటర్నేషనల్ సోలార్ అలియన్స్, ఇంటర్ నేషనల్ బయో ఫ్యూయల్ అలియన్స్ క్రెడిట్ గ్యారెంటీస్కీం, గ్రీన్‌హౌస్ మిషన్ పంచామృత లాంటి స్కీమ్స్ ప్రతిపాదిస్తున్నా వాటి అమలు తీరుమరుస్తోంది. అసలు వాటికి సంబంధించిన రూట్‌మ్యాప్ ఇంతవరకు తయారు కాకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వ్యవసాయం లాభసాటయ్యేదెప్పుడు?

**ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్క రించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.**

దుంగ జయరామ్

ప్రజల ఆహార అవసరాలు తీరడానికి వ్యవసాయం తప్పనిసరి. మనదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జనాభాలో యాభై శాతానికిపైగా జీవనోపాధిని కలిగిస్తుంది. యాభై ఎనిమిది శాతానికిపైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. దేశ జిడిపిలో వ్యవసాయం వాటా సుమారు పద్దెనిమిది శాతం. దేశం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. ఆహార పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న మనదేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవా రంగాల వృద్ధికి వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ ఇప్పుడు దేశంలో వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక సంస్థాగత, సాంకేతికపరంగా సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రపంచీకరణ వలన రైతు ఆదాయం తగ్గింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాగు విధానాలు ప్రాచీన పద్ధతిలోనే కొనసాగిస్తున్నారు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. దేశంలోని దాదాపు అరవై ఐదు శాతం వ్యవసాయం రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంది. వాతావరణ మార్పులు అస్థిర రుతుపవనాలకు కారణమవుతున్నాయి. వర్షపాతంలో హెచ్చుతగ్గులు కరవులు లేదా వరదలకు దారితీస్తున్నాయి. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి యేటా అస్థిరత్వానికి గురవుతోంది. దేశంలో గణనీయమైన సంఖ్యలో చిన్న,సన్నకారు రైతులున్నారు. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూ విభజనవలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్న కమతాలుగా మారిపోతున్నాయి. ఇంకా ఇవి చిన్నాభిన్నంగా ఉండటం వలన నీటి పారుదల సరిగా జరగడం లేదు. యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిణామం చాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనెగింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటి పారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారి తీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేలకోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడంవల్ల నేలపోషకాలను కోల్పోయినిస్సారంగా మారింది. చాలా ప్రాంతాలలో సాగునీరు కోసం



భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భ జల స్థాయిలు క్షీణించాయి. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతోపాటుగా లేబర్‌ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, అధిక ఖర్చులువలన సగానికిపైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్య పంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంటనష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నాణ్యమైన ఎరువులు ఉపయోగించకపోవడం వలన నిస్సారమైన నేలపంట ఆరోగ్యంపై ప్రతికూలప్రభావం చూపుతుంది. దీని వల్ల దిగుబడి తగ్గివ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వరవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తులపాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటలవిధానం కొన్నిప్రధాన పంటలవైపు మాత్రమే మొగ్గు చూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడంవల్ల వ్యవసాయరంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడి దుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతిక తలు అమలుపరచడం లేదు. భారతీయ వ్యవసాయం సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయం పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతులు అటుప్రభుత్వాలు వ్యవసాయానికి రెండుచక్రాల్లాంటి వారు. నేలక్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతోసహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. మారుతున్న వాతావరణ విధానాలకు అనుగుణంగా విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. రసాయన ఎరువులస్థానే సేంద్రీయ ఎరువులు వాడాలి. వ్యవసాయ యంత్రాలనువాడాలి. సమర్థవంతమైన నీటిపా రుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహే తుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. •

# పథకాల అమలులో పారదర్శకత ఉండాలి

రావుశ్రీ

ఇటీవల ఎన్నికల ప్రచారంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని, అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. ఆ విధంగా కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. అయితే మన రాష్ట్రంలో అనేక గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారికి కూడా లక్షలసంఖ్యలో ప్రభుత్వ ఉచిత పథకాలు దశాబ్దాలుగా పొందుతున్నారు. ఉచిత పథకాలు, రాయితీలు పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన నియమాలను తుంగలోతొక్కి రాజకీయ నాయకుల సిఫార్సులతో రాష్ట్రంలో అనేక లక్షలమంది ఎన్నో ప్రభుత్వ ఉచిత పథకాలు రాయితీలు పొందటం చూస్తూనే ఉన్నాం. దీంతో వాస్తవంగా పేదరికంతో మగ్గిపోతున్న వారికి బి.పి.యల్‌లో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారు. అందరికీ కళ్లకు కనపడుతున్న ధనిక కుటుంబాల వారు, అనేకసొంత భవనాలు, ఇల్లు ఉన్నవారు ప్రతీనెలా వేల రూపాయలు అద్దె అందుకుంటున్న యజమానులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఉండుట జరుగుతుంది. ఈ విషయంలో కొత్త ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని, నిజంగా అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు రాయితీలు అందించాలి. అప్పుడు మాత్రమే అప్పుల్లో మన రాష్ట్రం కొంత మేరకు ఆదాయాన్ని సమకూర్చుకోగలుగుతుంది. ప్రజాధనాన్ని వృధాకాకుండా చేయగలుగుతారు. అనేక ఎకరాలు సొంత భూమి ఉన్నవారు, అనేక సొంత భవనాలు ఉన్నవారు, నిబంధనల్లో ఉన్న చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని వేల రూపాయలు రాయితీలు పొందుతున్నారు. అదే సమయంలో చిన్నచిన్న కారణాలతో ఒక నెల కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, సామాజిక, రాజకీయ కారణాలతో అనేక మందిని అనర్హులుగా చేస్తూ, వాస్తవ పేదవారికి ప్రభుత్వ పథకాలు రాయితీలు అందకుండా చేయడం పరిపాటి అయిపోయింది. ఇకనైనా ఈ పద్ధతి మారాలి. ఆధార్ అనుసంధానం జరిగినా, అన్ని ఆస్తులు అంతస్తులు, ఆర్థికస్థితి ఇంకా పూర్తిగా బహిర్గతం కావడంలేదు. రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఎన్నిక చేసేక్రమంలో అధికారులు, గ్రామసభలు, పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తప్పులు జరిగినప్పుడు శిక్ష విధించాలి. లక్షల రూపాయల చర, స్థిరాస్తి ఉన్నవారు కూడా, పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వామ్యం అవటం సమంజసమా? ఇకనైనా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారు స్వచ్ఛందంగావారి రాయితీలు వదులుకోవాలి. తగిన సమయం ప్రభుత్వం ఇచ్చి, తరువాత చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడు మాత్రమే నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అంది, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి వీలు కలుగుతుంది. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. అలాగే పన్నులు వసూళ్లలో అవినీతికి తావు లేకుండా చూడాలి. రాయితీల పేరుతో బడా పారిశ్రామిక వేత్తలకు, సంస్థలకు ప్రభుత్వ ఖజానా దోచిపెట్టరాదు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాజకీయ జోక్యం తగ్గించాలి. ఇక బడికి వెళ్లే ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం విద్యాదీవెన, అమ్మఒడి పేరుతో ఆర్థికసహాయం చేస్తాం అని ప్రకటించారు. అయితే ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశాన్ని ఇవ్వాలి. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగి, ఉపాధ్యాయ నియామకాలు జరుగుతాయి. పేద మధ్యతరగతి వారికి ఉద్యోగఅవకాశాలు లభ్యమవుతాయి. రాజ్యాంగ ఆశయాలు ముఖ్యంగా అందరికీ విద్యలభిస్తుంది. అలాగే సన్నచిన్న కారు రైతులకు అందించే రాయితీలు, డ్వాక్రా, కుటీర పరిశ్రమలు, కౌలు రైతులకు, చిరు వ్యాపారులు, చిరు ఉద్యోగాలకు, అసంఘటిత కార్మికులకు, ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇలా అనేక రంగాల్లో అమలు చేయబోయే కార్యక్రమాల్లో పూర్తిపారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఎంపిక ప్రక్రియలో కూడా రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలి. రేషన్‌కార్డులు, అనేక సంక్షేమ పథకాల కార్డులు, ఆరోగ్య కార్డులు పునఃపరిశీలన చేయాలి. అనేక పథకాల్లో ఒకే వ్యక్తి ఒకే కుటుంబం లబ్ధి పొందే పరిస్థితిని మార్చాలి. అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలి. ఓటు బ్యాంకు రాజకీయాలు విడనాడాలి. తమ వారికే అన్ని దక్కాలి అని అందలం ఎక్కించే ప్రయత్నాలు జరగరాదు. ఈ విధంగా ఇకనైనా కొత్త ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేసి, వాస్తవ పేదవారికి న్యాయం జరిగేలా చూడాలి. •

# ఉప ముఖ్యమంత్రి అంటే ప్రభుత్వానికి ఆరోప్రాణం!

అన్నవరపు బ్రహ్మయ్య

రాజ్యాంగంలో ఉప ప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రులకు సంబంధించిన విధి విధానాలకు సంబంధించిన ప్రస్తావన ప్రత్యేకంగా కనిపించదు. అయితే ముఖ్యమంత్రి పదవి ఆశించిన నేతను సంతృప్తిపర్చడానికి లేదా వివిధ సామాజికవర్గాలను సంతృప్తి పర్చడానికి వీలుగా ఉపప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రి పదవిని వినియోగించడం ఒక ఆనవాయితీగా మారింది. ఈనేపథ్యంలో కేంద్రంలో ఉప ప్రధాన మంత్రి పదవిగానీ, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవికానీ చేతికి ఉన్న ఆరోవేలు అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ మాత్రం ఉప ముఖ్యమంత్రి అంటే ఆరోవేలు కాదని ప్రభుత్వానికి ఆరో ప్రాణమనే భావన కలిగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్‌కు లభిస్తున్న ప్రొటోకాల్ చూస్తుంటే ఉప ముఖ్యమంత్రులలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ వేరయా అని చెప్పకతప్పదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లేదా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఉప ముఖ్యమంత్రి పదవి అనేక మంది నేతలు నిర్వహించారు. కానీ ఆ పదవికి గౌరవం తీసుకువచ్చిన ఘనత మాత్రం పవన్ కళ్యాన్‌దేనని చెప్పవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇంచుమించు ముఖ్యమంత్రితో సమానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు ప్రొటోకాల్ సదుపాయం ఏర్పాటు చేశారు. వైప్లస్ కేటగిరి సెక్యూరిటీ అత్యంత కీలకమైన వ్యక్తులకు మాత్రమే ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఏ ఉప ముఖ్యమంత్రికి ఈ స్థాయి సెక్యూరిటీ ఏర్పాటు చేయలేదు. ఈస్థాయి సెక్యూరిటీ, ప్రొటోకాల్ పొందిన ఘనత రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే పవన్‌కళ్యాన్‌కు దక్కుతుంది. కేంద్రప్రభుత్వంలో మొత్తం ఏడుగురు నేతలు ఉప ప్రధానులుగా పనిచేశారు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ కేబినెట్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తొలి ఉపప్రధానిగా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్, బాబూ జగ్జీవన్ రామ్, యశ్వంతరావు చవాన్, దేవిలాల్, ఎల్.కె. అద్వానీలు ఉప ప్రధానాలుగా పనిచేశారు. ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953లో కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన రాష్ట్రానికి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆశపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆనాడు కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులను ఎంపిక చేసింది. దాంతో సంజీవరెడ్డికి తొలిగా ఆనాటి కేబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి పదవిని కేటాయించడం ద్వారా బుజ్జగించారు. ఇదేవిధంగా బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో కూడా నీలం సంజీవరెడ్డిని ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఆ తర్వాత 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలిగా ఉపముఖ్యమంత్రి అయ్యారు. 1972లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి. నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామి రెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాధరావు, 1992లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు కోనేరు రంగారావు, 2011లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో దామోదర రాజ నరసింహాలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.



ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత 2014లో తెలుగు దేశంపార్టీ తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కాపుసామాజిక వర్గానికి చెందిన చింతకాయల చిన రాజప్ప, బిసి సామాజిక వర్గానికి చెందిన కె.ఇ. కృష్ణమూర్తిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలో తొలి దఫాగా కాపువర్గం నుంచి ఆళ్లనానీ, ఎస్‌సి సామాజిక వర్గం నుంచి కె. నారాయణస్వామి, మైనారిటీల నుంచి అంజాద్ భాషా, బిసి సామాజిక వర్గం నుంచి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎస్సీసామాజిక వర్గం పి.పుష్ప శ్రీవాణిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. రెండున్నర సంవత్సరాల తర్వాత అంటే 2022,ఏప్రిల్‌లో జరిగిన మంత్రివర్గమార్పులలో మైనారిటీల నుంచి అంజాద్ భాషా, కాపు సామాజిక వర్గం నుంచి కొట్టు సత్యనారాయణ, బిసి సామాజిక వర్గం నుంచి బుడి ముత్యాల నాయుడు, ఎస్సీ సామాజికవర్గం నుంచి నారాయణస్వామి, గిరిజన సామాజిక వర్గం నుంచి రాజన్న దొరలు ఉపముఖ్యమంత్రులుగా నియమితులయ్యారు. ఒక విధంగా చెప్పాలంటే వీరందరూ ఆయాసామాజిక వర్గాలను సంతృప్తి పర్చడం కోసం ఆయా సామాజిక వర్గాల నుంచి ఉపముఖ్యమంత్రులను నియమించారని చెప్పక తప్పదు. వాస్తవానికి పైన తెలిపిన వివరాలను బట్టి కాపు సామాజిక వర్గం నుంచి పవన్ కళ్యాన్ కంటే ముందే ఉప ముఖ్యమంత్రి అయిన నాయకులు ఉన్నారు. కానీ కేవలం పవన్ కళ్యాన్‌ను మాత్రమే పదవికి తగినట్టుగా ఎంపిక చేశారని చెప్పవచ్చు. సహజంగా సభకు స్పీకర్ హాజరుకాని పక్షంలో డిప్యూటీ స్పీకర్ సభను నిర్వహిస్తారు. కానీ ఆచరణలో ముఖ్యమంత్రి సెలవులో ఉంటే ఉపముఖ్యమంత్రులు ఇన్‌ఛార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలునిర్వహించిన ఉదాహరణలు లేవు. కాకపోతే ఇతర మంత్రులు మాదిరిగానే ఉప ముఖ్యమంత్రికూడా ఏదో ఒకశాఖకు బాధ్యులుగా ఉంటారు. అయితే ప్రస్తుం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాన్ పంచాయతీరాజ్, అటవీ పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను నిర్వహిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఇన్ని శాఖలు నిర్వహించడం కూడా విశేషమని చెప్పాలి. అయితే ఇక్కడ తెలంగాణ రాష్ట్రానికి చెందిన విషయం ప్రస్తావించాలి. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీవిజయం సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి పదవి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటుగా భట్టి విక్రమార్క కూడా పోటీ పడ్డారు. పాత సంప్రదాయం ప్రకారం కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం భట్టి విక్రమార్కకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి సంతృప్తి పర్చింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేషజానికి వెళ్లకుండాఉప ముఖ్యమంత్రికి పరిపాలనలో సముచితస్థానం కల్పించారు. సహజంగా సమాచారశాఖ వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి విడుదల చేసే వాల్‌పోస్టర్లలో ఆయా శాఖల మంత్రుల ఫొటోలను కింద భాగంలోవేసి ముఖ్యమంత్రి ఫొటో పెద్దగాపై భాగంలో ముద్రిస్తారు. కానీ తెలంగాణలోప్రస్తుతం ప్రతిప్రభుత్వ వాల్‌పోస్టర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోతో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోకూడా ముద్రిస్తున్నారు. చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిలను గురుశిష్యులుగా చెబుతారు. గురుశిష్యులిరువురు ఉపముఖ్యమంత్రిపదవి ఆరో వేలువంటిది కాదనే రీతిలోనూతన సంప్రదాయానికి నాంది పలకడం అభినందించదగిన విషయం. •

june27MN 5 PG -GNT.qxd:june27MN 5 PG -GNT.qxd 01/01/01 8:45 AM Page 1



## మాచర్ల మాజీ ఎమ్మెల్యే 'పిన్నెల్లి' అరెస్టు

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి ఆయనపై కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా పోలింగ్ రోజున ఈవిఎంల ధ్వంసం కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు. దీంతో పాటు బెదిరింపు, దౌర్జన్యం కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. గత నెల 13వతేదీ నుండి ఆయన కోర్టు ఇచ్చిన బెయిల్‌తో బయట ఉన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజూ ఎస్పీ కార్యాలయంలో ఆయన సంతకం చేసి వస్తున్నారు. అదే విధంగా మాచర్ల నియోజకవర్గానికి సైతం దూరంగా ఉంటున్నారు. పోలీస్ ఆంక్షలతో నరసరావుపేటలోని మాజీమంత్రి



అనీల్‌కుమార్ యాదవ్ ఇంట్లో నివాసం ఉంటున్నారు. బుధవారం హైకోర్టు ఆయనను కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌లను డిస్‌మిస్ చేసింది. ముందస్తు బెయిల్‌కు కోర్టు నిరాకరించింది. దీంతో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ అనివార్యంగా మారింది. హైకోర్టు తీర్పుతో పల్నాడు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆయన ఉంటున్న నివాసం వద్దకు వెళ్ళి వారు అదుపులోకి తీసుకునేందుకు బలగాలను మోహరించారు. కోర్టు తీర్పును ఆయనకు వివరించి విచారణకు



సహకరించాలని పోలీసులు ఈ సందర్భంగా కోరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులతో పాటు ఎస్పీ కార్యాలయానికి వెళ్ళారు. ఎస్పీ కార్యాలయం వద్ద సైతం గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ సమాచారంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ కార్యాలయం వద్ద బారికెడ్లు, ఇనుప ముళ్ళకంచెలు ఏర్పాటు చేశారు. హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఆయనను విచారణ అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### శాశ్వత మంచినీటి పథకాన్ని పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే జీవి

వినుకొండ,జూన్26,ప్రభాతవార్త: పట్టణ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణానికి తాగునీరు సరఫరా జరిగే సింగర చెరువును మునిస్పల్ అధికారులతో ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ చెరువులో ఉన్న నీరు నెల రోజులకు



సరిపడే విధంగా ఉన్నాయని సాగర్ కుడి కాలువ ద్వారా నీరు విడుదల చేసి చెరువులను నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును చరవాణి ద్వారా కోరినట్లు ఆ మేరకు నీరు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఫిల్టర్ బెడ్‌లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ వంటి కారణాల వల్ల కలుషిత నీరు సరఫరా అవుతున్నట్లు గుర్తించామని ఆ మేరకు ఒక్క రోజు వ్యవధిలో ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, లీకేజీలకు మరమ్మత్తులు చేసి పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు ఆదేశించినట్లు చెప్పారు. శాశ్విత తాగునీటి పథకానికి రూ. 161 కోట్లు విడుదల చేస్తే గత వైకాపా పాలనలో పథకం పూర్తి చేయడానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా కక్షపూరిత నిర్ణయాల వల్ల పథకం పూర్తి కాలేదన్నారు. తమ హయాంలో ఈ పథకం పూర్తి చేసి సమస్యకు శాశ్విత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. తెదేపా,జనసేన నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్**

తెనాలి,జూన్ 26,ప్రభాతవార్త : విద్యార్థి దశ విలువలతో కూడినదని, ఉన్నతమైన లక్ష్యాలతో గమ్యం చేరుకునే జీవితంలో ఉన్నతంగా ఎదగాల్సిన విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని ఎన్.ఆర్.కె., కె.ఎస్.ఆర్.గుప్తా డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెనాలి మండల




న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి బి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు నిర్వహించిన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండి చెడు స్నేహాల పట్ల ఆకర్షితులు కాకుండా విద్యపై దృష్టి సారించి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. సమాజం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా చట్టాలపై అవగాహన కలిగి సరైన మార్గంలో నడవాలని కోరారు. విద్యార్థి దశ అత్యంత కీలకమని ఈ దశలో మాదక ద్రవ్యాల వినియోగానికి అలవాటు పడినట్లైతే జీవనం అంధకారం అవుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా రెండు నేరమేనన్నారు. గంజాయి, నల్లమందు వినియోగించే వారిలో ఎక్కువ మంది విద్యార్థులు యువత ఉండటం ఆందోళన కరమన్నారు. తల్లిదండ్రులు బిడ్డలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ విజయకృష్ణ, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, యర్రంశెట్టి అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

గుంటూరు కల్చరల్,జూన్ 26,ప్రభాతవార్త : స్థానిక కృష్ణనగర్ లోని శ్రీగోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో నవదశ(19వ) వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపుగా బుధవారం ఉదయం నిత్యపూజలు సుదర్శన,మూలమంత్ర హోమం మహాపూర్ణాహుతి,వసంతోత్సవం,చక్రస్నానం,అవభృధం,తిరుప్పావడసేవ అత్యంత భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ రుత్వికులు నిర్వహించారు.అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం ధ్వజావరోహణం,ద్వాదశ ప్రదక్షిణలు,ఉంజల్‌సేవ,తీర్థ ప్రసాద వితరణ తో బ్రహ్మోత్సవాలు ముగిసాయి.

# గుంటూరు వార్త



## సమష్టి సహకారంతో జిల్లా ప్రగతికి కృషి

### నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి

అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధిం ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రామలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రజాప్రతినిధులు,. అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషిచేస్తానని జిల్లా నూతన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు.





బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి అధికార బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేదపండితులు, కుటుంబ సభ్యులు ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టన్ నాగలక్ష్మి



కలెక్టర్ నాగలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జెసి రాజకుమారి




మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్రప్రభుత్వానికి, సిఎం నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు అని అన్నారు. గతంలో నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసి మరలా జిల్లాకు కలెక్టర్‌గా రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. రాజధాని పరిధిలో జిల్లాలో పనిచేయటం చాలా గర్వంగా ఉందన్నారు, బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, సంయుక్త కలెక్టర్‌న జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి పెది రోజా, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### 'ఏటా 15శాతం ఆస్తిపన్ను పెంపు వెంటనే నిలిపివేయండి'

గుంటూరు కల్చరల్,జూన్ 26,ప్రభాతవార్త : గత మూడేళ్ళనుండి ఏటా 15శాతం ఆస్తిపన్ను పెంచుతూ నివాస,నివాసేతర గృహ యజమానులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసి తమ నిరసన తెలియజేశామని కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఆ పెంపుదలను నిలిపివేయాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన హౌస్ ఓనర్స్ సమావేశం లో వక్తలు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వానికి సహకరిదాం,గుంటూరు నగరాభివృద్ధికి తోడ్పడదాం అంటూ స్థానిక సంస్థ కార్యాలయంలో నివాస,నివాసేతర గృహయజమానుల సమావేశం జరిగింది.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆస్తిపన్ను భారీ పెంపు,చెత్తపన్ను వసూలు,విద్యుత్‌చార్జీల భారం తదితరాలపై ఎప్పటినుండో ఆగ్రహంతో ఉన్న గృహయజమానులు తమ ఆగ్రహాన్ని ఓటుద్వారా తెలియజేశారని కొత్తప్రభుత్వం ప్రజాభిప్రాయాల కనుగుణంగా నడుచుకోవాలన్నారు.నగరాభివృద్ధికి ఎంపి,ఎమ్మెల్యేలు చేస్తున్న కృషికి సహకరిస్తామన్నారు.సిటీ హౌస్‌ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఇప్పటికీ గతంలో చెల్లించే దానికన్నా 65శాతం ఆస్తిపన్ను పెరిగిందని,రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఆస్తిపన్ను పెంచే అస్తవ్యస్త విధానాన్ని రద్దుచేయాలని,రోడ్లు,మంచినీళ్ళు,డ్రైనేజీ లాంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇష్టారాజ్యంగా ఆస్తిపన్ను పెంచిన గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యజమానులు కసిగా ఓటు వేశారన్నారు.సమావేశంలో న్యాయవాది అవధానుల హరి,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

### శివపార్వతుల కళ్యాణం విశేష అన్నసమారాధన

గుంటూరు కల్చరల్,జూన్ 26,ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డి నగర్ శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఎంకెఆర్ అయ్యప్పస్వామి ఫౌండేషన్,మరియు ఆలయ



కమిటీ చైర్మన్ మెట్టుకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపుగా బుధవారం ఉదయం శ్రీ విఘ్నేశ్వరునికి,అయ్యప్పస్వామికి విశేష అభిషేకార్చనలు జరిగాయి.అనంతరం శాంతిహోమం మహాపూర్ణాహుతి,శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.సాయంత్రం అయ్యప్ప స్వామికి నగరోత్సవం నిర్వహించారు.

## కేంద్ర మంత్రి పెమ్మసాని సమీక్షకు నివేదికలతో సిద్ధంగా ఉండాలి

### వైద్యఆరోగ్య, వ్యవసాయాధికారుల సమీక్షలో కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రగ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్‌శ్శాఖ సహాయ యంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిపై,. జిల్లాలో వ్యవసాయంపై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కు వీలుగా నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఆసుపత్రిలో అభివృద్ధి పనులు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అవసరమైన సామగ్రి, ఆరోగ్యశ్రీ నిధులు, ఎన్నారైలు అందిస్తున్న సహాయక సహకారాల వివరాలను అందించాలన్నారు. అదేవిధంగా ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని కలెక్టరేట్‌లో జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులపై



బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , జిజిహెచ్ వైద్యులతో, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి సంబందించిన వివరాలనుజిల్లా వ్యవసాయానికి సంబందించిన వివరాలను అధికారులు కలెక్టర్‌కు సంక్షిప్తంగా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారన్నారు. జిజిహెచ్‌లో ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ విభాగాలు, వైద్య సేవలు, ఇన్‌ఫ్రాట్రక్చర్ తదితర అంశాల ప్రాథమిక వివరాలను వ్యవసాయశ్శాక అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాలో సాగుచేస్తున్న పంటల వివరాలు , ప్రస్తుత వ్యవసాయ సీజన్ సన్నద్ధత ఏర్పాట్లు, విత్తనాలు, ఎరువుల లభ్యత, సాగునీరు తదితర అంశాలపై నివేదిక సిద్ధం చేఆయలని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, జిఎంసి ప్రిన్సిపల్ టిటికె రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ విజయకుమారి, ఎపిఎండిసి ఈఈ శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జెపి వెంకటేశ్వర్లు, ఎపిఎంఐపి వజ్రశ్రీ, సిపిఒ శేషశ్రీ, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్టు రఘురామిరెడ్డి,ఏడిఆర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### శ్రీ రాజా తాతయ్యకు ఘన సత్కారం

గుంటూరు కల్చరల్,జూన్ 26,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై జైభవాని నాట్యమండలి పూర్వ అధ్యక్షులు బి.వి.రావు 18వ వర్ధంతి సందర్భంగా బుధవారం సాయంత్రం బి.వి.రావు కళాసేవా పురస్కార సభ జరిగింది.సభాధ్యక్షులు ఎం.వి.ఎల్ నరసింహారావు, ముఖ్యఅతిధులుగా అధ్యక్షులు శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం సీహెచ్ మస్తానయ్య,శ్రీజైభవాని నాట్యమండలి అధ్యక్షులు అయితీ వాసుదేవశర్మ,ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు పిన్నమనేని పాములయ్య,సీనియర్ నటులు,వ్యాఖ్యాత ఎ.వి.శివయ్య,ఆర్కిటెక్ బి.శ్రీనివాస్ పాల్గొని సత్కార గ్రహీతలు సీనియర్ నటులు,రచయిత రాజా తాతయ్య,పాలకొల్లు,రంగస్థల నటి కె.సరిత,రంగస్థల నటి ఎస్.మాధవి,హైదరాబాద్ లను బి.వి.రావ్ మెమోరియల్ థియేటర్స్ ఘనంగా సత్కరించారు.అనంతరం ది అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్,చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో అమెచ్యూర్స్ యూనిట్ రచించిన,షేక్ షఫ్ దర్శకత్వంలో ఎడనున్నాడో-ఎక్కడున్నాడో హాస్యనాటిక ప్రదర్శించి ప్రేక్షకలును ఆకట్టుకున్నారు.

june27MN 6 PG -GNTffffffffff.qxd:june27MN 6 PG -GNTffffffffff.qxd 01/01/01 7:33 AM Page 1



## కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత హత్య

చిలకలూరిపేట,జూన్26,ప్రభాతవార్త: కుటుంబ కలహాల నేపద్యంలో మేడా సాయి భవాని(20) అను వివాహిత హత్యకు గురైన సంఘటన మండలంలోని కమ్మవారిపాలెం వెళ్లు దారిలో పోతవరం చెరువు వద్ద చోటు చేసుకుంది. హతురాలి సోదరి మేడా స్వాతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న



రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల మేరకు పిర్యాది అయిన మేడా స్వాతి తల్లిదండ్రులైన కోటేశ్వరరావు, సారికలకు ముగ్గురు అమ్మాయిలు సంతానం. వారిలో రెండవ కుమార్తె అయిన మేడా సాయి భవాని (20) షుమారు 5 సంవత్సరములు క్రితం నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన పృధ్విని వివాహం చేసుకుంది. అయితే ఒక సంవత్సర కాలంనుండి వారికి మనస్పర్దలు వచ్చి విడిగా ఉంటున్నారు. షుమారు 8నెలల క్రితం ఆమెకు గతంలో పరిచయస్తుడిగా ఉన్న కనపర్తి సురేష్ ఆమెను వివాహం చేసుకున్నారు. షుమారు నెల రోజులనుండి మృతురాలైన సాయి భవాని తన మొదటి భర్త పృధ్వితో మాట్లాడుతూ, కలుస్తూ ఉన్నదన్న అనుమానంతో ఈనెల 25వ తేది మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి వద్ద కనపర్తి సురేష్ పెద్దగా గొడవపడటం జరిగింది. మృతురాలి సోదరి స్వాతి, మృతురాలి తాత గొడవ గురించి సురేష్‌ను ప్రశ్నించడం జరిగింది. సురేష్ హడావుడిగా మేడా సాయిభవానిని బండిపై ఎక్కించుకొని మాట్లాడాలిరా అని చెప్పి మంచినీళ్లు చెరువుమీదుగా కమ్మవారిపాలెం వెళ్లు దారిలో పోతవరం గ్రామ పోలాల్లోకి తీసుకొని వెళ్లి చేతితో మెడ గట్టిగా అదిమి ఊపిరాడకుండ చేసి సాయి భవానీని చంపడం జరిగింది. సదరు విషయం గురించి మృతురాలి అక్క అయిన మేడా స్వాతి పిర్యాదు ఇవ్వడం జరిగింది. పిర్యాదుపై చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేయుట జరిగింది. సదరు కేసును అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ సిహెచ్ చలపతి దర్యాప్తులో బాగంగా చిలకలూరిపేట రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి మరియు రూరల్ ఎస్ఐలు ముద్దాయి ఆచూకి కోసం వెతుకుతున్నట్లు సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పై అవగాహన

యడ్లపాడు, జూన్ 26, ప్రభాతవార్త : మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం నాగేశ్వరరావు పర్యవేక్షణలో కళాశాల జాతీయ సేవ సమితి అధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు దుర్వినియాగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం



2024పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్దులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విపులంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో అయన ప్రసంగిస్తూ విద్యార్దులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా వ్యక్తిగత , కుటుంబ, సమాజ పురోగతి ఉంటుందని సూచించారు. తదుపరి కళాశాల సెక్రటరి మిట్టపల్లి కిశోర్ విచ్చేసి ప్రసంగింస్తూ విద్యార్థినీ, విద్యార్దులు మరియు ప్రజలకు మాదక ద్రవ్యాలు ఎంత నష్టం చేకూరుస్తాయో వివరించారు. అనంతరం కళాశాల విద్యార్దిని, విద్యార్దులు, ఎన్ఎస్ఎస్ బృంధం మరియు వివిధ విభాగాధి పతులు కలసి మాదక ద్రవ్యాలు వాటి దుష్పలితాలు ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి యం సజన్ కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్ధీ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న 'కూటమి' నాయకులు

యడ్లపాడు, జూన్ 26, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని శ్రీ కాటి అంకమ్మతల్లి దేవాలయంలో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా కూటమి నేతలు అమ్మవారికి బుధవారం



516 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్ర రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు వేగేశ్న అంజిరాజు, కస్తూరి వెంకటేశ్వర్లు, దాట్ల వెంకటేశ్వరరాజు, తెదేపా నేతలు నాతాని ఉమామహేశ్వరరావు, పోపూరి వెంకటరత్తయ్య, పారా హరిబాబు, నక్కా పోతురాజు, అలయ కమిటీ సభ్యులు దేరంగులు హనుమంతరావు, శ్రీను, వెంకట్రావు, సింగరకొండ పాల్గొన్నారు.

## విత్తనాల షాపుల్లో విజిలెన్స్ దాడులు

యడ్లపాడు, జూన్ 26, ప్రభాతవార్త : యడ్లపాడు, నాదెండ్ల మండలాలలోని సీడ్స్ షాపులలో వ్యవసాయ శాఖ వారి అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముచున్నట్లు గుంటూరు విజిలెన్స్ ఎన్ఫోర్సుమెంట్ అధికారులకు రాబడిన సమాచారంతో అంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి అదేశముల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సుమెంట్ అధికారి కె ఈశ్వరరావు పర్యవేక్షణలో అధికారులు బుధవారం దాడులు నిర్వహించటం జరిగింది. యడ్లపాడు



గ్రామంలోని శ్రీ సాయినాథ సీడ్స్ షాపులో సోర్సు సర్టిఫికేట్ లేకుండా హైబ్రిడ్ విత్తనాలు అమ్ముట సీడ్ కంట్రోల్ అర్డర్, 1983ప్రకారం నేరం కావున 4,31,703రూపాయల విలువ కలిగిన హైబ్రిడ్ మిరప విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేయటం జరిగిందన్నారు. అదేవిధం గా నాదెండ్లలోని శ్రీ హర్ష సీడ్స్ షాపులో సోర్సు సర్టిఫికేట్ లేకుండా హైబ్రిడ్ మిరప విత్తనాలు అమ్ముట సీడ్ కంట్రోల్ అర్డర్ 1983 ప్రకారం నేరంకావున 47250రూపాయల విలువ గల హైబ్రిడ్ మిరప విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేయటం జరిగిందన్నారు. పై తనిఖీలలో మొత్తం 4,78,953 రూపాయల విలువ గల 5కేజీల మిరప విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేయటమైందన్నారు. తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వ్యవసాయ అధికారి కె రమణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామచంద్రయ్య, స్దానిక వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

సత్తెనపల్లి, జూన్ 26 ప్రభాతవార్త : ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సెబ్ సత్తెనపల్లి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలో అవగాహన,



ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.గురునాధ్‌బాబు విచ్చేసి మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలకు, గుంజాయికి దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్ధాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరం అవుతున్నాయన్నారు. యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు, స్వచ్ఛంధ సంస్ధలు ముందుకువచ్చి గంజాయి, మత్తు పదార్ధాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ, పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం.సంధ్యారాణి, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, టీచర్ మస్తాన్, ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా కన్నా నాగరాజు జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, జూన్ 26 ప్రభాతవార్త : పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు నగర మాజీ



మేయర్ కన్నా నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విలేకర్ల కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న లలిత్ ఫర్నీచర్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కన్నా నాగరాజు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని నిరుపేద రోగులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మద్ది వెంకటేశ్వరరావు, దేవరపల్లి కాశీ, నోముల వెంకటరమణ, సూరే ప్రసాద్, అనుమాలశెట్టి వెంకటేశ్వర్లు, జవ్వాజి రామమోహన్‌రావు, బచ్చు కొండలు, పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, దేవతి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించాలి : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు. బుధవారం ఆర్టీసీ డిపోలో రెండు హైటెక్ బస్సులను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



డాక్టర్ అరవింద్‌బాబుకు ఆర్టీసీ అధికారులు, యూనియన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవస్థలను పట్టించుకోలేదన్నారు. డొక్కు బస్సులనే వినియోగించారన్నారు. ఆర్టీసీ టిక్కెట్ ఛార్జీలను సైతం పెంచారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కాలుష్య రహితమైన ఎలక్ట్రికల్ బస్సుల వినియోగానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, దేశిరెడ్డి చిన్నపరెడ్డి, రాయన్న, ఆర్టీసీ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన...**

పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డితో కలిసి పర్యటించారు. ట్రాఫిక్ నియంత్రణ, మున్సిపల్ కాంప్లెక్స్‌ల వద్ద సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలను వదిలివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెబిఆర్ కాంప్లెక్స్‌లో సదుపాయాలు పరిశీలించారు. నిర్వహణపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'సచివాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్లలో అరవింద్‌బాబు ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని బరంపేట వార్డు సచివాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం వరకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిని విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా



ఉండాల్సిన సచివాలయం సిబ్బంది విధుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజూ సిబ్బంది గైర్హాజరవ్వడంపై ఆయన ప్రశ్నించారు. ఇటువంటి సచివాలయ సిబ్బందిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఇచ్చారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది పనితీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వపాలన మారిందని, అధికారులు పాత ధోరణి విడిచిపెట్టాలన్నారు. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. అధికారులు తీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వారికి సూచించారు.

## పట్టణంలో యాంటీ డ్రగ్ ర్యాలీ

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : పట్టణంలో యాంటిడ్రగ్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎక్సైజ్, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పోలీస్ అధికారులు ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. పల్నాడు బస్టాండ్ నుండి మల్లమ్మసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటుపడితే జీవితాలు




అంధకారం అవుతాయన్నారు. తెలిసి తెలియని వయస్సులో మాదక ద్రవ్యాలకు అలవాటు కావద్దన్నారు. ఎన్ఇసి కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ షేక్.ఖాజా మొహిద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నయనతార, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడారు. మాదకద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను వివరించారు. ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం – అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ మాట్లాడారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో జీవితాలు సర్వనాశనం అవుతాయన్నారు. సమాజానికి డ్రగ్స్‌తో పెను ప్రమాదం ఉంటుందని వారు తెలియజేశారు. ఎంఏఎం కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రవల్లిక, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ రామారావు, డాక్టర్ కందుల వీరబ్రహ్మ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థలి ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ విజయ్‌కుమార్‌కు సత్కారం

నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : నరసరావుపేట రంగస్థలి ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ కపలవాయి విజయ్‌కుమార్‌ను బుధవారం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. గౌరవాధ్యక్షులు కిలారు



వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి నల్లపాటి బోసు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాలువాతో ఆయనను సత్కరించి వారు అభినందించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత కపలవాయి విజయ్‌కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట రంగస్థలికి పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. అటువంటి రంగస్థలి కార్యక్రమాలు గత ఐదేళ్ళుగా పూర్తిగా కుంటుపడ్డాయన్నారు. రంగస్థలి కార్యక్రమాల నిర్వహణకు గత ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఎంత మాత్రం సహకారం అందించలేదన్నారు. రంగస్థలి కళాకారులకు దశాబ్దాలుగా సేవలందిస్తుందన్నారు. ప్రస్తుతం ఏర్పడిన నూతన ప్రభుత్వం రంగస్థలి కార్యక్రమాల నిర్వహణతో పాటు కళాకారులు, కలలకు ప్రోత్సాహం అందిస్తుందని నరసరావుపేట పేరు ప్రతిష్ఠలను మరింత పెంచేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా రంగస్థలి ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ కపలవాయి విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ నాయకత్వంలో రూపురేఖలు మారనున్న పాఠశాలలు :ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్26,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో మౌళిక వసతుల కల్పన,వాటి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో త్వరలోనే పాఠశాలల రూపురేఖలన్నీ మారబోతున్నాయని ప్రత్తిపాటి అన్నారు. సైకో జగన్ పాలనలో పూర్తిగా చిన్నాభిన్నమైన ఈ రంగాన్ని పునాదులనుంచి సరిచేయాల్సిన అవసరం ఉందన్నదే అందరి అభిమతంగా తెలిపారు. బుధవారం మండలంలోని మురికిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అదేవిధంగా నాదెండ్ల మండలం గణపవరంలోని శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్దులకు విద్యాకిట్లు పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని



ఆయన చేతులమీదుగా విద్యాకిట్లు విద్యార్దులకు పంపిణీ చేశారు. స్టూడెంట్ కిట్ పేరుతో బ్యాగ్‌లు,పుస్తకాలు, బూట్లు, టై బెల్ట్, తదితర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యాభోదన, మౌళిక వసతులను విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలి ప్రభుత్వ కార్యక్రమం ఇదేనని, విద్యార్దులకు సంబందించిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ రాష్ట్రం, దేశానికైనా విద్యార్దులే భవిష్యత్ అని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో



విద్యార్దులకు ఉన్నతమై భవిష్యత్ ఏర్పడే అవకాశం ఉందన్నారు. దేశవిదేశాలలో ఉన్నత స్దానాల్లో రాణిస్తున్న తెలుగువారే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అన్నారు. విద్యార్దులకు మంచి విద్యను అందిస్తే ఏ స్దాయికైనా ఎదిగే దానికి అవకాశం ఉందని, అందుకనే విద్యార్దులకు స్టూడెంట్ కిట్ పేరుతో విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తున్నామని చెప్పారు. విద్యాకిట్లుపై జగన్ ఫోటో ఉన్నా సమయానికి అందివ్వాలనే ఉద్దేశంతో పంపిణీ చేయమని చంద్రబాబు ఆదేశాలు ఇవ్వడం ద్వారా తన గొప్పమనసును చాటుకున్నారన్నారు. ఇదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఫోటోల పిచ్చి తప్ప పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించలేదన్నారు. విద్యార్దులంతా తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకుంటూ కసి, పట్టుదలతో చదివి కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఈ దేశంలో ఎలాంటి అత్యున్నత స్దానానికి చేరుకోవాలన్నా విద్య ద్వారా సాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పేదవాడు రాష్ట్రపతి, ప్రధాని అయిన సందర్భాలే అందుకు తార్కాణమని ప్రత్తిపాటి తెలిపారు. వీటన్నింటిపై సమగ్ర విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం రాష్ట్రం కష్టాలను తన భుజస్కందాలపై వేసుకున్నారని, గాడి తప్పిన పాలనను పట్టాలపైకి తీసుకువచ్చే భాద్యతను తీసుకున్నారన్నారు. వీటన్నింటిపై ప్రజలు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్లాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్దిని, విద్యార్దులు ఎంత వృద్ధి చెందితే దేశం, రాష్ట్రాభివృద్ధి అంతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రప్రభుత్వం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు తీసుకొచ్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని, గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని ప్రత్తిపాటి సూచించారు.

## టిడిపి నేతకు ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట, జూన్ 26, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామంలో గల టిడిపి నాయకుడు బొప్పూడి సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి బుధవారం గ్రామంలోని సాంబశివరావు ఇంటికి వెళ్లి



ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

చిలకలూరిపేట, జూన్ 26, ప్రభాతవార్త: రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి అఖండ విజయం సాధించాలని ఎన్నికలకు ముందు టిడిపి నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జి జంగా వినాయకరావు, పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖుమీర్, బెజ్జం రవి,



కుప్పాల అనంతయ్య, శేఖర్‌లు కొండపాటూరు పోలేరమ్మ తల్లికి మొక్కుకున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిడిపి విజయం సాధించడంతో బుధవారం పెదనందిపాడు మండలంలో గల కొండపాటూరు పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కుతీర్చుకున్నారు.

## మున్సిపల్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట,జూన్26,ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికులు సమైక్యంగా ఉండాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ




సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యకుడిగా ఎన్నికైన వేల్పుల అంజయ్యను, సభ్యులుగా పాడవల్లి దేవవసహాయం, యాకసిరి నారాయణ, ఆవుల పోతురాజు, వేముల శివయ్య, బెల్లంకొండ గంగాధర్‌లను ఆమె అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్మికలు సమస్యలు పరిష్కరించాలని గతంనుంచి తాము ఎన్నో పోరాటాలు చేశామని, పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మరమ్మత్తుకు గురైన పుష్‌కాట్ల స్దానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఫలితం లేకపోయిందని, కార్మికుల ఐక్యపోరాటల వల్లే సమస్యలు పరిష్కారాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, ఎపి మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట,జూన్26,ప్రభాతవార్త: గణపవరం సెక్షన్‌లోని నూతన లైన్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటలనుంచి మద్యాహ్నం 1.30 నిమిషాల వరకు ఎస్‌బిఐ బ్యాంక్ రోడ్డు, సాయిబాబా టెంపుల్ రోడ్డు, చిలకలూరిపేట డొంక రోడ్డు, తిరుమల రైస్ మిల్ రోడ్డు, మరియు లక్ష్మి రైస్ ఇండస్ట్రీస్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ లక్కిరెడ్డి



నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని నియమించారు. కాగా ఈ నియామకానికి సంబంధించి అధికారికంగానూ, టెక్నికల్‌గా నిబంధనల మేరకు కమిటీ ఎన్నిక కావాల్సి ఉంది. రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఇందుకు సంబంధించిన ప్రకటన చేశారు. నూతనంగా అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకమైనటువంటి పల్నాడు జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా తనకు అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంచి పేరును, ప్రతిష్ఠతను పెంపొందించడంతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని డాక్టర్ లక్కిరెడ్డి తెలియజేశారు.

june27MN 7 PG - GNT.qxd:june27MN 7 PG - GNT.qxd 01/01/01 8:21 AM Page 1



# వైకాపా అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు: వేగేశన

## బాపట్ల వైసిపి కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ

బాపట్ల,జూన్26,ప్రభాతవార్త:బాపట్ల పట్టణంలో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న జిల్లా వైకాపా పార్టీ కార్యాలయం నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్లలోని టీచర్స్ కాలనీలో నిర్మిస్తున్న వైసిపి పార్టీ జిల్లా కార్యాలయాన్ని బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి లేక అధ్వాన స్థితిలో ఉంటే ప్రభుత్వ సొమ్ముతో పార్టీ కార్యాలయాలను ఆకాశహర్మ్యాలుగా నిర్మించారన్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో వైసిపి కార్యాలయాల అనధికారిక నిర్మాణాల



విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను అడ్డం పెట్టుకుని జిల్లా పార్టీ కార్యాలయాలకు స్థలాలలో సం ఎకరం,రెండు ఎకరాల స్థలాలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి కార్యాలయాలకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని ప్రకాశం జిల్లా మినహా రాష్ట్రంలో ఎక్కడా వీటి నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. కొన్ని జిల్లాలో భవన నిర్మాణాల కోసం అనుమతులు కోరారని కాని వాటికి అనుమతులు రాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో చిన్న గృహం నిర్మించిన,నిర్మాణ పనులకు తప్పనిసరిగా అనుమతులు మంజూరు పొందాలని అనుమతులు లేకుండా నిర్మిస్తే వాటిపై చర్యలు తీసుకునే అధికారం సంబంధిత శాఖ అధికారులకు ఉందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అధికారం ఉందని అడ్డదిడ్డంగా అనుమతులు లేకుండా భవనాలను నిర్మించారన్నారు. బాపట్లలో ఆర్టీసీ డిపోకు చెందిన భూమిలో వైసిపి కార్యాలయం భూమి పూజ చేసే సమయంలో ఆర్టీసీ అధికారులు అడ్డుకొని వైసిపి శ్రేణులపై పోలీసు స్టేషన్‌లోఫిర్యాదు చేసినసందర్భంలో భూమి వైసిపి కార్యాలయానికి సంభందించిందని తమ పైనే ఫిర్యాదు చేస్తారా అని అప్పటి ఆర్టీసీ డిఎంను బదిలీ చేసిన సంగతి అందరికి తెలుసునన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టినభవనాలను కూలగొట్టడం లేదా వాటిని ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వాలనేది త్వరలో తెలుస్తుందన్నారు. వైసిపి అక్రమ నిర్మాణ పనులకు సంబందించి మున్సిపల్ కార్యాలయం నుంచి నోటీసులు కూడా ఇచ్చారన్నారు.న్యాయ పరంగా ముందుకువెళ్లి ఏ చేయాలో లోచన చేస్తామన్నారు. వైసిపి అక్రమ నిరామనాలపై తెలుగుదేశం పార్టీ మాట్లాడుతుంటే తేదేపా కేంద్ర కార్యాలయంకు అనుమతులులేవని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఈకార్యక్రమంలో టీడీపా పార్టీ అధ్యక్షులు గొలపలశ్రీనివాసరావు,పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు,జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పొన్నూరు, జూన్ 26,ప్రభాతవార్త: పట్టణంలోని జీబీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు బుధవారం ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయనే ఉద్దేశంతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టింది. ఈ గొప్పతనాన్ని తనఖాతాలో వేసుకోవాలనుకొని ఆ ఘన కార్యానికి శ్రీకారం చుట్టింది. రోడ్డు విస్తరణకు ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ రోడ్డ విస్తరణ చేయాలనే ఉద్దేశంతో వేకువజామునే ప్రొక్లెయిన్లను తీసుకొచ్చి రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు ఆక్రమణలపై అధికారులు వారి ఇష్టం వచ్చినట్లు రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను కూలగొట్టారు. అప్పట్లో మునిసిపల్, పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. విస్తరణలో స్థలాలు, భవనాలు కోల్పోతున్నవారికి నష్టపరిహారం, టిడీఆర్ బాండ్లు ఇస్తామని నమ్మబలికి ఇప్పటికీ వారికి ఇవ్వలేదు. సుమారు ఎనిమిది నెలల క్రితం కూలదోసిన భవనాల మరమ్మతులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు విస్తరణలో భవన యజమానులు చాలా నష్టాన్ని చవిచూశారు. భవనాలు పడగొట్టాక రోడ్డ విస్తరణ చేసి తారు




రోడ్డు వేయాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఆ విషయాలను పట్టించుకోలేదు. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్ళే వాహనాలు లేపే దుమ్ము, ధూళితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాల వారు అనేక ఇబ్బందులు పడ్డారు. దుమ్ముతో ఇళ్లలో పేరుకుపోయింది. ఈ దుమ్ము, ధూళితో కొంత మంది అనారోగ్యం పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న వారు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి సమస్యను తెచ్చారు. స్పందించిన నరేంద్రకుమార్ తారు రోడ్డు నిర్మాణానికి తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు నిర్మాణ పనిని ప్రారంభించారు. సోమ, మంగళవారం నాటికి తారురోడ్డు నిర్మాణం పూర్తవుతుందని ఆర్అండ్‌బి అధికారులు చెప్పున్నారు. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.

# అభివృద్దే మా నినాదం: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, జూన్ 26,ప్రభాతవార్త: అభివృద్ధే మా నినాదమని, ప్రజలకు అవసరమైన మేర అభివృద్ధి చేసి చూపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధి ములుకుదురు శివారు మందురుపల్లి వెళ్లే పోస్టు వద్ద ఉన్న భద్రయ్య కాలువ మరమ్మత్తు పనులకు నరేంద్రకుమార్ బుధవారం భూమిపూజ చేశారు. రైతులకు సంబంధించిన పంటనీరు, మురుగునీరు పారేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఈ



కాలువకు మరమ్మత్తులు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల ప్రయోజనం కోసం వారికి అవసరమైన అన్నీ పనులు చేసేందుకు టిడిపి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పుకొంటూ కనీసం కాలువలను పూడిక కూడా తీయకుండా కాలం గడిపిందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే తాము ఈ కాలువ ఆధునీకరించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చిన ఇటికంపాడు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పొన్నూరు, జూన్ 26,ప్రభాతవార్త: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిడుబ్రోలు, మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు అవగాహనా సదస్సులను ఏర్పాటు చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌బ్యూరో స్టేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ సుకన్య మాట్లాడుతూ మాదక



ద్రవ్యాలను తీసుకోవడం కానీ, వాటిని విక్రయించడం, సరఫరా చేయడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలన్నారు. ఆ విధంగా ఎవరైనా చేసినట్లయితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అవగాహనా సదస్సులో భాగంగా విద్యార్థుల చేత మానవ హారం వేయించారు. సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సై, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# అధికారులు రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల,జూన్26,ప్రభాతవార్త: వ్యసాయ శాఖ అధికారులు నిత్యం నియోజకవర్గంలోని రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను రైతులకు అందించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ అందిస్తున్న పదకాలను అందించే దిశగా అధికారులు పనిచేయాల్సి ఉందన్నారు. రైతులకు అన్ని సదుపాయాలు సమకూర్చి పంటలు బాగా పండించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. రైతన్నలు లేనిదే దేశం అభివృద్ధి లేదన్న విషయాన్ని అదికారులు గ్రహించి రైతులకు మేలు చేకూర్చాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని విత్తనాలు అందుబాటులో ఉంచి మద్దతు ధరను



రైతులకు విత్తనాలు అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు స్పందించటం లేదని ఒక్కరైతు కూడా పిర్యాదు చేయకూడదన్నారు. ఏదైనా సమస్య ఉంటే విత్తనాల కొరత ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసి విత్తనాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా రైతులకు అన్ని సేవలు అందించాలన్నారు. కౌలు రైతులకు కార్డులు అందజేసే విదానంలో జాగ్రత్తలు తీసుకుని మంజూరు చేయాలని అదేశించారు.ప్రస్తుత పరిస్థితుల్లో కౌలు రైతులు లేనిదే వనయవసాయం చేసే వారు లేరన్నారు. కాని పంట నష్టం వచ్చిన సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,వారికి అదికారులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు.మండలాలలో వ్యవసాయ దారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని రైతు భరోసా కేంద్రాల ద్వారా అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఈ ప్రభుత్వంలో అవిధంగా జరిగితే ఏ ఒక్కరిని కూడా ఉపేక్షించేది లేదన్నారు. త్వరలోనే రైతు బజార్ కేంద్రాన్ని ప్రారంభం చేస్తామన్నారు.విది నిర్వహాణలో అధికారులకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబందిత శాక మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు లో తేదేపా ప్రభుత్వం పని చేసిన తాత్కాలిక ఉద్యోగులను తొలగించారని త్వరలో వారిని విదుల్లోకి తీసుకుంటామన్నారు. వర్షాకాలంలో అధికంగా వర్షాలు కురిసి పోలాలలో నిలుస్తున్న నీరు బయటకు వెళ్లేందుకు వీలు లేక పోలాల్లోనే నిలుస్తున్నాయని డ్రైనేజిలు అధ్వానంగా ఉండటంతో తూడి కాడ అడ్డుపడటంతో మురుగు నీరు బయటకి పోకుండా ఉంటుందని సమస్యనుపరిష్కరించాలని రైతులు ,అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన శాసన సభ్యులు వేగేశన త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు,జనసేన సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ,జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ,మార్కెటింగ్ యార్డు అదికారి రమేష్‌బాబు,వ్యవసాయశాఖ అదికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక అమ్మ వారి కొలుపులు

కర్లపాలెం,జూన్26,ప్రభాతవార్త: కర్లపాలెంలో వెలచిన పిట్లవారి ఇలవేల్పు శ్రీ రేణుక అమ్మవారి కొలుపులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి,తొలుత అమ్మ వారిని గుడిలో నుంచి మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకుని సూర్యలంక సముద్ర తీరంలో గ్రామ పెద్దలు కలిసి ప్రత్యేక



స్నానాలు చేసి పూజలు చేశారు. అనంతరం గ్రామంలో వీదుల వెంట ఊరేగింపు నిర్వహించారు. ఈ కొలుపులలో జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి,టిడిపి నాయకులు వసంతరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 'మత్తు పదార్థాలతో జీవితాలు సర్వనాశనం'

కర్లపాలెం,జూన్26,ప్రభాతవార్త: సమాజం నాశనం అవ్వడానికి మత్తు పదార్ధాలు ప్రధాన కారణం అని వాటికి అందరూ దూరంగా ఉండాలని రూరల్ సిఐ హాజరత్ బాబు వివరించారు.బుధవారం కర్లపాలెం సెంటర్‌లో యువతకు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి అనే నినాదంతో యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హాజరత్ బాబు మాట్లాడుతూ మందు,సారాయి,గంజాయి ,దూమపానం వంటి వాటికి ఎంత దూరంగా ఉంటే కుటుంబాలు అంత




బాగుంటాయన్నారు.అంతేకాకుండా ఆరోగ్యం కూడా మత్తు వనల చెడిపోయి పాడైపోతుందన్నారు. వీటికి దూరంగా ఉండి పిల్లలను చదివించడం,కుటుంబం గురించి ఎక్కువ అలోచించాలి అనాననరు. ఈ కార్యక్రమలో ఇన్చార్జీ ఎస్ఐ అనిల్‌కుమార్,అటో డ్రైవర్‌లు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భగళాముఖి అమ్మవారి హుండీల లెక్కింపు

పిట్టలవానిపాలెం,జూన్26,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి యున్న భగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ఈ నెల 27వ తేది ఉదయం 10 గంటలకు నిర్వహించటం జరుగుతుందని దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారి జి.నరసింహారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ లెక్కింపు కార్యక్రమం ఉపకమీషనర్ దేవాదాయ దర్మాదాయశాఖ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కారనయక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు రెవిన్యూ డిపార్ట్‌మెంట్,గ్రామ పంచాయితీ చందోలు ,పోలీసు డిపార్ట్‌మెంట్ శాఖల అదికారులు హాజరవుతారన్నారు. ఈ లెక్కింపు



కార్యక్రమం బ్రాంచ్ మేనేజర్ హెచ్‌డిఎఫ్‌సి పొన్నూరు సిబ్బంది కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు.

# పట్టణ సీఐగా వినోద్‌కుమార్ బాధ్యతల స్వీకారం

మంగళగిరి,జూన్ 26,ప్రభాతవార్త : మంగళగిరి పట్టణ పోలీస్టేషన్ నూతన సిఐగా వినోద్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో మంగళగిరి పట్టణ,రూరల్ పోలీస్టేషన్లతో పాటు తాడేపల్లి పోలీస్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు నిర్వర్తించి తమదైన శైలిలో ప్రజలతోపాటు ఉన్నతాధికారులు మన్ననలు పొందిన వినోద్‌కుమార్ ఇటీవల సిఐగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.శాంతిభద్రతలకు



విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.బాధ్యతలు స్వీకరించిన సిఐకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజం యువత వలనే సాధ్యం

బాపట్ల,జూన్26,ప్రభాతవార్త: దేశ భవిష్యత్ యువతపై అధారపడి ఉంటుందని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా చీరాల పట్టణంలోని ఆర్‌జెఎస్ కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో మాదక ద్రవ్యాల గురించి వివిధ కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులను,యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదక ద్రవ్యాల వినయోగం అనేది ప్రపంచ దేశాలకు తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. అందువలనే ప్రతి ఏడాది జూన్ 26వ తేదిని అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేఖ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. మాదకద్రవ్యాలకు






అకర్షితులవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది యువత,విద్యార్థులే ఉన్నారన్నారు. ఒక్కసారి మాదకద్రవ్యాలు సేవిస్తే ఏమికాదులే అనే అలోచన దోరణిలో ఉండి వాటిని అస్వాదించేందుకు మొదలయ్యే మాదకద్రవ్యాల వినియోగం తుదకు వాటికి బానిసలూ మారే స్దితికి చేర్చుతుందన్నారు. ఒక్కసారి వాటికి బానిసలుగా మారినవారు వాటిని పొందేందుకు దొంగతనాలు,ఇతర నేరాలకు పాల్పడి వారి ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన మెదడుపై మానసిక ఆరోగ్యం,అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదక ద్రవ్యాల విక్రయం,అక్రమ రవాణా,వినియోగం చట్టప్రకారం నేరమన్నారు. ఈ చర్యలకు పాల్పడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విదింపబడే అవకాశం ఉందన్నారు. దేశ భవిష్యత్తు యువత,విద్యార్థుల పై అదారపడి ఉంటుందని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించెందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందువలన యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలై ఉంటే వారిని అ ఊబిలో నుంచి బయటకు తీసుకు వచ్చేందుకు పోలీస్‌శాఖ సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా ఎవరైనా మాదకద్రవ్యాలను కల్గి ఉన్న ,విక్రయిస్తున్నా వినియోగిస్తున్న వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ లేదా,ఎస్పీ బాపట్ల హెల్ప్‌లైన్ నెంబర్ 633613228,సమాచారం అందించాలని ఆయన కోరారు.అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని ,డ్రగ్స్ ను దరి చేరనీయమని,ఎవరైనా డ్రగ్స్ వాడుతుంటే ఊరుకోమని డ్రగ్స్‌లేని సమాజాన్ని స్దాపిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ బి.ప్రసాద్,డిసిఐసి కన్వీనర్ దాసరి ఇమ్మానియేల్,న్యాయవాదులు శ్రీకాంత్,బానుప్రకాష్,వివిద కళాశాల యాజమాన్యాలు, విద్యార్దులు,తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

పొన్నూరు, జూన్ 26,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ డయేరియావ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ మహమ్మద్ హుస్సేన్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టాఫ్ డయేరియా కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి అధికారులకు అవగాహన కల్పించారు. జూలై ఒకటో తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జరిగే ఉధృత అతిసార నియంత్రణ మాసోత్సవాలను విజయంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ సురక్షితమైన త్రాగునీటి వలన డయేరియాను అరికట్టవచ్చున్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. క్లోరిన్ కలిపిన నీటిని,కుళాయి నుంచి వచ్చే నీటిని మాత్రమే తాగాలని సూచించారు. నీటి వనరులను కలుషితం కాకుడా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపిడిఓ పిన్నింటి రత్నజ్యోతి మాట్లాడుతూ అన్నిశాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను,కీటక జనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండే విధంగా గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వలేకుండా ఉండే విధంగా సంబంధిత పంచాయితీ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ ఎ.శ్రావ్య మాట్లాడుతూ ప్రతి 15రోజులకు ఒకసారి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి, వారానికి ఒకసారి క్లోరినేషన్ చేయాలని చెప్పారు. సమావేశంలో వివిధశాఖల అధికారులు. మన్నవ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్ ఎం.వేణు తదితరులున్నారు.



# చిన్నారులను అంగన్‌వాడీలలో చేర్పించాలి

పొన్నూరు, జూన్ 26,ప్రభాతవార్త: మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్యామల కోరారు. పట్టణంలోని రాజమ్మగారితోట, వసతివాడ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో బుధవారం అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ అంగన్‌వాడీలో చేరిన పిల్లలకు ఆట పాటల ద్వారా వారికి విద్యనదిస్తామన్నారు. చదువుతోపాటు బలవర్ధకమైన ఆహారాన్ని చిన్నారులకు అందజేయడం జరుగుతుందన్నారు. బిడ్డల యొక్క శారీరక, మానసిక పెరుగుదల, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు అంగన్వవాడీ కేంద్రాలు పునాది వంటివన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.



# కొల్లిపర మండలంలో డయోరియా లేదు

కొల్లిపర,జూన్ 26 ప్రభాతవార్త: పీహెచ్‌సీ సిబ్బంది మండల గ్రామాలలో ఇంటింటికీ తిరిగి అతిసార కేసులపై సర్వే చేయటం జరిగిందని చెబుతూ ఎక్కడా కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని మండల వైద్యాధికారి ప్రియాంక స్పష్టం చేసారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో వైద్యాధికారులు మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ మండల ప్రజలు భయపడనవసరం లేదని చెబుతూ నిల్వ ఉన్న పదార్ధాలను తీసుకోరాదని చెప్పారు.ఆరోగ్య సిబ్బంది మండలంలో నిరంతరం పర్యవేక్షణలో ఉన్నారని డయోరియా ఏ గ్రామంలో ఇంత వరకు నమోదు కాలేదన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పులు వలన కాచిచల్లార్చిన మంచి నీటిని త్రాగటం మంచిదన్నారు.ఎంపీడీఓ విష్ణుప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల తగిన జాగత్రలు తీసుకున్నట్లు చెప్పారు.ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మండల గ్రామాల్లో వాటర్ టెస్టింగ్ కూడా తీయటం జరిగిందన్నారు.సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు,ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ అబ్దుల్‌మతీన్,ఏఈ సుధాకర్,సీడీపీఓ సునీత,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నా నాగరాజు పుట్టిన రోజు వేడుకలు

సత్తెనపల్లి, జూన్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రజా వేదిక నందు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు పుట్టిన రోజు వేడుకలను బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కరిముల్లా, మాజీ కౌన్సిలర్ తోట అంబిక, జాన్‌బాబు, మస్తాన్‌వలి, గౌస్, ఉమర్, రఫీ, ఖాశింవలి, మహిళలు విజయ, యానిమేటర్ సంధ్య, విజయ, శిరీష, షోరీలు, మల్లీశ్వరి, ఆండాళ్, మల్లీశ్వరి, సుశీలమ్మ, హుస్సేన్‌బి, అఖిల రాణి, సనాయిల్లా, ఏడుకొండలు, ముప్పలా మణి, జి.శివయ్య, జోరీగ శ్రీను, యక్కల సుబ్బారావు, శశిదేవి, అచ్చాయమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని కన్నా నాగరాజు పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి మిఠాయిలను



పంచిపెట్టారు. అలాగే రైల్వేస్టేషన్ రోడ్డులోని భీమవరం పాయింట్ వద్ద 18వ వార్డు ప్రెసిడెంట్ షేక్.నాగుల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానకిరామయ్య, వసంత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యతోనే విజ్ఞానం పెరుగుతుంది'

పెదకూరపాడు, జూన్ 26 ప్రభాతవార్త : నేను బతికి పోతా" కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు యంపిపియస్ హెచ్ డబ్ల్యు విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. "పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అని నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను



పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు పుస్తకాలు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చదువుకుంటేనే జ్ఞానం పెరుగుతుంది. జ్ఞానం పెరిగితే ఆలోచన మారుతుంది. ఆ ఆలోచనే ఎదుగుదలనిస్తుంది. కాబట్టి అందరూ ఉన్నత చదువులు చదవాలన్నారు. మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని, అందరు సమిష్టి కృషి చేస్తే పాఠశాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తాళ్ళూరి స్వాతి, ప్రధానోపాధ్యాయురాలు దర్శి నిర్మల, ఉపాధ్యాయులు గాలి అనితకుమారి, షేక్.న్యామతుల్లా, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం టిడిపి కార్యాలయంలో నాగరాజు జన్మదిన వేడుకలు

రాజుపాలెం, జూన్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కన్నా




నాగరాజు జన్మదిన కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కన్నా నాగరాజు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట నరసయ్య, పల్లపాటి పెద్దిరాజు, చౌక్కా శ్రీనివాసరావు, సకినాలు ధర్మారావు, సకినాల వలిరాజ్, వాస వెంకటేశ్వర్లు, పులిబండ్ల సాంబశివరావు, పగడాల శ్రీనివాసరావు, జంగం రాజా, పెద్దింటి శ్రీను, జలపాటి సోమయ్య, దుడుకు రామారావు, జమ్ముల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## 75 తాళ్ళూరులో మాదకద్రవ్యాల వ్యతిరేక దినం

పెదకూరపాడు, జూన్ 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్.ఐ. వెంకట్రావు పాల్గొని అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసై డ్రగ్స్ మద్యంకు అలవాటు పడి తమ నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎస్ఈబి ఎస్.ఐ. శ్రీనివాసరావు, జెడ్పీహైస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'సరైన లక్ష్యంతోనే సక్రమమైన జీవితం'

పెదకూరపాడు, జూన్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అమరావతి గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిశోర్ బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడ్‌షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఎం అండ్ ఈ కోఆర్డినేటర్ సిస్టర్ కళ పాల్గొని కిషోర్ బాలికలు జీవితంలో ఎదగాలంటే లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. లక్ష్యం పెట్టుకోవాలంటే మనం మన బలాలు బలహీనతలు తెలుసుకోవాలన్నారు. అలాగే వాటి కోసం



మనం ప్రతి రోజు కష్టపడి కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండాలన్నారు. మన సమాజంలో ఇతరుల కష్టం గురించి తెలుసుకొని వారి కష్టాల్లో మనం తోడుగా ఉండి వారి దారుల్లో బయటపడేలా చూడాలన్నారు. అలాగే జీవితంలో ముందుకు వెళ్ళాలంటే చదువుతో పాటు జీవన నైపుణ్యాలు చాలా అవసరమన్నారు. మన జీవితంలో కంప్యూటర్ కూడా ఒక భాగమైన సమాజంలో ఉన్నాము కాబట్టి కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకొని వారి ఉన్నత స్థాయికి వెళ్ళాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్‌షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ అమరావతి సుపీరియర్ అయిన సిస్టర్ విన్సెంట్ మాట్లాడుతూ కిశోర్ బాలికలకు జీవన నైపుణ్యంతోనే అభివృద్ధిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది దిలీప్‌కుమార్, బాలరాజు, లలితకుమారి, మరియమ్మ, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకుంటున్న కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంటరీ నేతగా శ్రీకృష్ణ దేవరాయలు నియామకం పట్ల హర్షం




కారంపూడి, జూన్ 26 ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు టీడీపీ పార్లమెంటరీ నేతగా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు టీడీపీ నాయకులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. నియోజకవర్గంలో శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో కలిసి మరింత అభివృద్ధి చేస్తారన్నారు. పల్నాడు రథసారధికి సముచిత స్థానం దక్కిందన్నారు. పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తిచేసి తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తారని శ్రీనివాసరావు తెలిపారు.

## కారంపూడిలో విజృంభించిన అతిసార!

కారంపూడి, జూన్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో అతిసార విజృంభించింది. వినుకొండ రహదారిలోని వడ్డెర కాలనీ సమీపంలో ఉన్న ప్రజలు రెండు రోజుల నుంచి వాంతులు, విరేచనాలతో అల్లాడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపునీరు గుంతల్లో నిల్వచేరి బోరులోకి వెళ్లడం వలన నీరు కలుషితమై అతిసార బారిన పడి ఉంటారని అధికారులు అంటున్నారు. బుధవారం అతిసార సోకిన మహంకాళి నారాయణ, భూలక్ష్మి, గోగుల బాలయ్య, బడిగడుగుల లక్ష్మి, లచ్చయ్య, బంకూరి కోటేశ్వరమ్మలకు వైద్యసేవలు అందిస్తున్నారు.





అతిసార బారిన పడిన కొందరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఇరువురికి తీవ్రంగా ఉండటంతో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అతిసార విజృంభించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు మండల విస్తరణ అధికారి సత్యప్రసాద్, పంచాయతీ ఈఓ కసిన్యానాయక్ ఆ ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంకును శుభ్రం చేయించారు. బ్లీచింగ్ చల్లించారు. మురుగు కాలువల పూడిక తీయించి మురుగునీరు నిల్వ లేకుండా చేయించారు. బోరు నీటిని నిలుపుదల చేయించి నీటిని శాంపుల్స్ పంపారు. కారంపూడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారిర రమ్య, సీహెచనఓ మల్లయ్య, మస్తానవలి, సిబ్బంది లాలూనాయక్, రాజు తదితరులు ఇంటింటికి తిరిగి పరీక్షలు నిర్వహించారు. వారికి తగిన సూచనలు ఇచ్చారు. అతిసార అదుపులోకి వచ్చేవరకు వైద్యశిబిరం కొనసాగిస్తామని వైద్యసిబ్బంది తెలిపారు.

## పేదల సంక్షేమాన్ని విస్మరించిన గత ప్రభుత్వం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః పేదల పట్ల వైసీపీ దుర్మార్గ పాలనకు చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ఆయన సందర్శించి విలేకరులతో మాట్లాడారు. అన్న క్యాంటీన్‌ను మంచి ఆశయంతో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ను దీపావళి మందుల గోడౌన్‌గా వినియోగించారన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్లు పునఃప్రారంభమవుతాయన్నారు. అన్న క్యాంటీన్లో టిఫిన్, భోజనంలో నాణ్యత పాటించేలా చూస్తామన్నారు. పేదలకు భోజనం అందించేందుకు దాతలు సహకరించాలన్నారు. అభివృద్ధి జరిగినప్పుడే న్యాయం



జరుగుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. బస్సు యాత్రల వల్ల సామాజిక న్యాయం జరగదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ వయసులో కూడా రోజుకు 18 గంటలు రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం కష్టపడుతున్నారన్నారు. అధికారులెవరైనా ఫైల్స్ కనిపించడం లేదని సాకులు చెబితే ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. ప్రజలు సొమ్ము ఎవరెంత దోచుకున్నారో లెక్కలు గట్టి బయటకు తీస్తామన్నారు. పార్టీ కోసం కష్టించిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి వెంట తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, కంభపాటి అనిల్, మద్దిగపు వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, నర్రా గురవారెడ్డి, విద్యాధరణి మురళి తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాలలో సెబ్ అధికారులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పలితాలను విద్యార్థులకు వివరించారు. పట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ కిషోర్, ఎస్ఐ ప్రభాకరరావు, పట్టణ ఎస్ఐ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలోనూ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవాన్ని నిర్వహించారు. జూనియర్ సివిల్



జడ్జి కోర్టు న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాదక ద్రవ్యాల దుష్పరిణాలను విద్యార్థులకు వివరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఇంప్రూమెంట్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః ఇంటర్మీడియట్ ఇంప్రూమెంట్‌లో కృష్ణవేణి విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంపీసీలో షాహినా 462 మార్కులు, బైపీసీలో థెరిస్సా 424 మార్కులు, సీఈసీలో మెహతాజ్ 454 మార్కులు సాధించారు. విద్యార్థులను బుధవారం పట్టణంలోని కళాశాలలో యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మాచర్ల, జూన్ 26 ప్రభాతవార్తః పట్టణంలోని పురపాలక సంఘంలో బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ జరుగుతుందని చైర్మన్ తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## కష్టకాలంలో నిలిచిన ప్రతి కార్యకర్తకు న్యాయం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

### పలు శాఖల్లో అవినీతిపై విజిలెన్స్ దర్యాప్తు

రెంటచింతల, జూన్ 26 ప్రభాతవార్తః కష్టకాలంగా అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి హామీనిచ్చారు. బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డిల ఆధ్వర్యాన నేతలు వెల్దుర్తి వెళ్లి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్ ప్రభుత్వం మారడం వలన మూలన పడిందని పేర్కొన్నారు. తక్కువ ధరకే ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి ప్రారంభించి నాణ్యమైన భోజనం అందిస్తామన్నారు. 2018లో మండల పరిషత్ కార్యాలయంలో రూ. 1.80 లక్షలతో అన్న క్యాంటీన్ నిర్మాణం చేపట్టారని, ప్రభుత్వం మారడంతో అర్థాంతరంగా ఆగిపోయిందన్నారు. అన్న క్యాంటీన్ పునాదులపై జడ్పీ గెస్ట్ హౌస్ నిర్మించారని విమర్శించారు. పలు శాఖల అవినీతిపై త్వరలో విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంకు సంబంధించిన ఫైల్స్ కనపడడం లేదని చెప్పే అధికారులను సర్వీసు నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిని కలిసిన వారిలో టౌన్ అధ్యక్షుడు రాజారెడ్డి, రాయపరెడ్డి, శౌర్రెడ్డి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కాచి చల్లార్చిన నీటిని తాగాలి: డాక్టర్ కృష్ణారెడ్డి



రెంటచింతల, జూన్ 26 ప్రభాతవార్తః వాతావరణ మార్పులతో సంబవించే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అతిసారా ప్రభలకుండా ఉండాలంటే కాచి చల్లార్చిన నీటిని, మినరల్ వాటర్‌ను తాగాలన్నారు. పైపులైన్ లీకేజ్ లేకుండా, క్లోరినేషన్ చేయాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం వలన వ్యాధిని అదుపు చేయవచ్చన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నేరం



గురజాల, జూన్ 26 ప్రభాతవార్తః మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పల్లెగుంత ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలకు బానిసలవడం వలన కలిగే దుష్పలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బండి వీరభద్రుడు, షేక్ జానీబాషా, ఎస్ సౌందర్‌రాజన్ పాల్గొన్నారు.

## 'హామీలను వెంటనే అమలు చేయాలి'



గురజాల, జూన్ 26 ప్రభాతవార్తః అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను నూతన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జూల నెల నుంచి హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## నేడు రాయితీపై కంది విత్తనాల పంపిణీ



దుర్గి, జూన్ 26, ప్రభాతవార్త : రైతులకు రాయితీపై గురువారం కంది విత్తనాల పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఉదయం 9 గంటలకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి చేతులమీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కంది విత్తనాలు అవసరమున్న రైతులు సకాలంలో హాజరై విత్తనాలను పొందాలని రైతులను కోరారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన సదస్సు

తెనాలి,జూన్ 26,ప్రభాతవార్త : స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మశీ కళాశాలలో బుధవారం రెడ్‌క్రాస్ కార్యదర్శి భానుమతి పర్యవేక్షణలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఫార్మశీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో హ్యాపీ హాస్పటల్ నిర్వాహకురాలు, ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పావని ప్రియాంక మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సమాజానికి జరిగే నష్టాన్ని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల తమ జీవితాలను బలిచేసుకునే విధానం సరికాదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మాదకద్రవ్యాల వినియోగాన్ని అక్రమ రవాణాను ప్రతి ఘటించాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో చైతన్యాన్ని హరించి వేసే మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి భానుమతి విద్యార్థులచేత మత్తు పదార్థాల జోలికి వెళ్ళబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటరమణ, కె.కళ్యాణ్‌చక్రవర్తి, వై.పణి, టి.బార్గవి, కృష్ణ, టి.లక్ష్మీదుర్గ, ఫార్మశీ విద్యార్దులు పాల్గొన్నారు.



## రెవెన్యూ అధికారుల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: ప్రజా సంఘాల డిమాండ్



వినుకొండ, జూన్ 26, ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణపల్లి రెవిన్యూ రీ సర్వే సందర్భంలో రెవిన్యూ అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి రైతులకు అన్యాయం చేశారని సదురు అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు బాధితులు, ప్రజాసంఘాలు ఫిర్యాదులు అందజేశారు. రీ సర్వే పేరిట ఒకరి భూములు మరొకరికి ఎక్కించి, కోర్టు వివాదాల్లో ఉన్న భూములను సైతం ఆన్‌లైన్ చేశారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాకులు వై. వెంకటేశ్వరరావు, పిడిఎం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, రజక సంఘం అధ్యక్షులు సురభి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం అధ్యక్షులు వి. కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



బొల్లావల్లి, జూన్ 26, ప్రభాతవార్త: మండలంలోని వెల్లటూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. వైకాపా పాలనలో విద్యావ్యవస్థ నాశనం అయిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విద్యార ంగం అభివృద్ధిపై దృష్టి పెట్టారన్నారు. పాఠశాలలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోదిలవీడు సర్పంచ్‌గా ధర్మవరపు శ్రీను

వెల్దుర్తి, జూన్ 26 ప్రభాతవార్త: బోదిలవీడు సర్పంచ్‌గా బుధవారం ధర్మవరపు శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. గతంలో జరిగిన ఒప్పందం మేరకు కృష్ణవేణి తన పదవికి రాజీనామా చేయగా ధర్మవరపు శ్రీను బాధ్యతలను చేపట్టారు. నూతన సర్పంచ్‌తో ఈఓపీఆర్‌డీ మకట్ లాల్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో వారికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ కుమార్తె రజిని గ్రామాన్ని బాగు చేయాలని తన తండ్రిని సభాముఖంగా కోరారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మందలపు రామకృష్ణ, మల్లికార్జునరావు, పంగులూరి అంజయ్య, రాజబోయిన మధు, కృష్ణమూర్తి, కంకణంపాటి శేషయ్య, మాజీ సర్పంచ్‌లు శ్రీరాములు, కూరపాటి వెంకటనారాయణ, అద్దలపూడి కృష్ణమూర్తి, బొల్లెద్దుల దాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

విజయపురిసౌత్, జూన్ 26 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను ప్రధానోపాధ్యాయులు కె.కాంతారావు, స్థానిక టీడీపీ నేతల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కాంతారావు మాట్లాడుతూ టీచర్ల భర్తీ కార్యక్రమంగా కూడా జరుగుతున్నందున నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటుందన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు బొల్లా చౌదరి మాట్లాడుతూ ఈ పాఠశాలలో 16 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మెగా డీఎస్సీ ద్వారా కచ్చితంగా ఈ పోస్టులన్నీ భర్తీ అయ్యే



విధంగా చూస్తామని చెప్పారు. టీడీపీ నాయకులు బసివిరెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యాశాఖలో ఉన్న లోటుపాట్లను ఇప్పుడున్న ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ ద్వారా పరిశీలిస్తుందని, పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఆడెపు కోటయ్యా, పోలా రౌతు, సత్తిబాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, విలువలు నేర్చుకొని ఈ విద్యార్థి కిట్‌లో ఉన్న పుస్తకాలను మంచిగా ఉపయోగించుకొని మంచి పౌరులుగా ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లా చౌదరి, ఆడెపు కోటయ్యా, పోలా రౌతు, సత్తిబాబు, తోటకూర పరమేశ్వరరావు, డాక్టర్ బసివిరెడ్డి, కట్టా రాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, నరసింహులు, ఊరే మార్క్, మస్తాన్‌వలి, షరీఫ్, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి వినియోగం, విక్రయాలు నేరమే: డిఎస్పీ రమేష్

తెనాలి,జూన్ 26,ప్రభాతవార్త : గంజాయి వంటి మాదక ద్రవ్యాలు వినియోగించినా, అక్రమ రవాణా చేసి విక్రయించినా రెండు నేరమేనని, అటువంటి చర్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దంటూ డిఎస్పీ రమేష్ గంజాయి కేసుల్లో శిక్షలు అనుభవించిన వారి నుద్దేశించి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి



కేసుల్లో పేర్లు నమోదైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. టూటౌన్ పరిధిలో ఉన్నటువంటి గంజాయి కేసుల్లో ఉన్న వారిని పిలిపించి ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. మరలా గంజాయి జోలికి వెళ్ళినా,అక్రమ రవాణాలో పట్టుబడినా కఠినమైన చర్యలు ఉంటాయని జీవితాలు నాశనం చేసుకోవద్దంటూ హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్‌లో టూటౌన్ సిఐ సుధాకర్, ఒన్‌టౌన్ సిఐ దశరధరామారావు, త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు తదితర ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## గ్రీష్మశ్రీకి విద్యాశాఖ ప్రోత్సాహం: ఆర్జేడీ

తెనాలి,జూన్ 26,ప్రభాతవార్త : శాస్త్రీయ నృత్యంలో తనదైన ప్రతిభను కనబరుస్తూ మూడు రాష్ట్రాల గవర్నర్ల ప్రశంసలు అందుకున్న బాలనృత్య కళాకారిణి గ్రీష్మశ్రీకి విద్యాశాఖ పరంగా తగు ప్రోత్సాహం అందిస్తామని ఆర్‌జెడి బి.లింగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నాజరుపేటలోని అరవింద విద్యా కేంద్రంలో విద్యను అభ్యశిస్తూ శాస్త్రీయ నృత్య కళాకారిణిగా రాణిస్తున్న గ్రీష్మశ్రీ అభినందన సభ



కార్యక్రమం బుధవారం తాను చదువుతున్న స్కూల్ ప్రాంగణంలో విద్యా కేంద్రం డైరెక్టర్ కొండపనేని సంపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాలల ఆర్‌జెడి బిలింగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నతమైన గవర్నర్లచే అభినందనలు పొందిన గ్రీష్మశ్రీ గుంటూరు జిల్లాకు చెందిన విద్యార్థిని కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రతిభను ప్రోత్సహించడంలో విద్యాశాఖ ముందుంటుందని ఆ దిశగా గ్రీష్మశ్రీకి తగు ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. 4వ తరగతి చదువుతూ కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభ చూపిన గ్రీష్మశ్రీని ఆర్‌జెడి అభినందించి సత్కరించారు. సినీ దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ ప్రోత్సాహం ఉంటే గమ్యం చేరడం ఏమంత కష్టం కాదని, గ్రీష్మశ్రీ నిరూపించిందన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం పాఠశాలలో గురువుల ప్రోత్సాహం అన్నిటికి మించి శాస్త్రీయ నృత్యకళ పట్ల గ్రీష్మశ్రీకి ఉన్న మమకారం గ్రీష్మశ్రీని నృత్యకళా రంగంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నిర్మలకుమారి, నందిపాటి శివకుమార్, పాఠశాల సెక్రటరీ వై.మోహనరావు, సంధ్య, రోటరీ క్లబ్ సభ్యులు ఈదర పూర్ణచంద్, సినీ నటులు వేమూరి విజయభాస్కర్, మన్నే సత్యనారాయణ, నాట్యగురువు నిర్మలా రమేష్, గ్రీష్మశ్రీ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

27-6pg5.qxd:27-6pg5.qxd 01/01/01 6:19 AM Page 1



# కేజ్రీవాల్‌కు 3 రోజుల సిబిఐ కస్టడీ

## • మద్యం పాలసీ కేసులో ఢిల్లీ హైకోర్టు • ఐదు రోజుల కస్టడీ కోరిన సిబిఐ



**న్యూఢిల్లీ, జూన్ 26:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టుమూడురోజుల సిబిఐ కస్టడీకి అనుమతి నిచ్చింది. మద్యం పాలసీ కేసులో సిబిఐ ఆయ నను బుధవారం తీహార్ జైలువద్ద అరెస్టుచేసి కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచిన సిబిఐ ఐదురోజుల కస్టడీకి కోరింది.
అయితే కోర్టు మూడురోజుల కస్టడీని మాత్రమే అనుమతించింది. ఆయనను 29న సాయంత్రం ఏడు గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. కోర్టులో విచారణ సమయంలో కేజ్రీవాల్‌తన వాదనలను తానే వినిపించారు. మనీష్‌సిసోడియాపై తాను వాంగ్మూలం ఇచ్చానని సిబిఐ చెపుతోందని ఇందులో వాస్తవం లేదన్నారు.మనీష్‌సిసోడియా నిర్దోషి అని ఆమ్ ఆద్మీపార్టీసైతం ఎలాంటి తప్పుచేయలేదని తానుసైతం నిర్దోషినేనన్నారు. కేసు విచారణ సమయంలో ఆయన స్వయంగా నిలుచుని మాట్లాడారు.
సిసోడియాపై వాంగ్మూలం ఇచ్చానని మీడియాకు సిబిఐ లీకులు ఇస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసారు. తాను ఎలాంటిప్రకటన వాంగ్మూలం ఇవ్వలేదని తనను ఇప్పుడే అరెస్టుచేసారని రాబోయే మూడు నాలుగురోజులు ఇవే చెపుతారని ఈ విషయం మీడియాలో ప్రస్తావించి ఎలా పరువుతీస్తున్నారో కూడా రికార్డుల్లోకి తీసుకోవాలని కోరారు. విశ్వసనీయ వర్గాలు అన్న పేరుతో సిబిఐ నకిలీ సమాచారం వ్యాప్తిచేసి సంచలనాలకు కుట్రలు చేస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను సిబిఐ ఖండించింది. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచిన తర్వాత సిబిఐ తమ వాదనలు వినిపిస్తూ మద్యం దుకాణాలను ప్రైవేటీకరించాలని కేబినెట్‌సహచరుడు సిసోడియాను ఉద్దేశిస్తూ సిఫారసుచేసినట్లు కేజ్రీవాల్ చెప్పారని కోర్టుకు నివేదించింది. అయితే ఈ అంశాన్నే కేజ్రీవాల్ ఖండించారు. ఈకేసులో తనను సిబిఐ గత ఏడాది సాక్షిగా విచారించిన అంశాన్ని గుర్తు చేసారు. మద్యం విధానానికి సంబంధించి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అప్పుడే దర్యాప్తుసంస్థకు వివరించానని చెప్పారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఢిల్లీ మంత్రి అతిశిని పరామర్శిస్తున్న అఖిలేష్ యాదవ్ తదితరులు

# ప్రతిపక్షాన్ని అనుమతిస్తారనే భావిస్తున్నాం

## స్పీకర్ అభినందన ప్రసంగంలో రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇండియా కూటమి తరపున రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైనందుకు అభినంద నలని ఎఐసిసి నాయకుడు కూటమి నేత రాహుల్‌గాంధీ స్పీకర్ ఓంబిర్లాను అభినందిం చారు. సభ ప్రజల గొంతును సూచిస్తుందని సభలోప్రజల గొంతును లేవనెత్తడానికి ప్రతిపక్షా నికి అనుమతులు ఉంటాయని ఆశిస్తున్నట్లు రాహుల్ అన్నారు. ఈసభ భారత దేశ ప్రజల గొంతును ప్రతిబింబిస్తుందని, వాస్తవానికి ప్రభుత్వానికిరాజకీయ అధికారం ఉందని, కానీ ప్రతిపక్షం కూడా భారతప్రజల స్వరానికి ప్రాతినిధ్యం వహిస్తుందని రాహుల్ అన్నారు. గతసారికంటే ఈసారి ప్రతిపక్షం భారతీయ ప్రజల్లో గణనీయమైన విస్తృత వర్గానికి ప్రాతి నిధ్యం వహిస్తుందని ఎత్తిచూపిన గాంధీ సభలోప్రతిపక్షాల వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అన్నారు.
ప్రతిపక్ష గొంతును మూయించడం ద్వారా మీరు సభను సమర్థ వంతంగా నడిపించగలరనే వాదన అప్రజాస్వా మికమని ఈ ఎన్నికల్లో భారత ప్రజలు ప్రతిపక్షం ఈ దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఆశిస్తున్నారని, ప్రతిపక్షాలను అనుమతించడం ద్వారా అది సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసి స్తున్నారన్నారు. మీరు భారత రాజ్యాంగన్ని రక్షించే మీ కర్తవ్యం నిర్వర్తించాలని కొత్తగా ఎన్నికైన స్పీకర్‌నుద్దేశించి అన్నారు. కొత్తగా రెండోసారి ఎన్నికయిన స్పీకర్ ఓం బిర్లాను విపక్ష నేతలు అందరూ కలిసి అభినం దించారు. ప్రతి పక్షాలను సభలో అనుమతించి సభా గౌరవాన్ని మరింత ఇనుమడింపచేయ గలరని భావిస్తున్నట్లు చెప్పారు.

# ఒకే కుటుంబంనుంచి ఎంపిలుగా ఐదుగురు ప్రమాణం



**లక్నో,జూన్ 26:** ఎన్నికల్లో గెలవడం నేటి పరిస్థితుల్లో అంత సులువేమీ కాదు. వార్డుసభ్యుడుగా గెలవాలంటేనే అష్టకష్టాలు ఎదుర్కొంటుంటారు. అదే ఎమ్మెల్యే, ఎంపి కావడం అంటే మాములు విషయం కాదు. కానీ ఒక కుటుంబలో ఎమ్మెల్యే, ఎంపిలుకావడం ఎంతో సులువు. ఒక కుటుంబం నుంచి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కావడడమే కష్టం. సుదీర్ఘ రాజకీయ అనుభవంనుంచి ప్రజల ఆదరాభిమానాలు పొందితేనే ఒకే కుటుంబలో ఎక్కువమంది ప్రజాప్రతినిధులు అవుతారు. ఉత్తరప్రదేశ్‌నుంచి దివంగత సీఎం ములాయం సింగ్ కుటుంబానికిచెందిన వారు ఇపుడు ఐదు గురు ఎంపిలయ్యారు.
ఈ ఐదుగురు కూడా ఎంపిలుగా లోక్‌సభలో ప్రమాణంచేసారు. వాస్తవానికి యుపి మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ తండ్రి ములాయంగ్‌సింగ్ యాదవ్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లుయుపి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ములాయంసింగ్ రాజకీయ వారసుడిగా అఖిలేష్‌యాదవ్ సమాజ్ వాదిపార్టీ బాధ్యతలు స్వీకరించి యుపి సీఎంగా కూడా పనిచేసారు. యాదవ్‌కుటుంబానికి యుపిలో గట్టి పట్టు ఉన్నది. ఈసారి ఎన్నికల్లో అఖిలేష్‌యాదవ్ కుటుంబా నికిచెందిన ఐదుగురు ఎంపిలుగా పోటీచేసి గెలిచారు. ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ యుపిలోని కన్నౌజ్ నుంచి గెలిస్తే ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి 2.21 లక్షల మెజార్టీతో గెలిచారు.
అఖిలేష్ యాదవ్ బంధువే అయిన ధర్మేంద్ర యాదవ్ ఆజంఘుఘఢ్‌నుంచి అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్‌నుంచి ఆదిత్యయాదవ్ బదౌన్ నియోజక వర్గాలనుంచిగెలిచి పార్లమెంటులో ప్రవేశించారు. ఈ విధంగా యుపిలో ఒక బలమైన సామాజికవర్గానికి చెందిన రాజకీయ దురంధరుల కుటుంబంనుంచి మొత్తం ఐదుగురు ఒకేసారి పార్లమెంటుకు ఎన్నికకకావడం విశేషం. అది స్వర్గీయ ములాయం సింగ్‌యాదవ్ కుటుంబానికే ఆ ఘనత దక్కింది.



ఎపి ఎలక్ట్రీషియన్‌కు

# దుబాయిలో జాక్‌పాట్

**దుబాయి, జూన్ 26:** ఉపాధికోసం దుబాయికి వెళ్లిన ఎపికి చెందిన ఒక తెలుగు వ్యక్తిని అదృష్టం వరించింది. నెలనెలా తానుచేసిన పొదుపుతో ఏకంగా రూ.2.25 కోట్లు గెలుచుకున్నాడు. బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్‌చందాదారులకు ఆఫర్‌కింద లక్కీడ్రా నిర్వహించగా అందులోమనోడు విజేతగా నిలిచాడు. దీనితో 46 ఏళ్ల ఎలక్ట్రీషియన్ బోరుగడ్డ నాగేంద్రం దుబాయిలో మిలియన్ డాలర్ల అంటే సుమారు 2.25 కోట్ల రూపాయల నగదు బహుమతం సొంతంచేసుకున్నట్లు ఖలీజ్‌టైమ్స్ ప్రకటించింది. ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం ఉపాధికోసం 2017లో యుఎఇ వెళ్లాడు. దుబాయిలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలా కరెంటుపనిచేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన జీతంనుంచి నెలనెలా కొంత డబ్బు అంటే సుమారు 100 యుఎఇ దిర్హమ్స్‌ను నేషనల్ బాండ్స్‌లో పొదుపుచేస్తూ వచ్చాడు. అయితేఈ స్కీమ్ కట్టేవారికి బ్యాంకు అధికారులు రివార్డుప్రోగ్రామ్‌కింద లక్కీడ్రా తీసారు.
ఈ డ్రాలోనాగేంద్రం రూ.2.25 కోట్లు ఆతని సొంతం అయ్యాయి. తన కుటుంబానికిమెరుగైన జీవితాన్నిచ్చి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు యుఎఇకి వచ్చాననినాగేంద్రం ఖలీజ్‌టైమ్స్‌తో చెప్పాడు. ఆతనికి 18 ఏళ్లకుమార్తె 16 ఏళ్లకొడుకు ఉన్నారు. ఇంతభారీ మొత్తం గెలవడంపట్ల ఆయన హర్షం ప్రకటించాడు. ఆ డబ్బు తన పిల్లల ఉన్నత చదువులకోసం తనకు అక్కరకు వస్తుందని, వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని నాగేంద్రం ఆనందం వ్యక్తంచేసాడు. ఇదేకోవలో ఈఏడాది మేలో నిర్వహించిన దుబాయ్ డ్యూటీఫ్రీ మిలీనియం డ్రాలో పంజాబ్‌కు చెందిన మహిళకు మిలియన్ డాలర్ల బహుమతి వచ్చింది.

# స్పీకర్ ఎన్నికలో ఓటు వేయలేకపోయిన ఏడుగురు ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్ 26:** లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపిలు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికనిర్వహించారు. మూజువాణి ఓటుతో ఎన్డీఎకూటమి అభ్యర్థి ఓంబిర్లా స్పీకర్‌గా నెగ్గినట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు. దాంతో ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కెసురేష్ ఓడిపోయినట్లయింది. అయితే స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపి లకు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఎందుకంటే ఆ ఏడుగురు ఇంకా లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తొలి రెండు రోజుల్లో ప్రోటెం స్పీకర్ మొత్తం 235 మంది సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మరో ఏడుగురు మిగిలిపోయారు. ఇవాళ మిగతా ఏడుగురి ప్రమాణ స్వీకారాలు పూర్తికాకుండానే స్పీకర్ ఎన్నికల నిర్వహించారు. దాంతో ఆ ఏడుగురు ఎంపిలకు స్పీకర్ ఎన్నిక సందర్భంగా ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈ అవకాశం దక్కని ఎంపిల్లో ఇద్దరు ప్రముఖులు కూడా ఉన్నారు.
వారిలో ఒకరు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, మరొకరు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి శత్రుఘ్నసిన్హా. వీరితో పాటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకే చెందిన దీపక్ అధికారి, నురుల్ ఇస్లామ్, సమాజ్‌వాది పార్టీకి చెందిన అఫ్జల్ అన్సారీ, మరో ఇద్దరు ఇండిపెండెంట్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు.

# రూ.650 కోట్లతో అయోధ్యలో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'!



**లక్నవ్, జూన్ 26:** అయోధ్యలో రూ.650 కోట్లతో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్' నిర్మాణానికి టాటా సన్స్ చేసిన ప్రతిపాదనకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నిన్న సిఎం యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించారు. 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'కోసం రూ.1 నామమాత్రపు అద్దె ప్రాతిపదికన టూరిజం శాఖకు సంబంధించిన స్థలాన్ని 90 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా టాటా సన్స్ ప్రతినిధులు గతంలోనే తమ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా .. యూపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలిన సూచించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రముఖ ఆలయాల నమూనాలను ఇక్కడ తీర్చిదిద్దినట్లు తెలిపారు. దీంతోపాటు టెంపుల్ సిటీ అయోధ్యలో మరో రూ.100 కోట్లతో టాటా సన్స్ చేపట్టన్ను వివిధ అభివృద్ధి పనులకూ మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. పురాతన చారిత్రక కట్టడాలను పర్యాటక ప్రాంతాలుగా లఖ్‌నవ్, ప్రయాగ్ రాజ్, కపిలవాస్తు ప్రాంతాల్లో పిపిపి పద్ధతిలో హెలికాప్టర్ సేవలను అందుబాలులోకి తీసుకురావాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి వివరించారు.

# మహారాష్ట్ర సిఎం నివాసానికి ముకేశ్ అంబానీ!

**ముంబయి, జూన్ 26 :** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర సీంఎం ఎకనాథ్ షిండేను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను ఆయన నివాసంలో కలిశారు. జులై 12న జరగనున్న తన కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి హాజరుకావాలని ముకేశ్ సీఎంను ఆహ్వానించారు. ఆయనతోపాటు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ శిందేను కలిశారు. కాగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ముంబయిలోని అజయ్‌దేవగన్ ఇంటికివెళ్లి వివాహానికి రావల్సిందిగా స్వయంగా ఆహ్వానించారు. రిలయన్స్ పౌండేషన్ ఛైర్ పర్సన్, వ్యవస్థాపకురాలు నీతా అంబానీ కాశీ విశ్వనాథుడిని దర్శించి తొలి వివాహా పత్రిక సమర్పించి ఆశీస్సులు పొందారు. దర్శనా నంతరం ఆమె మీడియోతో మాట్లాడుతూ 'మన సంప్రదాయం ప్రకారం ముందుగా భగవంతుడి ఆశీస్సులు తీసుకుంటాము. భగవంతుడికి వివాహా ఆహ్వాన పత్రికను సమర్పించాను. 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చాను ఇక్కడ జరుగుతున్న అభివృద్ధ కాశీ విశ్వనాథ్ కారిడార్, నమో ఘాట్, సోలార్ ఎనర్జీ ప్లాంట్లు పరిశుభ్రం చూస్తుంటే సంతోషంగా ఉంద్ది అని తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ చిన్నకుమారుడు అనంత్ అంబానీ పారిశ్రామిక వేత్త వీరేన్ మర్చంట్‌కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహం జులై 12న ముంబయి లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనుంది.

# ఉక్రెయిన్‌లోకి అమెరికా మిలిటరీ కాంట్రాక్టర్లు

## కీలక నిర్ణయం దిశగా బైడెన్ సర్కార్!



**వాషింగ్టన్, జూన్ 26:** ఉక్రెయిన్‌కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లను తరలించేందుకు బైడెన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ ఆధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే ఈ యేడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పనిచేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది.
దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కార్ అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు తమతో అమెరికా మిలటరీ నేరుగా తల పడిందన్న భావన రష్యా వారికి కలగకూడదని ఇన్నాళ్లు వేచిచూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈవిషయంలో విముఖంగానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోనూ వాటిని పోలాండ్, రొమానియా లేదా సమీపంలోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకు సాగడం, ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో చాలాకాలం నిలిపేయడం వంటి సమస్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలని భావిస్తున్నారు. దీనికి ఈ యేడాది చివర్లో అమెరికా ఎఫ్16 కీవ్‌కు చేరనుండడంతో వాటి నిర్వహణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగ పడనున్నారు. తమ ఆయుధాలతో రష్యా భూభాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలిటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.

# అమెరికాలో కాల్పులు

## అయిదుగురి మృతి దుండగుడి ఆత్మహత్య

**వాషింగ్టన్, జూన్ 26:** అమెరికాలోని లాస్‌వెగాస్ సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్లలో అయిదుగురిని కాల్చి చంపి, 13 ఏళ్ల బాలికను తీవ్రంగా గాయపరిచిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు వెల్లడించారు. నార్త్ లాస్ వెగాస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎదురుపడడంతో నిందితుడు ఎరిక్ ఆడమ్స్ (57) తనని తాను కాల్చుకున్నట్లు తెలిపారు. వేర్వేరు అపార్ట్‌మెంట్లలో కాల్పులు జరిగినట్లు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు మహిళలు చనిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసులు మరింత లోపలికి వెళ్లగా 13 ఏళ్ల బాలిక తీవ్రమైన గాయాలతో ఉండడం గమనించారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని మరో అపార్ట్‌మెంట్లో ఇద్దరు మహిళలు, ఓయువకుడి మృతదేహాలను గుర్తించారు. దుండగుడి కాల్పుల్లో మొత్తం అయిదుగురు చనిపోయారని పోలీసులు నిర్ధారించారు. దీంతో ప్రమాదకారి అయిన ఓ సాయుధుడు సమీపంలో ఉన్నాడంటూ స్థానికులను పోలీసులు అప్రమత్తంచేశారు. అతడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఒక దుకాణం దగ్గర్లో నిందితుడు కనిపించాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకోగా దుండగుడు తుపాకీతో సమీపంలోని ఇంటి పెరట్లోకి పరిగెత్తాడు. తుపాకీ విడిచిపెట్టి లొంగిపోవాలని కోరినప్పటికీ అతడు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. చివరకు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు.

# వికీలీక్స్ వ్యవస్థాపకుడు అసాంజేకు విముక్తి

## సొంతదేశం ఆస్ట్రేలియాకు పయనం



**వాషింగ్టన్, జూన్ 26:** వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు విముక్తి లభించింది. గూఢచర్యం ఆరోపణలను ఎదుర్కొంటూ ఇన్నాళ్లు బ్రిటన్‌లో తలదాచుకున్న ఆయనను విడిచిపెట్టాలని అమెరికా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో ప్రత్యేక విమానంలో ఆయన తన సొంత దేశం ఆస్ట్రేలియాకు చేరుకోనున్నారు. అంతకుముందు అమెరికా న్యాయ విభాగంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గూఢచర్యం చట్టానికి విరుద్ధంగా జాతీయ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పొందడం, వ్యాప్తి చేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు కోర్టులో అసాంజే అంగీకరించారు. మూడు గంటలపాటు జరిగిన విచారణలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యాన్ని తాను విశ్వసిస్తానంటూ పరోక్షంగా తన చర్యలను సమర్థించుకున్నారు. ఒక జర్నలిస్టుగా రహస్య పత్రాలను సేకరించి ప్రచురించినట్లు వెల్లడించారు. భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగానే తాను ఈ పని చేసినట్లు వెల్లడించారు. కానీ అది గూఢచర్య చట్టానికి విరుద్ధమని అంగీకరిస్తున్నానని పేర్కొన్నారు.
ఈ కేసును విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ చీఫ్ జడ్జి జస్టిస్ రమోనా వి.మంగ్లోనా అసాంజే నేరాంగీకారానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే బ్రిటన్‌లో గడిపిన నిర్బంధ కాలాన్ని శిక్షగా పరిగణిస్తూ విడుదల చేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. యుకె, యూఎస్‌లోని ఆస్ట్రేలియా రాయబారులతో కలిసి ఆయన కాన్‌బెర్రాకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు. యూఎస్‌కు చెందిన ఉత్తర మారియానా ద్వీపం రాజధాని అయిన సైపస్‌లో ఉన్న కోర్టులో అసాంజే విచారణకు హాజరయ్యారు. అమెరికాకు రావడానికి ఆయన నిరాకరించడం వల్లే విచారణ అక్కడ చేపట్టారు. పైగా ఆ భూభాగం ఆస్ట్రేలియా సమీపంలో ఉంటుంది. అసాంజే, అమెరికా న్యాయవిభాగం మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ స్వాగతించారు.
ఇది సున్నితమైన అంశమైన నేపథ్యంలో దీనిపై మరిన్ని వ్యాఖ్యలు చేయలేమని పేర్కొ న్నారు. ఈ కేసులో ఓ సానుకూల పరిణామం కోసం ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేశామని తెలిపారు. కేసు పూర్వాపరాలను పక్కనపెడితే విచారణ మాత్రం చాలా సుదీర్ఘంగా కొనసాగిందని అభిప్రాయపడ్డారు.
అసాంజేను మరింత కాలం బందీగా ఉంచడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమైందన్నారు.

# అలనాటి సహనటులు నేడు చట్టసభకు ప్రతినిధులు



**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకనాటి సహనటులు నేడు ఎంపిలుగా పార్లమెంటులోకి అడుగుపెట్టారు. వీరిలో ఒకరు కేంద్ర మంత్రి కాగా మరొకరు సినీరంగంనుంచి రాజకీయాల్లోకి అరంగేట్రంచేసి తొలిసారి పార్లమెంటులోకి ప్రవేశించిన వారు. వారే హిమాచల్‌ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్, మరొకరు హాజీపూర్‌నుంచి ఎన్నికైన లోక్‌జనశక్తిపార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్. వీరిద్దరు పార్లమెంటులోకి ప్రవేశిస్తూ ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. పలకరిం పులు పరామర్శలతో నవ్వుకుంటూ ఇద్దరూ లోపలికి ప్రవేశించడం అక్కడున్న కెమేరాలకు చిక్కారు. వీరద్దిరూ 2011లో మిలేనా మిలే హమ్ అనే చిత్రంలో నటించారు. తన్వీర్‌ఖాన్ దర్శకత్వం వహించినచిత్రంద్వారా చిరాగ్‌పాశ్వాన్ అరంగేట్రంచేసారు. నటుడిగా మారిన రాజకీయ వేత్తచిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీ అద్యక్షుడు అయ్యారు. ఆయన ఇపుడు కేబినెట్‌మంత్రిగా ఆహారశుద్ధి పరిశ్రమల పోర్టుఫోలియోకు బాద్యత వహిస్తున్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీ

## - రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి - నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాలబాట పట్టిస్తాం.. కుప్పంలో మంత్రిచే కొత్త బస్సులు ప్రారంభం !



కుప్పంలో కొత్త బస్సులు ప్రారంభిస్తున్న రవాణాశాఖ మంత్రి రామ్‌కుమార్‌రెడ్డి

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త** ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఓ కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుప్పం ఆర్టీసీ డిపోలో ఐదు నూతన బస్సులను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉన్న చిన్నచిన్న సమస్యలను ఉంటే వాటిని పరిష్కరించిన అనంతరం మహిళలను ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సంస్థలో అయినా కార్మికులు సుఖంగా ఉంటేనే ఆ సంస్థ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఉద్యోగులు, కార్మికులు తెదేపాకు అత్యధికంగా ఓట్లు వేసి ఆదరించారన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేశారన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లో తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులు, ప్రజల భద్రతే ఆర్టీసీ ముఖ్యఉద్దేశమన్నారు. కార్మికులు, ప్రయాణీకులు ఆర్టీసీకి రెండు కళ్లు అన్నారు. మంచి కండీషన్ కలిగిన బస్సులను రోడ్లపై తీసుకురావడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం ఆర్టీసీ బస్టాండును దేశంలోనే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన బస్‌స్టేషన్‌గా మార్చేందుకు సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కుప్పం బస్‌స్టేషన్‌లో గతంలో రద్దు చేసిన ముప్పై సర్వీసులను పునరుద్ధరించినట్లు మంత్రి తెలిపారు. ముమ్ముందు కుప్పం నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలకు అంతరాష్ట్ర సర్వీసులు నడుపుతామన్నారు. కార్యక్రమంలో ఇడిలు రవివర్మ, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, చీఫ్ సివిల్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్ఎం జితేంద్రనాథ్‌రెడ్డి, డిఎం పెంచలయ్య, కుప్పం టిడిపి పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అక్షరంతో విజ్ఞానం: గురు బలంతో అద్భుతం

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం ఇఒ నాగేశ్వరరావు



:శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఇఓ చిన్నారుల చేత అక్షరాలు దిద్దిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త** 'అక్షరంతో విజ్ఞానం సాధించవచ్చునని,దానికి గురుబలం ఎంతో అవసరమని' శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదురుగా 'సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను' నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుల గురువు గురుదక్షిణామూర్తి అన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని కంచుగడప లో అడుగు పెడుతూనే దర్శనమిచ్చే దైవం గురుదక్షిణామూర్తి అన్నారు. అంతేకాకుండా పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాయం క్షేత్ర పాలకుడు కూడా గురుదక్షిణా మూర్తే అన్నారు. అంతటి మహాదివ్యక్షేత్రంలో దేవాదాయశాఖ సుమారు దశాబ్ద కాలంగా 'సామూహిక అక్షరాభ్యాసం' నిర్వహించటం గొప్ప విషయం అన్నారు.

**విద్యకు ప్రభుత్వం పెద్ద పీట:** రాష్ట్ర ప్రభుత్వం విద్య విలువ తెలిసిన పాలకులు ప్రతి నిరుపేద బిడ్డ విజ్ఞాన వంతుడు కావాలనే ఆకాంక్షతో వేల కోట్లు విద్యకు వెచ్చిస్తున్నారని వివరించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ హయాంలో నిరుపేదల పిల్లలకు విద్యను అందించుటకు గురుబలం కూడా తోడు కావాలనే మహోన్నత లక్ష్యంతో 'శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం' ఏర్పాటు చేసామన్నారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసానికి బుధవారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని పాఠశాలల నుంచి కొత్తగా అక్షరాలు దిద్దే విద్యార్థులను రప్పించారు.డెప్యూటీ ఇఓలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఏకాంబరం పర్యవేక్షణలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఇఓ నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి, ఏకాంబరం ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు.

**సంప్రదాయబద్దంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలకు దేవాదాయశాక ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. ఇక్కడ పట్టణంనుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లోని విద్యార్థులను తీసుకురావటం ఆనవాయితి. ఈ సందర్భంగా ఆలయంలో చక్కటి ఏర్పాట్లు చేసారు.గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పండగ వాతావరణం కల్పించారు. చదువులరేడు సన్నిధిని పూల తోరణాలతో ముస్తాబు చేసారు. కాగా అరటి చెట్లతోనూ,మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. దేదీప్యమానంగా విద్యుత్ అలంకరణలు నిర్వహించారు. ఇక్కడ ఆలయ ప్రధానార్చకులు ఎస్ఎంకె స్వామీనాధన్,ఎస్ఎంకె పరశురాం గురుకుల్(అచ్చితా గురుకుల్)లు పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ పూజలను పర్యవేక్షించారు.

# జగన్ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లింది జనం పాతాళానికి తొక్కేసారు

## మంత్రి గొట్టిపాటి హెచ్చరిక

**అద్దంకి , జూన్ 26 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అర్హత లేకున్నా అసెంబ్లీలో జగన్‌కు గౌరవం అభించిందని అయిన తన రాజకీయ ధోరణి మార్చుకోకుండా, ప్రతిపక్ష హోదా కల్పించలంటూ స్పీకర్‌కు జగన్ వ్రాసిన లేఖపై విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా స్పందించారు. సభాపతిని లక్ష్యంగా చేసుకుని, వక్రభాష్యంతో జగన్ లేఖ వ్రాశారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. జగన్ నీ బెదిరింపు రాజకీయాలకు కాలం చెల్లింది, జగన్ నిన్ను పాతాళానికి తొక్కేసిన బుద్ధి మార్చుకోలేదని మంత్రి గొట్టిపాటి అన్నారు. నీ రాజకీయాలు మార్చుకోకుంటే క్రికెట్ టీం .. వాలీబాల్ టీం అవుతుందని జగన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. ఆయనకు వున్న ఎమ్మెల్యేలను గుర్తుచేస్తూ ఈ సందర్భంగా మంత్రి జగన్ హెచ్చరించారు. చంద్రబాబు పెద్ద మనస్సుతో ఆయనకు గౌరవం ఇవ్వాలని అదేశించారని అర్హత లేకున్నా గౌరవం లభించింది.

# వలంటీర్ల ఉద్యోగాలు ఉంటాయా..ఊడుతాయా?

## - బలవంతపు రాజీనామాలు - బతుకులు ప్రశ్నార్థకం

**తొట్టంబేడు, జూన్ 26 ప్రభాతవార్త** గత ప్రభుత్వ హయాంలోఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థను రూపొందించిన విషయం విదితమే. పురపాలక సంఘ పరిధిలో ప్రతి వార్డులో 50ఇండ్లకు ఒక వాలంటీరును ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందించే పథకాలును ఇంటింటికి చేర్పించే వారు. అయితే ఎన్నికల సమయంలో వాలంటీర్లను గత అధికార పార్టీ నాయకులు ఎన్నికల్లో ప్రచారానికి వాడుకునేందుకు వారిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అయితే ఎన్నికల ప్రచారాల్లో వాలంటీర్లు కనిపిస్తే తొలగిస్తామని ఎన్నికల కమిషన్ చెప్పడంతో వారు ప్రచారానికి కూడా దూరమయ్యారు. వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పి వారి చేత బలవంతపు రాజీనామాలు చేయించేసేశారు. ప్రస్తుతం రాజీనామాలు చేసిన పరిస్థితి ఏంటో వారికే అర్థం కావడం లేదు. నెలకు కేవలం రూ.5వేల వేతనంతో పనిచేసేవారు వీధినపడ్డట్టయింది. పురపాలక సంఘ పరిధిలో మొత్తం383మంది వాలంటీర్లు రాజీనామాచేయడగా కేవలం 30మంది మాత్రమే విధుల్లో కొనసాగుతున్నారు. ఇక శ్రీకాళహస్తిరూరల్ పరిధిలో మొత్తం 294మంది వాలంటీర్లు ఉండగా62మంది రాజీనామాలు చేశారు. మిగిలిన వారు వారివారి పోస్టుల్లో కొనసాగుతున్నారు. ఇక తొట్టంబేడు మండలంలో మొత్తం 236మంది వాలంటీర్లు ఉండగా 76మంది రాజీనామాలు చేశారు. ఎన్నికల ప్రచారంలోనే వాలంటీర్లు ఎవ్వరు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని తెలుగుదేశంపార్టీ శ్రేణులు చెబుతున్నా వైకాపా నాయకులు వాలంటీర్ల వద్ద బలవంతపు రాజీనామాలు చేయించారు. ప్రస్తుతం రాజీనామా చేసిన వాలంటీర్లు శ్రీకాళహస్తి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లకు తమ ఉద్యోగాలు కేటాయించాలంటూ వినతిపత్రం ఇచ్చి వేడుకుంటున్నారు. కాగా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం ఇవ్వనున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్ఏ అనుమతి తీసుకుని ఆయన నిర్ణయంతో వాలంటీర్లను నియామకం జరుగుతందని భావిస్తున్నారు. అయితే గతంలో ఉన్న వారినే తీసుకుంటారా? లేక తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతిపాదించిన వారిని తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# రోడ్ల దుస్థితికి కారణం గత ప్రభుత్వం

## - కేటాయించిన బడ్జెట్లో 46శాతం నిధులే ఖర్చుచేశారు

### - రాష్ట్రరోడ్లు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి



రోడ్లు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,జూన్ 26,ప్రభాత వార్త :** రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు,మౌలిక సదు పాయాల శాఖమంత్రిగా బిసి జనార్ధన్‌రెడ్డి భాద్యతలు స్వీకరించారు.ఈ మేరకు బుధ వారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లా డుతూ... 2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో రూ. 14వేల 970 కోట్లు కేటాయించగా రూ.12వేల 64కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అనగా 80శాతం ఖర్చు చేసినట్లు చెప్పారు. కాగా గత ప్రభుత్వం 2019-24లో ఆర్ అండ్ బి కి రూ. 19వేల 428కోట్లు బడ్జెట్‌లో కేటాయించి కేవలం రూ.9వేల 15కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.గత ప్రభుత్వంలో జరిగిన రూ.3వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించ లేదని లేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొందని మంత్రి జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. కార క్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్య దర్శి డా.యువరాజ్, ఆర్ అండ్ బి ఇఎన్సీలు కె.నయీముల్లా, వేణుగోపాల్‌రెడ్డి, సిఈలు శ్రీని వాసులు రెడ్డి, రామ చంద్ర, వెంకటేశ్వరం ావు, సుకన ్య, బుచ్చిరాజు, అవార్డులు పాల్గ ్నారు.



# 28న రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకారం

## - టిడిపి కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు టిడిపి కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టనున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టులపై అక్రమకేసులు ఎత్తివేయాలి : ఎపియుడబ్ల్యుజె

**విజయవాడ, జూన్ 26, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రభుత్వాన్ని కోరింది. ఏపియుడబ్ల్యుజే రాష్ట్రకార్యవర్గ సమావేశంలో విజయాడలోని చాంబర్ఆఫ్ కామర్స్ హాలులో యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులను అణిచివేసేందుకు నిరంకుశంగా తెచ్చిన జిఓ 2430ని రద్దుచేయాలని, జర్నలిస్ట్ లకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని, అక్రిడిటేషన్‌లు మంజూరు చేయాలని తీర్మానించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఇండి యన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణా మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కరించకపోగా వారిపైనే కేసులు పెట్టి వేధించిందని గుర్తుచేసారు. గతప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రంలోని జర్న లిస్ట్‌లు ఊపిరి పీల్చు కున్నా రని తెలిపారు. కొత్త ప్రభు త్వానికి కొంత సమయం ఇచ్చి అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్య మాలకు సిద్ధం కావాలని జర్నలిస్ట్ లకు పిలుపు నిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా భావప్రకటనాస్వేచ్ఛ, పత్రికాస్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. పాత్రికేయలకు ఏఆపద వచ్చినా యూనియన్ అండగా ఉండాలన్నారు. రాష్ట్రఅధ్యక్షులు ఐవి. సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య లను ఇప్పటికే మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళామని త్వరలో సియంను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ముందుగా సీనియర్ నాయకులు, ఉద్యమనేత అంబటి ఆంజనేయులు ప్రధమవర్ధంతి సందర్భంగా అంబటి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపియుడబ్ల్యుజే నాయకులు డాక్టర్ కె.మురళీమోహన్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిత్తూరుజిల్లా పూతలపట్టు అసెంబ్లీ సెగ్మెంట్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికకాగా ఆయనకు యూనియన్ తరుపును ఘనంగా సత్కరించారు.




ఏపియుడబ్ల్యుజే రాష్ట్రషకార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తున్న ఐజేయు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

# బిసి భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచండి :మంత్రి సవిత

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న బీసీ భవనాలు, బీసీ సంక్షేమ హాస్టళ్ల భవన నిర్మాన పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమశాక, చేనేత, జౌళిశాఖలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'బీసీ, ఈడబ్ల్యూఎస్ శాఖల పథకాల్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి టోల్ ఫ్రీ నంబరు ద్వారా సలహాలు స్వీకరించాలి. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్ రూపొందించాలి. బీసీ కుల వృత్తుల వారికి పంపిణీ చేయాల్సిన పరికరాలు ఇంకా గోదాముల్లో ఉంటే వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి. చేనేత, హస్తకళలను ప్రోత్సహించేందుకు ఆర్థిక సహకారం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి' అని మంత్రి సవిత అధికారులను ఆదేశించారు.



# పర్యావరణ ఉల్లంఘనలు, అటవీ భూముల ఆక్రమణలపై నివేదిక

## -డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశం: నేడు సోషల్ ఆడిట్‌పై సమీక్ష


**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ ఉల్లంఘనలు, అటవీ భూముల ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయి నివేదికతో గురువారం సమావేశానికి హాజరుకావాలని పవన్ ఆదేశించారు. కర్నూలు ఫారెస్ట్‌రేంజ్ పరిదిలో గ్రీన్‌కో సంస్థ పర్యావరణ నిబంధనల ఉల్లంఘన, అటవీ భూముల ఆక్రమణల వీడియో కథనాలు, ఫిర్యాదులు డిప్యూటీ సిఎం పవన్ దృష్టికి రావటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక కాలుష్యంపై పొల్యూషన్ ఆడిట్ నివేదిక ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలికి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా గురువారం దీనికి సంబంధించి సోషల్ ఆడిట్‌పై సమీక్ష జరగనుంది.

# రాష్ట్ర ప్రభుత్వ ఆధికారిక చిహ్నంపై మార్గదర్శకాలు

రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నంపై వినియోగించే విషయంలో 2018 నవంబరు 14న ఇచ్చిన గెజిట్‌లో పేర్కొన్న నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వం జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు..ఇతర సందర్భాల్లో నిబంధనలను అతిక్రమించినట్లుగా పేర్కొంది. ఇక మీదట అధికారిక చిహ్నాన్ని వినియోగించే విషయంలో నిబంధనల మేరకు వ్యవహరించాలని అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అధికారిక చిహ్నంలోని మూలకాల వివరాలు..చిహ్నం సైజు..అందులో వినియోగించే రంగుల విషయంలో నిబంధనలు పాటించాలని పేర్కొంది. చిహ్నంలో వాడే రంగుల ఆధారంగా ఎవరు వినియోగించాలి..ఎవరు వినియోగించకూడదు అనే దానిపై స్పష్టత ఇచ్చింది. చిహ్నం ఎత్తు 24 మిల్లీ మీటర్ల కంటే ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువ ఉండకూడదని ప్రభుత్వం పేర్కొంది.ముఖ్యమంత్రి, మంత్రివర్గ సహచరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రభుత్వ కార్యదర్శులు,అడ్వొకేట్ జనరల్,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,అన్ని జిల్లాల కలెక్టర్లు,అన్ని జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధిపతులు,సచివాలయ మద్యస్థాయి అధికారులు అధికార చిహ్నం వినియోగించేందుకు అనుమతి ఉంది.స్వయం ప్రతిపత్తి సంస్థల అధిపతులు,కంపెనీలు, కార్పొరేషన్లు,సొసైటీలు. ట్రస్టులు,రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసిన పాలకమండళ్లు, కార్యనిర్వాహక ఆదేశాలతో ఏర్పాటైన పాలకమండళ్లు బి) ప్రైవేటు వ్యక్తులు/సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం వినియోగించు కునేందుకు అనుమతి లేదు.వీటిపై మాత్రమే చిహ్నన్ని ముద్రించాలి.

# మంత్రి బాలవీరాంజనేయస్వామికి వర్ల రామయ్య అభినందన

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డోలా బాలవీరాంజనేయస్వామిని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం చంద్రబాబు దళితులకు పెద్దపీట వేశారని, దళితులకు వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అందుకే దళిత బిడ్డల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడే సాంఘిక సంక్షేమశ్ఖాఖను దళిత ఎమ్మె బాలవీరాంజయనేయస్వామికి ఇవ్వటం గర్వకారణంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు ఇచ్చిన గురుతర బాధ్యతను గౌరవప్రదంగా భావించి దళిత బిడ్డల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని మంత్రికి సూచించారు. దళితులకు విద్యతోపాటు సమాజంలో గౌరవ ప్రదమైన జీవన మనుగడకు కృషిచేయాలని కోరారు. దళిత మంత్రిగా రాష్ట్ర సంక్షేమంతోపాటు దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషిచేసి సమాజంలోఎనలేని గౌరవాన్ని కైవసం చేసుకోవాలన్నారు.



# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తా : కలెక్టర్ సృజన



ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్‌గా బాద్యతలు చేపట్టిన సృజనను అభినందిస్తున్న కృష్ణా కలెక్టరర్ బాలాజీ

**విజయవాడ, జూన్ 26, ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఎన్‌టిఆర్ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతానని కలెక్టర్‌గా బాద్యతలు స్వీకరించిన డాక్టర్ గుమ్మళ్ళ సృజన పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌గా ఆమె బాద్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్న అనంతరం కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎన్‌టిఆర్ జిల్లాలోని పలువురు అధికారులు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2015-16లో ఇక్కడ సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన తాను మళ్ళీ ఇదే జిల్లాకు కలెక్టర్‌గా రావటం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను ముందుకు తీసుకువెళతాననా న్నరు. వర్షాకాలం ప్రారంభం కావటంతో మలేరియా, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉంటామన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటికి పరీక్షలు నిర్వహించి సురక్షిత తాగునీటిని ప్రజలకు అందిస్తామన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండార్కర్, డిఆర్ఓ శ్రీనివాసరావు, ఆర్డీఓ భవానిశంకర్ ఉన్నారు.

# ఉపాధ్యాయ బదలీల్లో రాజకీయ జోక్యం వద్దు

## - టీచర్లపై అనవసర యాప్‌ల భారం తగ్గించండి -పాఠశాల విద్య ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇకపై ఉపాధ్యాయ బదలీలు పారదర్శకంగా జరగాలని రాష్ట్ర, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలోచేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ బుధవారం సాయంత్రం సమీక్ష చేశారు. దాదాపు 3 గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. ఉపాధ్యాయుల బదలీల విషయంలో గతంలో మాదిరి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా విధి,విధానాలను రూపొందించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, అవసరమైన యాప్‌ల భారాన్ని తగ్గించి, పూర్తిస్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. రాబోయే సమీక్షలో మూసివేసిన పాఠశాలలకు సంబంధించినపూర్తి వివరాలను సమర్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంశంపై అధికారులను వాకబుచేశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పెద్దఎత్తున విద్యార్థులు బదలీ కావటానికి గల కారణాలు అన్వేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. దీంతోపాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యాప్రమాణాల పెంపునకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు. విద్యా ప్రమాణాల పెంపునకు దేశంలో అత్యుత్తమ విధానాలు ఎక్కడ అమలవుతున్నాయో అధ్యయనం చేసిన నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఈసందర్భంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాలవిద్యా వ్యవస్థలను మంత్రి ప్రస్తావించారు. రాయలసీయ ప్రాంతంలో ఎక్కడ పాఠశాలల కొరత ఉంది? ఎక్కడ నూతన పాఠశాలలు ప్రారంభించాలనే అంశాలపైనా ఈసమావేశంలో అధికారుల నుంచి వివరాలు తీసుకునాననరు. ఈ సమీక్షా సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్, స్కూల్ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రాత్రి పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేష్

# గన్నవరం టిడిపి మహిళానేత రమ్యకృష్ణ మృతి బాధాకరం: సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతికి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. షిర్డీ నుంచి గన్నవరానికి వస్తున్న రమ్యకృష్ణ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలుకోల్పోవటం బాధాకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దమనకాండను రమ్యకృష్ణ ధైర్యంగా ఎదుర్కొన్నారని, వైకాపా ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులతో రమ్యకృష్ణ కొన్ని రోజులపాటు అజ్ఞాతంలో ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు గుర్తుచేశారు. రమ్యకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులు సిఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమ్యకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

27-6P7exHMNWJQE.qxd:27-6P7exHMNWJQE.qxd 01/01/01 7:39 AM Page 1



# ఘనంగా శాకంబరి ఉత్సవాలు: ఇఒ


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూన్ 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో రాబోయే ఆషాడమాసం లో శాకంబరి ఉత్సవాలను నిర్వహించే క్రమంలో భక్తులకు అందించే సౌకర్యాలపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు బుధవారం అధికారులతో సమీక్షనిర్వహించారు. జూలై 19 నుండి 21వరకు జరిపే ఈ శాకంబరి ఉత్సవాల్లో వివిధ విభాగాలుచేపట్టాల్సిన అంశాలను ఇఓ సమీక్షించారు. ఈ సదర్భంగా ఇఓ మాట్లాడుతూ గతంలో పలువురు రైతులు, వ్యాపారులు, తదితరులు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమర్పించి శాకంబరి ఉత్సవాలను విజయవంతం చేశారని, అదేమాదిరి ఈ ఏడాదికూడా దాతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమర్పించి దేవస్థానం వద్ద రశీదు పొందాలన్నారు. అదేవిధంగా జగజ్జనని దుర్గమ్మకు ఆషాడమాసం సారె సమర్పణకు వచ్చే భక్తబృందాలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో, దేశంలో సమృద్ధిగా వర్షాలు పడి పాడిపంటలుతో ప్రజలంతా సుభిక్షంగా ఆనందాతిరేఖాలతో వర్ధిల్లాలని ఆకాంక్షతో ఈ శాకంబరి మాత ఉత్సవాలునిర్వహిస్తున్నామన్నారు. బాగ్యనగర్ శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ వారు జూలై 14న దుర్గమ్మకు బోనాలు, పట్టువస్త్ర సమర్పణ చేస్తారన్నారు. ఈ బోనాల సమర్పణలో పూజలునిర్వహించటానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ, ఏఇఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో నూతన కలెక్టర్ :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను బుధవారం నాడు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా గుమ్మళ్ళ సృజన దర్శించుకున్నారు. కలెక్టర్‌కు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ప్రతిపక్ష హోదా ఎందుకిస్తారు?

## - ఇది జగన్ అజ్ఞానమా? దురహంకారమా?
## - ఆ పదవిలేనిదే ప్రజాసమస్యలపై చర్చించరా?
## - మాజీ మంత్రి సి.రామచంద్రయ్య ధ్వజం



**అమరావతి,జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన ఎన్నికల్లో 11 సీట్లు మాత్రమే పొందిన జగన్‌మోహన్‌రెడ్డికి ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలట అని మాజీ మంత్రి సి.రామచంద్రయ్యఎద్దేవా చేశారు. ఆ హోదా ఉంటేనే ప్రజా సమస్యలను సమర్ధవంతంగా విన్పించగలరంటా అని పేర్కొన్నారు. అసెంబ్లీస్పీకర్ అయ్యన్నపాత్రుడికి జగన్ రాసిన లేఖలో ఓ వింత వాదన లేవనెత్తారన్నారు. అసంబద్ధమైన వాదన చేశారని అన్నారు. జగన్ తన పార్టీ శాసన సభ్యులు 10 మంది కలిసి నాయకుడిగా ఎన్నుకున్నట్టు ప్రొటెం స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి కదా. అని పేర్కొన్నారు. ఆ లేఖ ఇవ్వనపుడు మిమ్మల్ని వైఎస్సార్సీసి లెజిస్లేచర్ పార్టీ నాయకుడని ప్రొటెంస్పీకర్ ఎలా గుర్తిస్తారు? అని ప్రశ్నించారు. మీరు అధికారికంగా లేఖ ఇవ్వనప్పటికీ, గతంలో సిఎం పదవి నిర్వహించారు కనుక మిమ్మల్ని మంత్రులు తర్వాత పిలిచారని ఆయన గుర్తుచేశారు. నిజానికి, ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిన గౌరవం అన్నారు. ప్రధాన ప్రతిపక్షనేతగా గుర్తింపు ఇవ్వటానికి 10శాతం సీట్లు ఉండాలనే నిబంధన లేదు అని అన్నారు. కానీ 10శాతం సీట్లు రాకున్నా ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే రూల్‌గానీ, నిబంధన గానీ ఉన్నదా? అని నిలదీశారు. ఉంటే దాన్ని ఎందుకు మీరు మీ లేఖలో ఉదహరించలేదని ప్రశ్నించారు. స్పీకర్‌ప మిమ్మలిన దుర్భాషలాడాలరని అన్నారని, స్పీకర్‌కాక ముందు ఆయన చేసిన రాజకీయ వ్యాఖ్యల్ని ఆయన స్పీకర్ అయిన తర్వాత చేసినట్టుగా మాట్లాడటం వాస్తవాలను వక్రీకరించినట్టే అని రామచంద్రయ్య పేర్కొన్నారు. జగన్ ఎపుడూ ప్రజాస్వామ్య సూత్రాలను పాటించలేదని, రూల్స్ ఆఫ్ లా అనేది ఆయన డిక్షనరీలోనే లేదన్నారు. జగన్‌కు నిజంగా ప్రజా సమస్యలను సభలో సమర్ధవంతంగా లేవనెత్తాలంటే.. ఎక్కడ, వేవిధంగా కూర్చున్నాం. అన్నది ముఖ్యంకాదన్నారు. గతంలో కమ్యూనిస్టులు, ఇండిపెండెంట్లు ఎలాంటి హోదా లేకున్నా, సమర్ధవంతంగా తమ బాధ్యతలనునిర్వహించి, ఉత్తమ పార్లమెంటేరియన్లుగా గుర్తింపు పొందారని గుర్తుచేశారు.

**బిజెపికి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పగలరా?:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమితో తలపడి ఓడిపోయిన జగన్ తమ మగ్గురు లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్ ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలనే నిర్ణయం తీసుకున్నారని, దీనికి కారణం చెప్పగలరా? అని ప్రశ్నించారు. బిజెపి,

కాంగ్రెస్‌కు వ్యతిరేకం అయినపుడు మీరు తటస్థంగా ఎందుకు ఉండటం లేదని , ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. పార్టీని ప్రైవేటు లిమిటెడ్‌గా నడపటం వల్లనే ఓటమి ఎదురైందని గుర్తించుకుండా, ఇంకా ఆ పద్ధతిలోనే ముందుకు వెళ్తున్నారని అన్నారు. దీన్ని అజ్ఞానం అనాలా? దురహంకారం అనాలా? జగన్‌రెడ్డి అంటూ రామచంద్రయ్య వ్యాఖ్యానించారు.

# పాత వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలి

## - సిఎం చంద్రబాబుకు ఎపి విఆర్‌ఒల లేఖ

**విజయవాడ, జూన్ 26, పభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలోపెట్టుకుని వెంటనే రైతులకు ఇబ్బందులు లేకుండా రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఎల్పీఎం, జాయింట్ ఎల్‌పిఎం వల్ల రైతులకు సంబంధించిన క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పాత వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలని ఏపి సిఎం చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెఏఙ్యు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర లేఖ ద్వారా వినతి పంపారు. రైతులందరూ రీ సర్వేపై అసంతృప్తిగా వున్నందున వెంటనే రీసర్వే రద్దు చేయాలని కోరారు. దీనికి సంబంధించి ఉన్నతస్థాయిలో చేయాల్సిన ఉన్నతాధికారులు ప్రస్తుత రెవెన్యూ లో ఎవరూ లేనందున వెంటనే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రెవెన్యూ, మరియు సిసిఎల్‌ఏ మరియు అడిషనల్‌సిసిఎల్‌ఏ సెక్రటరీ మరియు ఇతర రెవెన్యూ సిబ్బందిని ప్రక్షాళన చేసి మంచి అధికారులను వెంటనే నియమించాలని వినతించారు.

చాలాకాలంగా రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున రెవెన్యూ డిపార్ట్‌మెంట్లో, సిసిఎల్‌ఏలో ప్రక్షాళన చేసి మంచి అధికారులను నియమించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలు తీర్చాలని పేర్కొన్నారు.

# ప్రతిపక్ష హోదాకోసం జగన్ లేఖరాయటం సిగ్గుచేటు

## - మొత్తం సభ్యుల్లో 10వ వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా అనే సంగతి తెలియకపోవటం బాధాకరం - మీడియా సమావేశంలో కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి


బుధవారం మీడియాతో ఎమ్మెల్యే మాధవిరెడ్డి

**అమరావతి, జూన్26, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి జనాలకు ముఖం చూపించలేకే కుయుక్తులకు తెరలేపారని, ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్‌కు లేఖ రాస్తున్నారని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి అన్నారు. అసలు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఒకసారి ఎంపి, ఒకసారి సిఎంగా పనిచేసిన జగన్‌రెడ్డికి అసెంబ్లీ నిబంధనలపై కనీస అవగామన లేదని ఆమె ధ్వజమెత్తారు. బుధవారం టిడిపికేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సిగ్గులేకుండా ప్రతిపక్ష హోదాను అడుగుతున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఉంటేనే అసెంబ్లీలోకి అడుగుపెడతారా? సిఎం అయితేనేగానీ జగన్‌రెడ్డి అసెంబ్లీలోకి రారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై గళమెత్తకుంటే ఆయన్ని ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకుఏమని సమాధానం చెబుతారు? అని నిలదీశారు. మాజీ సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్‌కు లేఖ రాయటం చూస్తే ఆయనకు రాజ్యాంగంపై ఎలాంటి అవగాహన లేదని స్పష్టమవుతోందని అన్నారు. మొత్తం సభ్యుల్లో 10శాతం ప్రతిపక్షానికి ఉండాల్సిన అవసరం లేదని లేఖరాయటమే దీనికి ఉదాహరణ అని అన్నారు. రూ0ల్ నెంబర్ 56 క్లాజ్ నెంబర్ సిలో క్లియర్‌గా రాశారన్నారు. మొత్తం సభ్యుల్లో 10వ వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందని, ప్రజలకు ముఖం చూపించే ధైర్యం లేకే జగన్‌రెడ్డి రకరకాల కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. ప్రతిపక్ష హోదాకు 10శాతం సభ్యులు ఉండాల్సిన అవసరం లేదనటం జగన్‌రెడ్డి దిగజారుడుతనంకు నిదర్శనమని అన్నారు. జగన్‌రెడ్డి ప్రజల కోసం పనిచేయకుండా అధికారం ఉంటేనే పనిచేస్తాననటం దారుణమని పేర్కొన్నారు.

1994లో 26 సీట్లు గెలవటంతో జనార్ధన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, ప్రమాణ స్వీకారంలో ఆయన్ని ఆల్ఫాబిటికల్ ఆర్డర్‌లోనే పిలిచారన్నారు.కానీ నేడు టిడిపి ప్రభుత్వం, మాజీ సిఎంగా జగన్‌రెడ్డిని గౌరవించి మంత్రుల ప్రమాణస్వీకారం చేసిన వెంటనే జగన్ చేత ప్రమాణం చేయించిందన్నారు. ఈ జ్ఞానం కూడా లేకుండా జగన్‌రెడ్డి చూపించటం లేదన్నారు. 2014 నుంచి 2019 వరకు పార్లమెంట్ కాంగ్రెస్‌కు తగినన్ని సీట్లు రాకపోవటంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్నారు. ఇది భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న రూల్ అన్నారు. ఇన్ని రోజులు రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన జగన్‌రెడ్డి కోసం భారత రాజ్యాంగం మార్చి కొత్త రాజ్యాంగం రాస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పటం సిగ్గుచేటని అన్నారు. స్పీకర్ ఎన్నిక రోజు కూడా వైకాపా నేతలు ఒక్కరు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. దాచుకోవటం, దోచుకోవటానికి తప్ప, ప్రజా సేవకోసం వచ్చిన పార్టీ వైకాపా కాదని ప్రజలు గమనించారన్నారు. లేఖ రాసి సానుభూతి కొట్టేసి ప్రజల్లోకి వెళ్లటానికి జగన్ నాకాలు ఆడుతున్నారని అన్నారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ఏనాడూ జగన్‌రెడినడ పట్టించుకన్న పాపాన పోలేదన్నారు. నేడు సాకులతో జగన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా కుయుక్తులు పన్నటం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇకనైనా జగన్‌రెడ్డి అధికార భ్రాంతి నుంచి బయటకు వచ్చి ప్రజల సమస్యలను పట్టించుకోవాలన్నారు. జగన్‌పాలనలో నష్టపోని వ్యక్తి ఎవరూ లేరని, అందుకే జగన్‌రెడ్డిపై దాడులుచేస్తున్నారని అన్నారు.

అందుకే ఆయన కట్టుకున్న ప్యాలెస్‌లకు కంచె పెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవిరెడ్డి పేర్కొన్నారు.



# రథం పేరుతో వేల కోట్లు స్వాహా చేసిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు

## - కార్మికశాఖ మంత్రి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26, ప్రభాతవార్త :** ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజా దర్బార్ నిర్వహించారు. దేవస్థానం ఆలయ ఈఓ తారకేశ్వరరావు, ఇద్దరు సిబ్బందిపై భక్తులు పలు అవినీతి ఆరోపణలు చేశారు. ఆలయానికి పిలిచే టెండర్లు, ఆలయ ప్రాంగణంలో దుకాణాలు యజమానుల నుంచి భారీ మొత్తం సొమ్ములు వసూలు చేసి స్వాహా చేశారని పలువురు మంత్రికి ఫిర్యాదు చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఆలయంలో అవినీతికి అంకురార్పణ చేశారని రథం తయారీలో భారీ అవినీతి జరిగిందని దాతలు సొమ్ముతో రథాన్ని తయారు చేసి మాజీ మంత్రి వేణు పేరు శిలాఫలకంపై ఎలా వేశారు..అంటూ ఇఓను మంత్రి సుభాష్ నిలదీశారు. రథం నేనే నిర్మిస్తానని చెప్పి వేలకోట్లు మాజీ మంత్రి వేణు దండుకున్నారని మంత్రి సుభాష్ ఆరోపించారు.మాజీ మంత్రి వేణు ఇంట్లో జరిగే ప్రతీ కార్యక్రమానికి దేవస్థానం వంటశాల నుంచే ఆహార పదార్థాలు సరఫరా చేయడంపై ఇఓను మంత్రి సుభాష్ నిలదీశారు. భీమేశ్వరస్వామి ఆలయాన్ని అవినీతిమయంగా అధికారులు మార్చేశారని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసి విచారణ జరుగుతుందని మంత్రి సుభాష్ అన్నారు. అవినీతి పరులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని విచారణ జరిపి ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవినీతి నిర్మూలన ద్రాక్షారామ నుంచే శ్రీకారం చుట్టామని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రాపురం నియోజకవర్గంలో అవినీతి జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. తొలుత మంత్రి సుభాష్ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సప్త గోదావరిని మంత్రి సుభాష్ పరిశీలించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలి

## -అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవ సదస్సులో ప్రతిజ్ఞచేసిన విద్యార్థులు


జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తున్న నందిగామ ఏసిపి డాక్టర్ రవికిరణ్, వేదికపై పోలీస్, వైద్యాధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు.

**జగ్గయ్యపేట, జూన్ 26, ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని విద్యార్థినీ, విద్యార్థులు, యువత ప్రతిజ్ఞచేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. కోదాడ రోడ్‌లోని విశ్వభారతి డిగ్రీ కళాశాల, జెఆర్‌సి విద్యాసంస్థలు, మండవ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఆయా విద్యాసంస్థలు, పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహించారు. నందిగామ ఏసిపి డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ సాక్ష్యం సుస్పష్టంగా ఉంది, ముందస్తు నివారణ చర్యలకు కృషిచేద్దాం అనే నినాదంతో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన మనుషుల మానసిక స్థితిపై కలిగే చెడు ప్రభావాలు సమాజంపై, కుటుంబాలపై తీరని గాయాలు చేస్తాయని, ఈదుష్ప్రభావాలను పారద్రోలేందుకు విద్యా వంతులంతా కంకణధారులు కావాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం చేపట్టిన చట్టపరమైన కార్యక్రమాలు, అమలుచేస్తున్న చట్టాలు, కుటుంబాలు ఏవిధంగా పతనం అవుతున్నాయనే అంశాలపై సదస్సులో వక్తలు ఆసక్తిదాయకంగా ప్రసంగించారు. సదస్సులో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞచేయించారు. కార్యక్రమాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్ మణికంఠరెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ జి సునీల్‌కుమార్, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసు అధికారులు, ఎస్‌ఐ పద్మారావు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ హరీష్, విద్యాసంస్థల ప్రతినిధులు.

# శాసనసభలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఫ్లోర్‌లీడరుగా మాత్రమే ఉంటారు : మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఫ్లోర్‌లీడరుగా మాత్రమే ఉంటారని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.ఇప్పటి నిబంధనలను అనుసరించి ఆయనకు ఎట్టి పరిస్థితుల్లో ప్రతిపక్ష హోదా రాదన్నారు.ప్రతిపక్ష హోదాకు 10శాతం సీట్లు ఉండాలనే నిబంధన ఎక్కడా లేదంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి మాజీ సీఎం జగన్ లేఖ రాసారు.బుధవారం ఈ అంశంపై స్పందించిన మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా రావాలంటే జగన్‌కు మరో 10ఏళ్ళు పడుతుందన్నారు.జగన్‌కు అత్యంత ఆప్తుడైన కేసీఆర్ కుడా గతంలె తెలంగాణా అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రతిపక్షహోదా ఇవ్వలేదన్న విషయం గుర్తు చేసుకోవాలన్నారు.స్పీకర్‌కు జగన్ లేఖ రాసి బెదిరించే ప్రయత్నం చేసారన్నారు. ప్రతిపక్షనేత కావడం తన హక్కు అనే తరహాలో జగన్ లేఖ రాయడం సరికాదన్నారు.మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చిటికేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఉండదంటూ మిడిసిపడ్డారు.ఇప్పుడు ఏమైంది,శాసనసభ సాక్షిగా 10శాతం నిబందన అప్పట్లో ప్రస్తావించారు.ఇప్పుడు మీ దగ్గరకు వచ్చేటప్పటికి ఆ నిబంధన లేదంటారా ?.ప్రజలు అధికారం తీసేసినా కొసరు అధికారం కోసం పాకులాడున్నట్లుంది మీ వ్యవహారం.ప్రతిపక్ష హోదాతో కేబినేట ర్యాంకు వస్తుంది. దానితో జులుం చేయవచ్చు ననుకుంటున్నారేమో, ఆ ధోరణి మార్చు కొండి, ఇప్పుడైనా ప్రజల గురించి గురించి ఆలోచించండి. సభలో మీరు మాట్లాడాల నుకుంటే, అందరి సభ్యుల్లాగే మీకు మాట్లాడే హక్కు ఉంటుంది. పార్లమెంట్‌లో ఉపేంద్రను ప్రతిపక్షనేతగా గుర్తించలేదు, ఫ్లోర్ లీడరుగానే ఆయన ఉన్నారు. 1994లో ప్రతిపక్షనేతగా పీజెఆర్‌లేరు. అప్పుడు సీఎల్పీనేతగా విజయభాస్కర్‌రెడ్డిగా ఉన్నారు.కాంగ్రెస్ ఫ్లోర్ లీడరుగా అప్పటి స్పీకరుగా గుర్తించారు.బాబురావు, పిజెఆర్ సీఎల్పీ ఉపనాయకులుగా ఉన్నారు.ఇవన్ని రికార్డులో ఉన్నాయన్నారు.జగన్ ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తించాలన్నారు. ప్రతిపక్షహోదా కూడా ఇవ్వకూడదన్నది ప్రజా నిర్ణయం అన్నారు.అసెంబ్లీ రూల్ బుక్స్ చదివితే అన్ని విషయాలు తెలుస్తాయి,ప్రతిపక్ష హోదాపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అధికార పార్టీగా మేము హుందాగా స్పందించాం. మంత్రులతో పాటు మీతో ప్రమాణం చేయించామన్నారు.ఈ విషయాన్ని మీచు హర్షించే స్థితిలో లేకపోవడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా శాసనసభలు,పార్లమెంటులో పాటించే నిబంధనలను జగన్ తెలుసుకోవాలన్నారు. ప్రతిపక్షహోదా కోసం రాసిన లేఖ సలహాదారు సూచనల మేరకు రాసారా ? అని ప్రశ్నించారు.ఇప్పటికైనా మారండి ఆ సలహాదారుల సూచనలు తీసుకుంటే మునిగిపోతారు.మద్యం,ఇసుక ఖాతాల పుస్తకాలే కాదు,శాసనసభా .పార్లమెంటరీ నిబంధనలు ఉండే కౌల్ అండ్ షక్దర్ పుస్తకం అసెంబ్లీ రూల్‌బుక్ చదవాలి.ఓనమాలు కుడా చూసుకోకుండా మీతో లేఖ రాయించారు.

10శాతం సీట్లు లేకుండా ఎలా ప్రతిపక్ష హోదా వస్తుంది.జగన్ మీరు మారండి, శాసనసభలో అనేకంశాలపై చర్చలు చేయండి. ప్రభుత్వానికి మంచి సూచనలు చేయండని వ్యాఖ్యానించారు.

# పోలవరం పరిశీలనకు 29న విదేశీప్రతినిధులు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట నిర్మాణం విషయంలో ఏపీ ప్రభుత్వం వేగం పెంచింది.ఇటీవలే సీఎం చంద్రబాబునాయుడు,జలవనరులశాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులతో కలిసి ప్రాజెక్టను పరిశీలించారు.ఈ సందర్భంలో డయాఫ్రం వాల్ దెబ్బతిన్న పరిస్థితిని గమనించారు.ఈ వాల్‌కు అనుసంధానంగా నిర్మాణం చేపట్టడమా,కొత్తగా వాల్ నిర్మించడమా అనే అంశాలపై అధికారులతో సమీక్షించారు.డయాఫ్రమ్ వాల్ కొత్తగా నిర్మిస్తే రూ.600కోట్లు అవుతుందనే అభిప్రాయం అధికార వర్గాల నుంచి వ్యక్తమైనట్లు సమాచారం.పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను విదేశీ కంపెనీ ఆధ్వర్యంలోనే అత్యున్నత సాంకేతిక నిపుణుల సూచనలకు అనుగుణంగా నిర్మించారు.ఇప్పుడు ఈ నిర్మాణానికి సంబంధించి విదేశీ సాంకేతిక నిపుణలు ఉండాలనే భావన సమీక్షా సమావేశంలో ఏర్పడింది.అందుకే విదేశీ సాంకేతిక నిపుణులను పిలిపించాలని ప్రభుత్వం భావించింది.ఇందులో భాగంగా ఈ నెల 29న అమెరికా,కెనడా నుంచి నలుగురు నిపుణులు పోలవరం ప్రాజెక్టుకు చేరుకుంటారు.పోలవరం ప్రాజెక్ట నిర్మాణ పరిస్థితులు.పనుల ప్రారంభానికి సంబంధించి ఈ నలుగురు నిపుణులు ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు ఇస్తారు.

పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పుడున్న సాంకేతిక అంశాలను పరిష్కరించుకుని నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతుంది.

# మాజీ ఎంపి ఎంవీవీకి హైకోర్టులో చుక్కెదురు


:మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు హైకోర్టులో చుక్కెదురైంది.హయగ్రీవ సంస్థకు చెందిన భూముల వ్యవహారంలో విశాఖపట్నం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో నమోదయిన కేసు విషయంలో ఆయనకు అరెస్ట్ చేయకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కేసు ఎఫ్ఐఆర్ దశలో ఉన్నందున అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రతివాదులైన పోలీసులు, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఓయూ పేరిట ఖాళీ పత్రాలపై సంతకాలు తీసుకొని విశాఖ జిల్లా ఎండాడ గ్రామంలోని తమ విలువైన భూములు కాజేసేందుకు ప్రయత్నించారంటూ హయగ్రీవ్ ఇన్‌ఫ్రాటెక్‌కు చెందిన సీహెచ్ జగదీశ్వరుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆరిలోవ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. దీనిలో తనపై నమోదయిన కేసును కొట్టేయాలని మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది వైవీ రవిప్రసాద్ వాదనలు వినిపించారు. సివిల్ వివాదాన్ని క్రిమినల్ కేసుగా మార్చడానికి వీల్లేదన్నారు. అరెస్టు నుంచి పిటిషనర్‌కు రక్షణ కల్పించాలని కోరారు. ఈ వాదనలను తోసిపుచ్చిన న్యాయమూర్తి..ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని స్పష్టం చేశారు.

# పదవిలో కొనసాగుతున్న ఆరుగురు విశ్రాంత ఐఏఎస్ అధికారుల రాజీనామాలను ఆమోదించిన ఎపి ప్రభుత్వం

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రిటైర్ట్ అయిన తరువాత కుడా గత పలు కీలక హోదాల్లో విధులు నిర్వహించిన ఆరుగురు ఐఏఎస్ అధికారుల రాజీనామాలను ఏపీ ప్రభుత్వం ఆమోదించింది.ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రిటైర్ అయినప్పటికి ఎక్స్‌టెన్షన్‌పై ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారిని ఈ నెల26లోపు రాజీనామా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను అనుసరించి ముఖ్యమంత్రికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉన్న సమీర్‌శర్మ,12వ పీఆర్సీ కమీషనర్ ఉన్న మన్మోహన్‌సింగ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వై.మధుసూధనరెడ్డి,రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి.విజయ్‌కుమార్, అటవీశాఖ అదనపు ముఖ్య సంరక్షణాధికారి కె.గోపినాథ్,ఏపీ విభజన అంశాల సలహాకమిటీ ఎక్స్ అఫీషియో ముఖ్యకార్యదర్శి ఎల్.ప్రేమచంద్రారెడ్డి.

# ఐఏఎస్ ఉద్యోగానికి శ్రీనివాసరాజు విఆర్ఎస్

## - భవిష్యత్తు కార్యాచరణపై అనుచరుల్లో చర్చ

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో ఉన్నతమైన ఐఏఎస్ ఉద్యోగానికి పుత్తూరు రాచపాళ్యంకు చెందిన మాజీ టిటిడి జెఇఓ కెఎస్ శ్రీనివాసరాజు స్వచ్ఛంద పదవీవిరమణ (విఆర్ఎస్)తీసుకున్నారు. ఆయన ఉన్నఫళంగా తన ఉద్యోగాన్ని వదలుకోవడం వెనుక భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని అభిమానులు, అనుచరుల్లో చర్చ మొదలైంది. 2001 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కెఎస్ శ్రీనివాసరాజు చిత్తూరు జిల్లా పుత్తూరు రాచపాళ్యం ప్రాంతానికి చెందిన వాసి. 2011 ఏప్రిల్‌లో ఆయన తిరుమల తిరుపతి దేవస్థానమ్‌ల తిరుమల జెఇఒగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుండి ఆయన తిరుమలలో తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ఆ తరువాత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రభుత్వ హయాంలో సుదీర్ఘకాలం 2019వరకు తిరుమల జెఈఓగా కొనసాగారు. తిరుమలకు వచ్చిన భక్తులకు,ప్రముఖులకు సంతృప్తికర దర్శనాలు కల్పించి, మంచి అధికారిగా పేరుతెచ్చుకున్నారు. 2019లో రాష్ట్రంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతో తిరుమల జెఇఒ పోస్టు నుండి తెలంగాణా రాష్ట్రానికి బదిలీపై వెళ్ళారు. అక్కడ దాదాపు ఐదేళ్ళకుగాపైగా పలు హోదాల్లో పర్యాటకశాఖ, రోడ్డుభవనాలశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా సేవలందించారు. ఏ హోదాలో ఉన్న ఆయన తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్నారు. గతంలో టిటిడి ఈఓగా వస్తారని ఆయన అనుచరులు భావించారు. అయితే ఆయన తనదైన శైలిలో మంచి అధికారిగా పాలన చేయడం ప్రత్యేకత. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ టిడిపి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తుండటంతో ఐఏఎస్ పదవికి విఆర్ఎస్ ఇవ్వడం పెద్ద చర్చ సాగుతోంది. మరీ ఆయన భవిష్యత్తు కార్యాచరణ ఏంటనేది తెలియాల్సి ఉంది. ఆయన తిరుమల జెఇఒగా పలు కీలక నిర్ణయాలు, మార్పులు, అభివృద్ధి పనులు చేపట్టారు.

# పాక్‌తో భారత్ ఢీ



## జులై 19న రెంటి మధ్య తొలి పోరు
## 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్
## మహిళల టి 20 ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ మహిళా జట్టు తొలిసారి తలపడనుంది. మహిళల టీ 20 ఆసియా కప్ టోర్నీ టైటిల్ మ్యాచ్‌ల్లో భాగంగా పాక్, భారతన మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌తో డిఫెండింగ్ ఛాంపియన్ భారత మహిళల జట్టు ఆసియా కప్ టీ 20 టైటిల్ వేటను ఆరంభించనుంది. దీనికి సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. జూలై 19వ తేదీ నుండి 28వ తేదీ వరకూ శ్రీలంకలోని దంబుల్లా నగరంలో ఈ టోర్నీ జగరనుంది. ఈ టోర్నీలో మొత్తం 8 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్తాన్, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్, నేపాల్, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియా జట్లు ఉన్నాయి. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం భారత్ జట్టు 21వ తేదీన యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్‌తో, 23వ తేదీన నేపాల్‌తో ఆడతాయి. రెండు గ్రూప్‌ల్లో తొలి రెండు స్తానాల్లో నిలిచిన జట్టు సెమీ ఫైనల్‌కు చేరతాయి. ఈ టోర్నీలో భాగంగా జూలై 19వ తేదీన ఇండియా-పాకిస్థాన్ మధ్య రాత్రి 7 గంటలకు తొలిపోరు ప్రారంభం కానుండగా, 20వ తేదీన మలేషియా-థాయల్‌లాండ్ మధ్య రెండో మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు, 20వ తేదీన శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య రాత్రి 7 గంటలకు, 21న ఇండియా-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్‌తో మధ్యాహ్నం 2 గంటలకు, అదే రోజు రాత్రి 7 గంటలకు పాకిస్థాన్-నేపాల్ మధ్య, 22వ తేదీన శ్రీలంక-మలేషియా మధ్య మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 7 గంటలకు బంగ్లాదేవ్-థాయ్‌లాండ్ మధ్య, 23వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాకిస్థాన్-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ మధ్య, రాత్రి 7 గంటలకు ఇండియా-నేపాల్ మధ్య, 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బంగ్లాదేశ్-మలేషియా మధ్య, రాత్రి 7 గంటలకు శ్రీలంక-థాయ్‌లాండ్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్-1, రాత్రి 7 గంటలకు సెమీ ఫైనల్-2 జరుగనుండగా, 28వ తేదీ రాత్రి 7 గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.



## వన్డే బ్యాటింగ్స్‌లో టాప్ 10లో మంధాన, హర్మన్ ప్రీత్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ రాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ స్టార్ స్మృతి మంధాన, హర్మన్ ప్రీత్ కౌర్ టాప్-10లో ఉన్నారు. గత వారం మూడో స్థానంలో ఉన్న స్మృతి ఒక స్థానం పడిపోయి నాలుగో ర్యాంక్‌లో నిలువగా, హర్మన్ ప్రీత్ రెండు స్థానాలు ఎగబాకి తొమ్మిదో ర్యాంక్‌కు చేరుకుంది. కాగా అగ్రస్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన నటాలీ స్కివర్ బ్రంట్ 772 రేటింగ్‌లో కొనసాగుతోంది. రెండో స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్ట్ 756 రేటింగ్‌తో, మూడో స్థానంలో శ్రీలంకు చెందిన చమారీ ఆటపట్టు 755 రేటింగ్‌తోను, 738 రేటింగ్‌తో ఇండియ బ్యాటర్ స్మృతి మంధాన నాల్గవ స్థానంలో, 704 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన బెత్ మూనీ 5వ స్థానంలో, 689 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన ఇలేసే ప్రే 6వ స్థానంలో, 683 రేటింగ్‌తో దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్ 7వ స్థానంలో, 663 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన అల్సా హెలే 8వ స్థానంలో, 648 రేటింగ్‌తో ఇండియాకు చెందిన హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, 647 రేటింగ్‌తో వెస్టిండీస్‌కు చెందని హెలే మాథ్యూస్ 10 స్థానంలో ఉన్నారు.




## ఆసియా ఛాంపియన్‌కు భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్-2024 టోర్నీలో ఆడేందుకు భారత్ తన జట్టును ఎంపిక చేసింది. ఈ నెల 28వ తేదీ నుండి ఇండోనేషియా వేదికగా ఈ బ్యాడ్మింటన్ టోర్నీలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన జట్టును ప్రకటించింది. సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి 18 మందితో కూడిన జట్టును వెల్లడించింది. సీనియర్ షట్లర్ తన్వి శర్మ ఈ జట్టుకు నాయకత్వం వహించనుంది. సింగిల్స్‌లో ప్రణయ్ శెట్టిగార్, అలీషా నాయకర్, ధ్రువ్ నెగి, నవ్య కందేరీలపై అంచనాలు ఉన్నాయి. ఈ టోర్నీలో మిక్స్‌డ్ టీమ్ కేటగిరిలో భారత్ ఆతిథ్య ఇండోనేషియా, వియత్నాం, ఫిలిఫ్పీన్స్ జట్లతో కలిసి గ్రూప్-సిలో ఉంది. తొలి మ్యాచ్‌లో వియత్నాంతో భారత్ షట్లర్లు తలపడనున్నారు. టీమ్ ఈవెంట్ తర్వాత వ్యక్తిగత ఈవెంట్ ప్రారంభం కానుంది. అసోసియేషన్ ప్రకటించిన జట్లలో గర్ల్స్ సింగిల్స్ టీమ్‌లో తన్వి శర్మ, నవ్య, అలీషా నాయక్, ఆదర్శని శ్రీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్గవ్ రామ్-వెన్నెల, వంశ్ దేవ్-శ్రావణి, బాయ్స్ సింగిల్స్‌లో ప్రణయ్, ధ్రువ్, రౌనక్ చౌహాన్, ప్రణవ్ రామ్, బాయ్స్ డబుల్స్‌లో అర్ష్ మహ్మద్-సంస్కర్ సరస్వత్, భార్గవ్ రామ్-విశ్వ తేజ ఉన్నారు.

# సెంచరీలు లేని టి 20

### ఈ సీజన్‌లో బౌలర్లదే ఆధిపత్యం
### నిస్సహాయంగా బ్యాటర్లు
### గత వరల్డ్ కప్పుల్లో శతకాలు నమోదు



**ఢిల్లీ:** ఈ ఏడాది ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ బ్యాటర్లు ఎవరూ సెంచరీలు చేయలేకపోయారు. ఇంకో మూడు మ్యాచ్‌లతో ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9 ముగియనుంది. ఈ నెల 29న బార్బడోస్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో విశ్వ విజేత ఎవరో తేలిపోనుంది. సాధారణంగా టీ 20 అనగానే బ్యాటర్ల ఆధిపత్యం కనిపిస్తుంది. కానీ ఈ ఎడిషన్‌లో బ్యాటర్ల ఆధిపత్యం ఎక్కడా కనిపించడం లేదు. కేవలం బౌలర్లదే పై చేయి అయింది. ఇప్పటి వరకూ వరకూ ఒక్క బ్యాటరు కూడా సెంచరీ చేయలేదంటే ఈ వరల్డ్ కప్ టోర్నీలో బ్యాటర్ల నిస్సాహాయత ఏపాటిదో అర్థమవుతోంది. అసలు ఈ ఎడిషనల్‌లో ఎవరైనా ఒక్క సెంచరీ అయినా కొడతారా అనేదానిపై ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో పలువురు బ్యాటర్లు శతకాలు నమోదు చేశారు. 2007లో తొలిసారి జరిగిన టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో 117 పరుగులతో మొదటి సెంచరీని బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్ నమోదు చేశాడు. ఈ టోర్నీ మొత్తంగా 2 మ్యాచ్‌ల్లో 117 పరుగులు చేసి టీ ప్రపంచ కప్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా రికార్డుకెక్కాడు. అలాగే 2009లో జరిగిన రెండో ఎడిషన్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేదు. కేవలం 96 పరుగులు చసి అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా శ్రీలంకకు చెందిన దిల్షాన్ ఉన్నాడు. 2010 మూడో ఎడిషనల్‌లో భారత్ ప్లేయర్ సురేశ్ రైనా 101 పరుగులు, శ్రీలంక ఓపెనర్ మహేల జయవర్ధనే 100 పరుగులతో సెంచరీ చేశారు. ఇక 2012 నాల్గవ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బ్రెండన్ మెక్లమ్ 123 పరుగులతో శతకం బాదాడు. 2014 వరల్డ్ కప్‌లో 5వ ఎడిషనల్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ అలెక్స్ హెల్స్ 116 పరుగులు, పాకిస్థాన్ ప్లేయర్ షాజాద్ అహ్మద్ 111 పరుగులతో సెంచరీ చేశారు. 2016, 6వ ఎడిషన్‌లో బంగ్లాదేవ్‌కు చెందిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ 103 పరుగులు, వెస్టిండీస్ ఓపెనర్ క్రిస్ గేల్ 100 పరుగులు బాదారు. 2021లో జరిగిన 7వ ఎడిషన్ వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ కెప్టెన్, వికెట్ కీపర్ జోస్ బట్లర్ 101 పరుగులు చేసి సెంచరీ కొట్టాడు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2022, ఎడిషన్ 8లో న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిఫ్స్ 104 పరుగులు చేసి సెంచరీ బాదాడు. అయితే ఈ 9వ ఎడిషన్‌లో ఇప్పటి వరకూ ఏ బ్యాటర్ కూడా సెంచరీ చేయ లేదు. ఇంకా ఈ ఎడిషన్‌లో మిగిలి ఉన్న 3 మ్యాచ్‌ల్లో అయినా ఒక్కరైనా సెంచరీ చేస్తారేమో వేచి చూడాల్సిందే.

## దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు భారత్ రెడీ



**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో మహిళల వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మహిళా జట్టు మరో మ్యాచ్ కోసం రెడీ అవుతోంది. అదే జట్టుతో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కోసం సిద్ధమవుతోంది. ఈ చారిత్రా త్మక టెస్టు మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య ఈ నెల 28వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్యాన్స్‌కు ఉచితంగా ఎంట్రీ ఇవ్వనుంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మహిళా క్రికెట్ పట్ల ఆదరణ పెంచేందుకు ఈ నిర్ణం తీసుకున్నట్లు తెలిపింది. అదే విధంగా దక్షిణాఫ్రికా-భారత్ మహిళా జట్ల మధ్య మూడు టీ 20ల సిరీస్ కూడా ఇదే వేదికలో జరగనుంది. ఈ సిరీస్ జూలై 1 నుండి ప్రారంభం కానుంది.

# టోల్ వసూళ్లపై గడ్కరీ కీలక వ్యాఖ్యలు..




**న్యూఢిల్లీ, జూన్ 26:** టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. 'మీరు మంచి సేవలు అందించ లేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొ ద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించారు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్ల పై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయ కులుగా మేం ప్రజల ఆగ్రహా నికి గురికావాల్సి వస్తుంది అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆల స్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచిం చారు. శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5వేల కిలోమీటర్ల రహదారుల పై ఈ టోల్ విధానాన్ని అందుబాటు లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అను మతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్ ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉం టుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సి న అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి 10 వేల కోట్ల రూపాయలు అదనపు ఆదాయం సమకూర నుందని గడ్కరీ తెలిపారు.

## డిఇఇ డెవలప్‌మెంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జూన్ 26:** డిఇఇ డెవలప్ మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో బుధవారం ఎంట్రీ ఇచ్చింది. ఎన్ఎస్ఇలో 67శాతం ప్రీమియం ధర రూ.339 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.203కి విక్రయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దర ఖాస్తులో షేర్లను పొందిన వ్యక్తులు బుధవారం లిస్టింగ్‌తో భారీ లాభాలను అందుకున్నారు. ఇదే క్రమంలో డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ షేర్లు బిఎస్ఇలో ఒక్కోటి 60.10 శాతం ప్రీమియం రేటు రూ.325 వద్ద జాబితా చేయబడ్డాయి. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో కంపెనీ షేర్లు మరో 7శాతానికిపైగా పెరిగి రూ.365.70కి చేరుకున్నాయి. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 19న ప్రారంభమై జూన్ 21న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా 418.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి 1988లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా పైపింగ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 7 తయారీ యూనిట్లున్నాయి. డిఇఇ




డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ మొత్తం 103.03 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 23.66 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో 149.38 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 206.54రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా నిర్ణయించింది.

## బిలియనీర్లపై 'సంపద పన్ను'?

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశంలో అత్యంత ధనవంతులపై 'సంపద పన్ను'విధించాలంటే మనం అయితే ఒకే అంటాం. త్వరలో ఈ అంశంపై స్పష్టత రానుంది. వచ్చే నెలలో జి20 కూటమి దేశాల ఆర్థిక మంత్రులు సమావేశం కానున్నారు. అందులో కోటీశ్వరుల ఆదాయంపై విధించే 'సంపద పన్ను'పై చర్చించడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జి20 సభ్యదేశాల్లోని 68శాతం మంది సంపద పన్ను ప్రతిపాదనకు మద్దతిస్తున్నారని సర్వేలో వెల్లడైంది. భారత్‌లో ఏకంగా 74శాతం మంది దీనిపై సానుకూలంగా స్పందించారు. ఎర్త్4ఆల్, గ్లోబల్ కామన్స్ అలయన్స్ సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. జి20 సభ్యదేశాల్లోని దాదాపు 22వేల మంది నుంచి అభిప్రాయాలను సేకరించారు. అత్యంత సంపనులపై విధించే ఈ పన్నుకు సంబంధించిన ప్రతిపాదన 2013 నుంచి చర్చలో ఉంది. ప్రస్తుతం జి20 కూటమికి బ్రెజిల్ అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమి సంపద పన్నుపై ఏకాభిప్రాయానికి కృషి చేస్తోంది. జులైలో జరిగే ఆర్థిక మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడేలా ప్రయత్నిస్తోంది. సర్వేలోని వివరాల ప్రకారం, భారతీయుల్లో చాలా మంది వాతావరణ మార్పులు, ప్రకృతి సంరక్షణకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంపన్నులపై విధించే పన్నును అందుకోసం ఉపయోగించాలని సూచిస్తున్నారు. అంతర్జాతీయ సమస్యల్లో కర్బన ఉద్గారాల నివారణకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు ఈ పన్నును వినియోగించాలని 74శాతం మంది చెప్పారు. మెరుగైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు ఉపయోగించాలని 76శాతం మంది తెలిపారు. విద్యుదుత్పత్తి, రవాణా, నిర్మాణం, పరిశ్రమలు, ఆహారం ఇలా అన్ని రంగాల్లో మార్పులు చేసేలా సంపద పన్నును వెచ్చించాలని 68శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలో కీలకపాత్ర పోషిసునతన్న ఫ్రెంచ్ ఆర్థికవేత్త గాబ్రియేల్ జక్మాన్ మాట్లాడుతూ, 'సాధారణ ప్రజలతో పోలిస్తే సంపన్నులు చాలా తక్కువ పన్ను చెల్లిస్తారు. సంపద పన్ను వల్ల అంతర్జాతీయంగా ఓ ప్రమాణం ఏర్పడుతుంది. ప్రతి దేశంలోని బిలియనీర్లు తమ సంపదలో కనీసం రెండు శాతం వార్షికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఆకలి, ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు వంటి సమస్యల పరిష్కారానికి సంపద పన్ను సరైంది అని అభిప్రాయపడ్డారు.




## రెండ్రోజులకే ముగిసిన స్పెక్ట్రమ్ వేలం

**న్యూఢిల్లీ, జూన్ 26:** మొబైల్ వాయిస్ కాల్స్, డేటా కోసం కేంద్రం నిర్వహించిన టెలికం స్పెక్ట్రమ్‌వేలంముగిసింది. మొత్తం రూ.96,238 కోట్ల విలువైన 10 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను వేలానికి ఉం చగా, కేవలం రెండ్రోజు ల్లోనే వేలం ముగిసిం ది. 12శాతం స్పెక్ట్రానికి మాత్రమే బిడ్డిం గులు వచ్చా యి. తొలిరోజు ఐదు రౌండ్ల బిడ్డింగ్‌లో రూ.11,340 విలువైన బిడ్లను టెలి కం కంపెనీలు సమర్పించగా, బుధవారం ఎలాంటి బిడ్లూ లేకపోవడంతో ఉదయం 11.30 గంటలకే వేలం ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. జియో, భారతీఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. బుధవారం వేలం ముగిసే సమయా నికి కేవలం 140-150 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రానికే బిడ్లు దాఖలై నట్లు తెలుస్తోంది. దీంతో రూ.11వేల కోట్లు మాత్రమే ప్రభు త్వానికి ఆదాయం సమకూరనుంది. 2022లో చివరి సారిగా నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలం ఏడు రోజుల పాటు సాగింది. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి స్పెక్ట్రమ్‌ను టెలికం కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇందులో జియో టాప్ బిడ్డర్‌గా నిలిచింది. సుమారు రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను ఆ కంపెనీ దక్కిం చుకుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14